ఆంధ్ర సచిత్ర వారపత్రిక

8-2-80
75 పైసలు



హిమనగ సన్నిధిలో..

మహోన్నతమైన హిమ పర్వతాల సన్నిధిలో విభ్రాంతులై నిలిచిపోనవసరం లేదు. వాటి ముందు మన అల్పత్వాన్ని చూసుకుని బెదిరి పోనవసరం అంతకన్నా లేదు. అలాంటి భావాలేవీ మీ మనసుల్లో చోటు చేసుకోకుండా చేసి ఆత్మ విశ్వాసాన్ని పెంచే ఏకైక సాధనం "విపుల". హిమాలయాల్నుండి కన్యాకుమారి దాకా అనంత వైవిధ్యంతో వెల్లివిరిసే మానవ జీవన సుమ సౌరభాన్ని మీకు అత్యంత సన్నిహితం చేసే ఏకైక పత్రిక "విపుల". శరత్కాలంలోనైనా, హేమంతంలోనైనా ఏ వాతావరణంలోనైనా మిమ్మల్ని హిమసానువుల నడుమ, సుందర్ కాశ్మీర్ వాతావరణంలో విహరింప జేస్తుంది 'విపుల'. అనేకానేక భాషల ప్రజల జీవన మార్గాన్ని, వారి ఆలోచనలను మీకు సన్నిహితం చేసే అత్యుత్తమ కథలకు వేదిక 'విపుల'.

కథలు గాక అదనంగా నవ్వించే జోకులు, కార్టూన్లు, విచిత్ర విశ్వ పరిచయం, ప్రతి కథకూ రెండేసి రంగుల్లో ఆకర్షణీయ చిత్రాలు విపుల ప్రత్యేకతలు. ఇవన్నీ కూడా కేవలం 125 పైసల ఖర్చుతోనే అందజేసే విశ్వ కథా వివంచి 'విపుల'

విపుల



ఆనందజ్యోతి 2వ. సంవత్సరములో అడుగిడు సందర్భంలో...

1. ● మీకు 12 రూపాయల విలువగల మీ పేరు అచ్చువేసిన డైరీ.
● మీ బాబుకు ఒక బాల్ పెన్,
● మీ ఇంటిల్లిపాదికి ఆనందజ్యోతి

ఇవి కాక
లక్కీడిప్‌లో ఒక్కొక్క విజేతకు

2. ● 500 రూ. ల విలువగల 22 కేరట్ల దుద్దుల జత
● 300 రూ. ల విలువగల రిస్ట్ వాచ్
● 100 రూ. ల విలువగల అలారం టైంపీసు
● బహుమతులు స్వయంగా పొందడానికి దారిఖర్చులకై 100 రూపాయలు
లేదా బహుమతులకు బదులు
1,000 రూపాయలు రొక్కం.

రూ. 1,25,000 ల ఉచిత బహుమతులు

మంచి పేపరుతో అందమైన ప్లాస్టిక్ జాకెట్‌తో మీ పేరు ప్రింటు చేసిన సుందరమైన డైరీ

కేవలం మీకు మీ పేరు అచ్చువేసిన డైరీ, బాల్ పెన్, మీ ఇంటిల్లిపాదికి ఆనందజ్యోతి సచిత్ర వారపత్రిక మాత్రమే అయితే ఆనందజ్యోతి అర్ధ సంవత్సర చందా దారులుగా చేరడమే.

పోస్టుకార్డుమీద పేరు, పూర్తి చిరునామా వ్రాసి పంపండి. లేదా ఈ క్రింది కూపను పూర్తిచేసి పంపాలి అంతే.

మీకు రు. 25/- లకు మీ పేరు ప్రింటు చేసిన డైరీ, ఒక బాల్ పెన్ వి. పి. పి. లో వస్తాయి. వెనువెంటనే మీ ఇంటికి ఆనంద జ్యోతి పంపబడుతుంది.

మీరు వి. పి. పి. ద్వారా కట్టేది కేవలం రూ. 25/- లు మాత్రమే. అర్ధ సంవత్సర చందా రూ. 24-70 పోగా 0-30 పైసలకే మీకు బహుమతులు లభిస్తున్నాయి. వి.పి.పి. ఖర్చులు మావే.

ఇవి కాక

లక్కీ-డిప్‌లో అదనపు బహుమతులు
1000 రూపాయలు నగదు లేదా
500 రూ॥ల విలువగల దుద్దుల జత
300 రూ॥ల విలువగల రిస్ట్‌వాచ్
100 రూ॥ల విలువగల అలారం టైంపీసు
బహుమతులు స్వయంగా పొందడానికి దారిఖర్చులకై 100 రూ॥లు

పొందడం ఎలా ?

ఆనందజ్యోతి సచిత్ర వారపత్రిక సంవత్సర చందా రూ. 49-40 మనిఆర్డరు ద్వారా గాని, బ్యాంకు డ్రాఫ్టు ద్వారా గాని పంపండి లేదా మీకు సమీపములో నున్న వైశ్యా బ్యాంకులోగాని, ఆంధ్రా బ్యాంకులో గాని మా పేర జమచేసి, మీ పూర్తి పేరు చిరునామా మాకు వ్రాయండి. మీ పేరు అచ్చువేసిన డైరీ, మీ బాబుకొక బాల్ పెన్, మీ ఇంటిల్లిపాదికి సంవత్సరం పాటు ఆనందజ్యోతి సచిత్రవార పత్రిక పంపడమే కాక మీ పేరు లక్కీ డిప్‌లో నమోదు చేస్తాము.

లక్కీ-డిప్‌లో విజేతలు ఒక్కొక్కరికి
1000 రూ॥ల నగదు
లేదా
బహుమతులు పొందగలరు.

గమనిక : సంవత్సర చందాదారులుగా చేరి లక్కీ-డిప్‌లో పాల్గొనే వారందరికి ఉచితంగా డైరీ, బాల్ పెన్‌లు పంపబడును. కాన ఆనందజ్యోతి అర్ధసంవత్సర చందాదారులుగా వేరే చేరనక్కరలేదు.

పత్రికాముఖంగా ప్రకటన చేసి చందా దారుల సమక్షంలోనే ఉగాది నాడు ది 17-3-1980 న లక్కీ-డిప్.

విజేతల ఫోటోలు, అడ్రస్‌లు పత్రికలో ప్రకటించబడును.

మీ అందరి అభిమానాన్ని చూరగొన్న మాదిరెడ్డి సులోచన, తోటకూర ఆశాలత, కావిలిపాటి విజయలక్ష్మి సీరియల్సు, వైవిధ్యం గల కధలు, కార్టూన్లు, శీర్షికలతో ఇతర సచిత్రవారపత్రికలతో ధీటైన కొత్తగల స్థాయిలో ఇంటింటికీ ఆనందజ్యోతి – ఆనందజ్యోతి సచిత్ర వారపత్రిక.

> ఏజంట్లు లేని చోట ఏజంట్లు కావలెను.
> ఆనందజ్యోతి పచిత్ర వారపత్రిక
> పి.బి నెం. 387, చెట్లబజారు,
> గవర్నరుపేట విజయవాడ-2.

ఆహ్వానపత్రిక ప్రదానం ఉగాది నాడు (17-3-80) గాన లక్కీ-డిప్ ఆనందజ్యోతి చందాదారులుగా చేరుటకు ఆఖరి తేదీ 23-2-1980.

బహుమతి ప్రదానం ఉగాదికి ఆఖరు తేది 23-2-1980!

ఆనందజ్యోతి చందా కూపన్

పేరు ______________________

చిరునామా ______________________

____

____

సంతకం ______________________

FLASH TIMES * ENGLISH DAILY WITH A DIFFERENCE *** AWAIT RELEASE ON UGADI (17-3-1980)

FLASH TIMES * ENGLISH DAILY WITH A DIFFERENCE *** AWAIT RELEASE ON UGADI (17-3-1980)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]

శుక్రవారం : 8—2—'80
సిద్ధార్థినామ సం. మాఘ. బ. సప్తమి
సంపుటము 73 : సంచిక 24

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003


విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
'అందాల రాశి'లో రతి


కథలు :

సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు :


మిరమిట్లు గొల్పే తెలుపు
చూడగానే
అందరి నోట ఒకే మాట...
ఇది తప్పక
డెట్
డిటర్జెంట్
బిళ్ల వుతుకే
Supreme
det
detergent washing cake
Shilpi DM 35A/78 Tel

లోకంపోకడ - ఊమెన్



ఉత్తరాలు

ముఖచిత్రం

11.1.80 నాటి సచిత్రవారపత్రికలో మా అభిమాన నటీనటులు కృష్ణ, జయప్రద ముఖచిత్రం ఆకర్షణీయంగా వుంది. రసవత్తరమైన సంఘటనలతో చిత్రవిచిత్రమైన మలుపులు తిరుగుతూ మా హృదయాలను రంజింపచేస్తుంది స్వయంవరం సీరియల్. మధ్యపేజీలో కలర్ స్టిల్స్ వేయడం వల్ల పత్రికకు నిండుదనాన్ని చేకూర్చింది. "టీచర్స్‌డే" కథ చాల బాగుంది. రాజారావు లాంటి ఉపాధ్యాయులు, నిస్వార్థపరులు ఈరోజుల్లో వుంటారంటే అతిశయోక్తేమరి. ప్రాక్టీసుపెట్టి చూడు ముగింపు పర్వాలేదు. నవ్యనూతన సంవత్సరంలో మీ [మా] అభిమానపత్రిక దివ్యంగా మా హృదయాలను దోచుకుంటుందని ముందు ముందు మా విశేష పాఠకలోకానికి చక్కని పత్రిక అవుతుందని కోరుతూ!

వై. హేమసుందర్‌రావు, హేమాబిందు [డోర్నకల్]

* * *

తల్లి—ఒక మనసును విరిసిన పుల్లి కథలో రచయిత్రి మొదట్లో పనిమనిషి చాలా యాసగా మాట్లాడుతున్నదని వివరించి మరొక చోట అది యాస లేకుండ చాలా స్పష్టంగా మాట్లాడుతుందని వ్రాశారు.

డి.రాధ, ఎ.లక్ష్మి, ఎ.సత్యదేవి, ఉష—[కొవ్వూరు.]

* * *

11.1.80 నాటి ఆంధ్రసచిత్రవారపత్రికలో "టీచర్స్‌డే" అనే కథ చాలా బావుంది. "స్వయంవరం" సీరియల్ చాలా ఇంటరెస్ట్‌గా వుంది. ఊమెన్ గారి లోకంపోకడ బాగుంది.

హెచ్. రవీంద్రగౌడు [గుంటకల్]

సీరియల్

మా అభిమాననటి జయసుధ ముఖచిత్రంతో వెలువడిన 4.1.80 నాటి ఆంధ్రపత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది. బదిలీ, ప్రాప్తం కథలు చాలా బాగున్నాయి. సీరియల్స్‌లో "స్వయంవరం" ఇంటరెస్టుతో సాగుతోంది. "ప్రాక్టీసుపెట్టిచూడు" చదువుతుంటే మాలో ఏదో తెలియని ఆనందం కలుగుతోంది. ముఖ్యంగా జి. వి. జి. గారి సినిమా విశేషాలు పత్రికకే హైలైట్.

బి. శ్రీనివాస్, శ్రీకాంత్ [జనగామ]

* *

18—1—80నాటి సంక్రాంతిసంచికతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో దిగిరాని స్వర్గాలు సీరియల్ కథ మొదటిలోనే మమ్మల్నెంతో ఆకర్షించింది.

జె. పద్మ, ఎస్. అన్నపూర్ణ, ఎస్. గాయత్రి, కె. ప్రమీల. (మొలగవల్లి)

ధర్మపథం

ప్రదక్షిణ ప్రయోజనం

మనం దేవాలయానికి వెళ్ళినప్పుడు మొదట దేవాని గుడికి ప్రదక్షిణం చేసి, ఆ తర్వాతనే గుడిలో ప్రవేశించి దేవుణ్ణి దర్శిస్తాము. ఉత్సవ విగ్రహాలను వాహనాలపై నిలిపి, తిరువీధి తిరిగేటప్పుడు వాహనానికి చుట్టూ ప్రదక్షిణం చేసి, ఆ తర్వాతనే హారతి సమర్పిస్తాము. ఇళ్ళలో పూజాగృహంలో దేవతా విగ్రహాన్ని పూజించేటప్పుడు ప్రదక్షిణం సాధ్యంకాక—ఆత్మప్రదక్షిణం చేస్తాము. అయితే దీని ప్రయోజనమేమిటో కొంచెం ఆలోచించవలసి ఉన్నది.

బండి చక్రపు రేకులు తిరిగినట్లు సుఖదుఃఖాలు ఒకదాని తర్వాత మరొకటి వస్తూ ఉన్నట్లే మానవులకు పుట్టుక, మరణం ఒకదాని తర్వాత మరొకటి వస్తూ ఉంటాయి. "పునరపి జననం, పునరపి మరణం" అని తిరుగుతూ ఉంటాయి. అవి వారి వారి కర్మల ననుసరించి సంభవిస్తాయి. వాటినుండి విముక్తి పొందవలెనను సూచననే యీ ప్రదక్షిణం తెలుపుతున్నది. ప్రదక్షిణం ప్రత్యక్ష ఫలం ఇచ్చేదని, ఆ విషయంలో దానికి సమానమైనది లేదని చెప్తారు. ప్రదక్షిణంలోని ప్రతి అడుగూ జన్మాంతరాలలో చేసిన పాపాల నన్నింటినీ నశింపజేస్తుందని పెద్దల వాక్కు. ఈ విషయాలనే యీ శ్లోకాలు చెప్తూ ఉన్నవి.

"ప్రదక్షిణ సమోనాస్తి
ప్రత్యక్ష ఫలదో భువి."

అన్నది ప్రదక్షిణం ప్రత్యక్ష ఫలాన్ని ఇచ్చేది—అనే దానికి ప్రమాణం.

"యాని కాని చ పాపాని
జన్మాంతర కృతాని చ,
తాని తాని ప్రణశ్యంతి
ప్రదక్షిణ పదే పదే."

ప్రదక్షిణం చేసేటప్పుడు ప్రతి అడుగు వేసినప్పుడును వెనుకటి జన్మలలో చేసిన పాపాలు నశిస్తాయని చెప్పటకు పీది శ్లోకం ప్రమాణం.

సాధారణంగా ప్రదక్షిణం మూడుసార్లు చెయ్యడం పరిపాటి. పెద్ద పెద్ద దేవాలయాలకు వెళ్ళేటప్పుడు ఒక్కసారి ప్రదక్షిణం చేస్తారు. ప్రదక్షిణం రెండుసార్లు చెయ్యవలసి వుంటుందనీ, అయుగ్మ ప్రదక్షిణం దోషజుష్టమనీ అత్రి మహర్షి చెప్పిన సమూర్తార్చనాధికరణ గ్రంథంలో ఉన్నది.

"యుగ్మ ప్రదక్షిణం కుర్యాత్
అయుగ్మం త్వాభిచారికమ్"

అని అందులో ఉన్నది. అందువల్ల రెండుసార్లు ప్రదక్షిణం చెయ్యడమే శాస్త్రసమ్మతమైనట్లు పై దానివల్ల తెలుసుకోవచ్చు.

గురువులకు, పూజ్యులకు కూడా ప్రదక్షిణం చెయ్యడం సంప్రదాయసిద్ధమై ఉన్నది. అగ్నికి ప్రదక్షిణం చెయ్యడం సుప్రసిద్ధమే! ఆ ప్రదక్షిణాలు దేవతలకు చేసిన ప్రదక్షిణాల వంటివే!

— బులుసు వేంకటరమణయ్య

కృష్ణ, జయప్రదల జంటతో వెలువడిన 11.1.80 సంచికలో "స్వయంవరం" సీరియల్ మనస్సులో హత్తుకుపోతుంది. అంగ్ల కథ "వంటింటి కుందేలు" విజ్ఞానదాయకంగా కలదు. లోపల పేజీలలో సినీ కలర్ ఫీచర్స్ క్రొత్త ఆకర్షణలో నున్నవి.

చొడవరపు నాగేశ్వరరావు (సికింద్రాబాదు)

* * *

11.1.80నాటి మా [మీ] ఆంధ్ర సచిత్ర వార పత్రిక కృష్ణ, జయప్రదల ముఖచిత్రం మమ్మల్ని ఆకర్షించింది. రంగంగారి ప్రోక్సీను పెట్టి చూడు సీరియల్ ముగింపు నాకు నచ్చలేదు. బ్రతకలేకనే పారిస్‌కు వెళ్ళినట్లు చెప్పడం బాగా లేదు! చివుకుల పురుషోత్తంగారి స్వయంవరం సీరియల్ చాల ఇంటరెస్టింగ్‌గా ఉంది! కథల సంఖ్య పెంచితే బాగుంటుంది.

ఎ. మంజుల [శ్రీ బొమ్మరాజుపురం]

* * *

18—1—80 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక [సంక్రాంతి సంచిక] చాల ఆకర్షణీయంగా ఉండి మమ్ములను ఎంతగానో మురిపించింది. "దిగిరాని స్వర్గాలు" కొత్త సీరియల్ చాల చక్కగా వ్రాశారు. "స్వయంవరం" సీరియల్ చాల ఇంట్రెస్టింగ్ సాగుతూంది. ఈవారం రెండు కథలు చాల బాగున్నాయి. కార్టూన్లు చాల గమ్మత్తుగా ఉన్నాయి. జైల్లో శిక్ష అనుభవిస్తున్న మాలాంటి వారికి మీ [మా] ఆంధ్ర సచిత్ర వార పత్రిక చాలా ఉల్లాసాన్ని కలిగిస్తోంది.

ఆలేటి ప్రభాకర్, జి. కోటేశ్వరరావు [వరంగల్ జైలు]

కథలు

18.1.80 నాటి పత్రికలో ప్రారంభమైన కొత్త సీరియల్ "దిగిరాని స్వర్గాలు" ఆసక్తికరంగా ఉంది.

స్వయంవరం చివుకులగారి సీరియల్ ఉత్సాహకరంగా సాగుతుంది.

ప్రచురించిన రెండు కథలలో "ఏం ఆడవాళ్ళు" అనే కథ నాకు నచ్చింది.

కుమారి వెలగపూడి ఉమ (విజయవాడ)

* * *

ఇక్కడ జామితలయ్యా నుండి వ్రాయునది. మీ (మా) 21—12—79సంచికలో "మురుగుల జత" కథ మా ఇంటిల్లిపాదికి చాల నచ్చింది. ఇక్కడ బీహార్‌లో మాకు లభ్యమయ్యే ఏకైక పత్రిక ఆంధ్ర సచిత్ర వార పత్రిక. ఇక్కడ తెలుగు వాళ్ళు 7 కుటుంబాలు మాత్రమే ఉన్నాయి. మా ఏజంట్ 5 కాపీలు మాత్రమే తెస్తాడు. జయప్రద ముఖ చిత్రము చాలా నచ్చింది మాకు. పత్రిక ఇన్ని ఏళ్ళయినా ఇదే రేటులో మెంటేన్ చెయ్యడం మీ ప్రతిభకు నిదర్శనమని చెప్పవచ్చు.

జి. జగన్‌మోహన్ రెడ్డి, జామితలయ్యా [బీహార్]

సంక్రాంతి సంచిక

సంక్రాంతి సంచికైన ఈ వారం పత్రిక ముఖ చిత్రం [బాబుగారి సంక్రాంతి సరదాలు] చాల బాగుంది. ఈ వారం ప్రచురించిన కథలు కొత్త చొక్కా, ఏం ఆడవాళ్ళు? రెండూ బాగున్నాయి. స్వయంవరం సీరియల్ మధ్యతరగతి కుటుంబాలకు అద్దం పడుతూ ఆసక్తిగా సాగుతోంది. కొంత కాలముగా నిలిపివేసిన డాక్టర్ సలహాలు తిరిగి ప్రచురించినందులకు మా కృతజ్ఞతలు.

జి. లక్ష్మణ ప్రసాద్, జి. రామమోహనరావు (అండలూరు)

కార్టూన్లు

బాబు కార్టూన్ ముఖ చిత్రంతో వెలువడిన పత్రికలో కార్టూన్స్ ఎక్కువగా ఉండటం ఎల్లా చాలా బాగుంది. స్వయంవరం సీరియల్ నూతన పోకడలతో సాగుతోంది. దిగిరాని స్వర్గాలు సీరియల్ ప్రారంభం బాగుంది. కనకాల దేవదాస్‌తో ఇంటర్వ్యూ బాగుంది. ఏం ఆడవాళ్ళు కథ బాగుంది. హైదరాబాద్ నోట్ బుక్‌లో ఈవారం ఉపశ్రుతి బాగుంది. జి.వి.జి. సినిమావిశేషాలు కొత్తరకంగాఉంటున్నాయి. ముఖ్యంగా పత్రికకు ఉపయోగిస్తున్న కాగితం బాగుంటోంది.

వల్లభనేని హనుమయ్యచౌదరి [వడాలి]

సీరియల్

దిగిరాని స్వర్గాలు

ఆకెళ్ల వెంకట సూర్యనారాయణ * కేషవ్

8

(గత సంచిక తరువాయి)

రామయ్య బయటనుంచి వస్తూనే "రాధా నేను వెళ్ళిన పని అయిందమ్మా. అక్కయ్య పెళ్ళికి అప్పిచ్చిన షావుకారే మరో రెండువేలు ఇస్తానని ఒప్పుకున్నాడు. రేపు బ్యాంకు సెలవు కదా? ఎల్లుండి ఇస్తాడు. డబ్బిస్తే పెళ్ళి పనులు మొదలెట్టొచ్చు" గబగబా చెప్పుకొని పోయాడు.

"సోమవారం డబ్బిస్తే శనివారంకి పెళ్ళి ఏర్పాట్లు చేయగలవా నాన్నా?"

"చేయటానికేముంది. ఏమంత పెళ్ళివారు. అబ్బాయి - తల్లి, వెంకట్రామయ్య మాష్టారు - కుటుంబం అంతే... అతనేమన్నాడో తెలుసా? ఆడంబరాలకు పోయి పాగిలపడి పోకండి - అన్నాడమ్మా. ఎంతో ఉత్తముడు."

రాధ మాట్లాడలేదు.

"ఇదిగో రెండు కార్డులు తెచ్చేను. మీ అన్నయ్యకొకటి. రెండవది అక్కయ్యకు రాసి పడేయి. వాళ్ళు ముందుగా రావాలికదా? నువ్వు రాస్తావా...నేను రాయనా?"

"నేనేం రాయను నాన్నా"

"అవును. నా మొహం నువ్వేం రాస్తావ్. నా పెళ్ళికి రండని రాస్తావా? నా పిచ్చిగాని నేనే రాస్తాన్. ఏది పెన్ను ఇలాతే..." అన్నాడాయన కూర్చుని.

రాధ పెన్ను తెచ్చి ఇచ్చింది.

కార్డుమీద పెన్నుమోపి 'శుభమస్తు' అని రాస్తుంటే పాళి పాయింట్ విరిగి పోయింది.

"ఛ ఈ పెన్ను పాళీకూడా నాలాగే నుసలిదై పోయింది. ఇంకో పెన్నువుంటే" అన్నాడాయన.

రాధ లోపలి కెళ్ళింది.

వెంకట్రామయ్య వచ్చేడు.

"రండి మాష్టారు. వసంతరావు వాళ్ళమ్మగారిని తీసికొని రావడానికి వెళ్ళేడా?" అన్నాడు రామయ్య.

వెంకట్రామయ్య కూర్చుని విట్టూర్చి "రామయ్యగారు మీరు నన్ను క్షమించాలి" అన్నాడు.

"ఏమయిందండీ."

"ఈ పెళ్ళి జరగదు."

"ఏం?" ఉలిక్కిపడి అడిగేడు రామయ్య.

"అదంతే."

"ఏం? అబ్బాయి కట్నం కావాలని పట్టుబట్టేడా?"

"అదేంలేదు."

"మరి...చెప్పండి."

"అబ్బాయి నడత మంచిది కాదుట."

రామయ్య కొన్నిక్షణాలు మాట్లాడలేదు. చివరికి తేరుకొని "పుకార్లు" అన్నాడు.

"కాదు. ఒంగోలునుంచి ఇద్దరు మనుష లొచ్చేరు."

"వాళ్ళతో నేను మాట్లాడతాను."

"వాళ్ళు వెళ్ళిపోయారు"

"దయచేసి వివరంగా చెప్పండి"

"అతను ఒంగోలులో తన బ్యాంకులో పనిచేసే ఓ అమ్మాయితో తిరిగేటుట. ఆ అమ్మాయి ఇప్పుడు గర్భవతి. పిల్ల తాలూకు వాళ్ళు పెళ్ళి చేసికోమని కూర్చున్నారుట. ఆ అమ్మాయి వేరే కులం కావటంవల్ల ఈ ఊరు పారిపోయి వచ్చేడు. అందుకే పెళ్ళికి తొందర చేశాడు"

రామయ్య మాట్లాడలేదు.

"క్షమించాలి. ఈ విషయాలేమి నాకు తెలియదు. ఇందాక వాళ్ళ ఊరునించి మనుషులొచ్చి వసంతరావుని లాక్కొని వెళ్ళేరు."

రామయ్య అలా చూస్తూ ఉండిపోయాడు.

"మధ్యవర్తిగా వున్నందుకు సిగ్గుపడుతున్నాను. పోనీండి గండం తప్పింది—నన్ను క్షమించండి."

వెంకట్రామయ్య రామయ్య సమాధానం కోసం చూడకుండానే బయటకు నడిచాడు.

రాధ పెన్ను తీసికొచ్చి "ఇదిగో నాన్నా" అంది.

"అక్కరలేదు" చేతిలో కార్డులు చింపి కుర్చీలో వెనక్కి వాలి నిట్టూర్చేడు రామయ్య.

* * *

గీత సరిగ్గా అయిదున్నరకు ఇంటి మెట్లు దిగుతుంటే కారు ఆగింది కారు లోంచి కుసుమ దిగింది. డ్రైవరు సీటు లోంచి కుసుమను చూసిన గీత విసుక్కుంది. ఆరుగంటలకు కామధేను కెళ్ళాలి. ఇది తైముకొచ్చింది ఏలా, అని విసుక్కుంటూ "హలో కుసుమా రా" అంది.

"ఎక్కడికే ఆదివారం పుస్తకాలతో బయల్దేరావు" అడిగింది కుసుమ.

గీత ఉలిక్కిపడి చేతిలో పుస్తకాల్ని చూసుకొని "రాధ ఇంటికే. కొన్ని పాఠాలు అర్థంకావటంలేదు. అది తెలివైనది కదా! చెప్పించుకొందామని" అంది.

"రాధ ఇంటికా, ఇప్పుడా... అయితే. నీకీ విషయం తెలియదా?" అంది కుసుమ కూర్చుని.

"ఏమిటే..."

"రాధకు స్థిరమైన సంబంధం తెగి పోయింది. ఆ వసంతరావు పోకిరీట. మరో కులం అమ్మాయికి కడుపుచేసి పారిపో వచ్చేడట. పెళ్ళి ఆగిపోయింది."

"నిజంగా" గీత ఆశ్చర్యపోయింది.

"అవును. ఉదయం రాధ ఇంటికెళితే చెప్పింది. అది విన్నప్పటినుంచి నా మనసేం


జరిగినకథ— 3: రాధ, కుసుమ, గీత, ప్రాణస్నేహితులు. రాధతండ్రి రామయ్య కూతురు పెండ్లి చేయలేని స్థితిలో వుంటాడు. కుసుమ సంపన్నురాలయినా తాను ఒక మనసున్న, సామాన్యమైన మనిషిని చేసుకుంటానంటుంది. గీత ఒక ఉన్నతాధికారిని చేసుకోవాలనుకుంటుంది. సహాయం చేసే స్థితిలోవున్నా, చేయలేనని ఉత్తరం వ్రాస్తాడు రాధ అన్న రామం. బలవంతం చేయబోయిన గీత అన్న బాబ్జి బారి నుండి బయటపడుతుంది రాధ. గీతను ప్రేమిస్తున్నానని ఆమె వెంట పడుతుంటాడు ప్రతాప్.

బాగోలేదు. అందుకే ఇలా వచ్చేను. మనకే ఇలా వుంటే రాధ ఎంత అప్‌సెట్ అవుతుందో. అందుకే అన్నయ్యగారు వేసికొని వచ్చేను. ముగ్గురం పార్క్‌కెళదాం పద దానింటికి."

"అలా కనపడలేదే వసంతరావు" అంది గీత.

"మగవాళ్ళ రూపాలు క్షణంలో నిర్ణయించలేవే అందులో నువ్వొట్టి అమాయకురాలివి. పెళ్ళిగాపులప్పుడు చూశాను. చాల మంచివాడేనే అన్నావు."

"అవును. నిజమే..." అంది గీత. ఆమె మనసులో ఏవో ఆలోచనలు. ప్రతాప్ గాడా



ఇలాంటి వాడేనా?... తను పొరపాటు పడుతోందా? అలాంటివాడు కాడేమో?

"నువ్వా కుసుమా...నీ ఇంటికే బయలుదేరింది. నువ్వే వచ్చేవా?" అంది సుందరమ్మ అక్కడకొచ్చి. కుసుమ ఆశ్చర్యపోయి గీత కేసి చూసింది.

గీత మొహంలో నెత్తురుచుక్క లేదు.

కుసుమ నవ్వుకొని "అవునండి. తీసికెళదామనే వచ్చేను. పదవే" అంది లేచినిలబడి.

"ఉండమ్మా... కాఫీ తెస్తాను" అంది సుందరమ్మ.

"వద్దండి వెళ్ళాలి...పదవే గీతా"

యాంత్రికంగా గీత కారు ఫ్రంటు సీట్లో కూర్చుంది. కుసుమ కారు స్టార్టు చేసింది. కొద్దిదూరం వెళ్ళిన తర్వాత గీతకేసి తిరిగి నోరు విప్పబోయింది.

"నువ్వేం అడుగుతావో నాకు తెల్సు. అడగక్కరేదు. అవి నువ్వే తెల్సుకొంటావు. కారు తిన్నగా పోని" అంది గీత సీరియస్‌గా.

గీత సీరియస్‌నెస్ చూసిన కుసుమ కారు డ్రైవు చేస్తోంది.

"ఎటు పోనివ్వాలి ?..."

"నీ ప్రశ్నకు సమాధానం కావాలంటే నాతో ఓ గంట గడపగలవా ?" కుసుమ తలూపింది.

"అయితే కారు తిన్నగా హోటల్ కామధేనుకి పోని..."

"అక్కడ కాఫీ సెక్షన్ లేదు" అంది కుసుమ.

"తెలుసు, హోటల్‌దగ్గర అప్పు చాలు."

"ఏమిటి...ఈ డిటెక్టివ్ సస్పెన్స్..."

"నీకు సమాధానం కావాలంటే ... నేను చెప్పినట్లు చేయి. లేకుంటే నన్ను కారు దిగి వెళ్ళిపోనియ్."

కుసుమ మాట్లాడలేదు ... డ్రైవు చేయటం మొదలెట్టింది.

కారు కామధేను ముందు ఆగింది. కారు పార్కింగ్ ప్లేస్‌లో ఆపి గీత కేసి చూసింది కుసుమ. గీత కారు దిగలేదు. మట్టూ దాపి అలానే కూర్చుంది.

"ఏం దిగవా ?" అడిగింది కుసుమ.

"కూర్చో..."

కుసుమ కిదంతా అయోమయంగా వుంది కారులోనే కూర్చుంది.

"టైము ఎంతా ?"

"అయిదు ఏభై" కుసుమ సమాధానం.

అప్పుడే పక్కనున్న పార్కింగ్ ప్లేస్‌లో కొచ్చి ఆగింది ప్రతాప్ కారు. అతను కారు దిగి హోటల్ కేసి నడుస్తున్నాడు.

"మిస్టర్ ప్రతాప్" కారులోంచే పిల్చింది గీత

నడుస్తున్న ప్రతాప్, కారులో వున్న కుసుమ ఒకేసారి ఉలిక్కిపడ్డారు

ప్రతాప్ వెనక్కి తిరిగి కారులో వున్న గీతను చూసి కారు దగ్గరగా నడిచేడు

దిగిరాని స్వర్గాలు

"రండి ప్రతాప్, కారులో కూర్చోండి" అంది గీత. అతను నుదురు చిట్లించి కుసుమ కేసి చూశాడు.

"మీట్ మై ఫ్రెండ్ కుసుమ. నేను తిరిగే కారులన్నీ ఈమెవే..."

అతను నమస్కరించేడు. కుసుమ ఆశ్చర్యంగానే ప్రతి నమస్కారం చేసింది.

"ఇతని దగ్గరకే నేను బయలుదేరింది కుసుమా. సరే రండి ప్రతాప్‌గారు, కారెక్కండి" అంది గీత.

అతనొక క్షణం ఏటూ తేల్చుకోలేక నిలబడి "రండి. హోటల్ రూమ్‌లో మాట్లాడుకొందాం" అన్నాడు.

"ప్లీజ్ కారెక్కండి" అంది గీత విసుగ్గా. అతను మాట్లాడకుండా కారెక్కాడు. గీత లేచి బ్యాక్‌సీటులోకి మారి "సారీ కుసుమా... నీకు కొంత పెట్రోలు ఖర్చు తప్పదు. కాస్సేపు నువ్వు మమ్మల్ని డ్రైవు చేయాలి. మేము మాట్లాడుకోవటం అవుతుంది. నీకు మిస్టరీ విడిపోతుంది" అంది. కుసుమ మాట్లాడకుండా కారు స్టార్టుచేసింది. గీత ప్రతాప్‌కేసి తిరిగి... "మీరు అనవసరంగా నా వెంట పడుతున్నారు. నేను మీకు నిజంగా నచ్చితే మా పెద్దవాళ్ళతో మాట్లాడాలి. మా పెద్దవాళ్ళతో మాట్లాడాలి. అంతేకాని ఆడపిల్లని అడకత్తెరలో పోకచెక్కలా ఆడించకండి" అంది.

"అదికాదు గీతా..."

"సారీ. నేను చెప్పింది వినండి. మా అన్న గారి పేరు రంగారావు. మా నాన్నగారు కోటీశ్వరయ్యగారి ఫ్యాక్టరీలో మేనేజరు..."

"అవన్నీ నాకు తెలుసు."

"తెలిస్తే మా నాన్నగారితో మాట్లాడండి."

"నీకో విషయం తెలిస్తే బాగుంటుంది."

"ఏమిటి"

"మీ నాన్న పనిచేసేది మా డాడీ కోటీశ్వరయ్యగారి దగ్గరే."

వింటున్న గీత, కుసుమ నిశ్చేష్టులయ్యారు

కుసుమకు తెలియకుండానే ఆమె కాళ్ళు బ్రేకుమీద పడ్డాయి. కారు ఆగిపోయింది.

అతను టక్కున దిగేడు కారులోంచి. "థాంక్స్ ఫర్ ది రైడ్" అన్నాడు వెళుతూ.

కుసుమ క్షణంలో తేరుకొని "ఆయనను పిలవనా" అడిగింది.

"అక్కర్లేదు కారు పార్కుకుపోనియ్... అక్కడే నీకు కథంతా చెప్తాను" అంది గీత.

కుసుమ కారు స్టార్టు చేసింది.

9

కుసుమ, రామారావు గదిలో కెళ్ళేసరికి అతను సామాను ప్యాక్ చేసికొంటున్నాడు.

"గుడ్ ఈవినింగ్ సార్" అంది కుసుమ.

"అదిగో మళ్ళా సార్."

"సారీ .."

"మీ బాధ పడలేకే నేను వెళ్ళిపోతున్నాను" అన్నాడతను.

"వెళ్ళిపోతున్నారా? ... నా బాధపడలేకనా...?"

"అవును. మీ అతిమర్యాదలు నన్ను ఊపిరి సలుపుకోనివ్వటంలేదు."

"ఎక్కడికెళుతున్నారు?"

"వేరే రూమ్ చూసుకొన్నాను" అన్నాడతను.

"అన్నయ్య ఊళ్ళోలేడు. ఎవరితో చెప్పి వెళతారు"

"మీకు.. మీ డాడీకి..."

"సారీ, మీరు మా అన్నయ్యగెస్ట్. వాణ్ణి అడిగి వెళ్ళండి"

"వాడొస్తే అసలు వెళ్ళనివ్వడు."

"అసలు మా ఇంట్లో మీకున్న ఇబ్బందేమిటి?"

"చెప్పేనుగా."

"ఏంటి చెప్పేరూ?"

"ఏ ఇబ్బంది లేదుగనుకనే... నేనెప్పుడు పుట్టి బుద్దెరిగి ఇలాంటి రాచభోగాలు అనుభవించలేదు. అందుకే ఏదో ఇరుగ్గా వుంది ఊపిరి ఆడటంలేదు. దయచేసి వెళ్ళనివ్వండి."

"ఏమిటి మీ చాదస్తం..."

"అవునండి. నా చిన్నప్పటి నుంచి నేను ఏన్నడు అనుకోలేదు, డబ్బున్న వాళ్ల హృదయాలు ఇంత అందంగా వుంటాయని. అందుకే ఇంత మంచి మనుషుల అభిమానం ఎల్లకాలం ఇక్కడేఉంటే పోగొట్టు కుంటానే భయం..."

"మీరు భలేవారే.."

"మీరు డాడీతో చెప్పండి, నేను రూమ్ చూసుకొన్నానని."

"మీరే చెప్పండి."

"ప్లీజ్ ... మీరు చెప్పండి ... మీలో ఎదుటిమనిషిని ఒప్పించే గుణం వుంది"

"అబ్బా! నన్ను కాకాపడుతున్నారు. మీలో నన్ను ఒప్పించగల గుణముంది" అంది కుసుమ నవ్వి

"మీ అంత అల్లరి వాళ్ళు లేరు" నవ్వేడతను.


ఇంతలో లక్షింపతి అక్కడ కొచ్చేడు.

"మాష్టారు ఈవాళ మినిష్టర్‌గారి బహిరంగసభ. నేను అధ్యక్షుణ్ణి... యు విల్ సో కమ్ టు దట్ మీటింగ్" అన్నాడు సిగార్ కాలుస్తూ.


"సారీ...నాకు పని వుందండి."

"డాడీ ఆయన వేరే రూమ్ చూసుకొన్నారట."

"ఈజ్ ఇట్! వై?" అడిగేడు లక్షింపతి.



3 నెలలు వచ్చిన తర్వాత, పాలు మాత్రం యిస్తే చాలదు



డాక్టర్లు సిఫార్సు చేస్తారు



ఫారెక్స్®

మీ పాపాయికి ఆదర్శవంతమైన ఘన ఆహారం

డాక్టర్లు ఫారెక్స్ సిఫార్సు చేస్తారు! ఎందువల్ల?

ఎందుకంటే, ఇది మీ పాపాయి ఘన ఆహారం తీసుకోవడం ప్రారంభించే సమయంలో అతడి అవసరాలను తీర్చే సంపూర్ణ సంతులిత ఆహారం. పాపాయి సున్నితమైన జీర్ణకోశానికి సరిగ్గా తగిన ఆహారం.

ఫారెక్స్ ఏ విధంగా పాపాయికి తగిన సంతులిత ఆహారం?

ఫారెక్స్ మెదడు, శరీరం పెరుగుదల కోసం తగినన్ని సులభంగా జీర్ణమయ్యే ప్రొటీన్లను, శక్తి కోసం కార్బోహైడ్రేట్లను, దృఢమైన ఎముకలు, గట్టి పళ్ళు పెరిగేందుకు తగినంతగా కాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్ డి అందిస్తుంది. అన్నిటి కంటె ముఖ్యంగా, పాపాయి రక్తాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు తగినంత ఐరన్ అందజేస్తుంది.

3 నెలలు వచ్చాకనే ఎందుకు?

ఈ వయస్సులో పాపాయికి నమలడం అలవాటు కావాలి. లేకపోతే నమలకుండా మింగివెయ్యడం వల్ల కడుపు నొప్పి వచ్చి అతడి పెరుగుదల దెబ్బ తినవచ్చు.

అంతే కాకుండా, 3 నెలలప్పుడు పాపాయి జీర్ణకోశం ఇంకా సున్నితంగానే ఉంటుంది. అందుకే మామూలు ఘన ఆహారాలకు బదులు అతడికి ప్రత్యేకంగా తయారు చేయబడిన—అంటే సులభంగా జీర్ణమయ్యే—పిల్లల ఘన ఆహారం అవసరం.

'పెద్దలు తినే' ఆహారాన్ని ఎప్పటినుంచి ఇవ్వవచ్చు?

పాపాయి మొదటి సారిగా తప్పటడుగులు వేసినప్పుడు అతడు పెద్దలు తినే ఆహారాన్ని తీసుకోగలుగుతాడు. కొంచెం ఆలోచించి, మీ పాపాయి తినేవాటన్నిటిలో ఫారెక్స్ కలిపి ప్రేమగా పెట్టండి.

ఇప్పుడు అదే శ్రేష్ఠమైన ఫారెక్స్ కొత్త 400 గ్రాముల డబ్బాలో వస్తోంది.



సత్వరమైన, సంపూర్ణమైన పెరుగుదల కోసం పాపాయికి ఆదర్శవంతమైన ఘన ఆహారం

CASGLF-2.233 TL

"ఎన్నిరోజులుండను సార్ ?"

"మీరి వూళ్ళో వున్నంతకాలం."

"చలం పేరు. ఇంకా నయం బ్రతికున్నంతకాలం అన్నారు కాదు"

"ఇన్...యు వర్క్ ఇన్ దిస్ టౌన్"

"సారీ"

"నో–సారీ మీరెళ్ళిపోతే నా ఉపన్యాసలు ఎవరు రాస్తారు ?"

దిగిరాని స్వర్గాలు

"ఏదో అభిమానం కొద్దీ అంటున్నారు. నేను రాకూడదు, మీ సెక్రటరీ రాయలేదు. నాకు తెలవిప్పించండి."

"ఆల్ రైట్...స్టే ఇన్ అవర్ ఔట్ హౌస్"

"అది చాలా పెద్దదిసార్"

టెలిఫోను మోగింది.

లక్ష్మింపతి హాలులోకి నడిచేడు.

కుసుమ గొంతు తగ్గించి "చూడండిసార్! మేమంటే మీకు అభిమానమున్నట్లే, ఈ కొద్ది కాలంలో మీరంటే మాకు కొంత అభిమానం కల్గింది. మీరు దూరంగా వెళ్ళిపోతే...మాకు మాత్రం బాధగా ఉండదా? దయచేసి ఔట్ హౌస్‌లో వుండండి" అందామె.

"నేను వెళ్ళిపోతే ఎవరు బాధపడతారంటారు" అమాయకంగా అడిగేడు రామారావు.

"మేము. ముఖ్యంగా నేను" అంది తల వంచుకొని.

లక్ష్మింపతి తిరిగి వచ్చేడు.

'మినిష్టర్‌గారు వచ్చేశారుట. ఐ మస్ట్ గో. సో... యు కెన్ షిఫ్ట్ టు ఔట్ హౌస్."

"సరే సార్...కాని భోజనం హోటల్లో చేస్తాను" అన్నాడు రామారావు.

"ఆల్ రైట్" అన్నాడు లక్ష్మింపతి నడుస్తూ.

"సార్...ఇంకో విషయం "

లక్ష్మింపతి వెనక్కి తిరిగేడు.

"పెద్ద అద్దె నేనివ్వలేను" అన్నాడతను.


లక్ష్మింపతి సోఫాలో కూలబడిపోయాడు. ఒక్క క్షణం ఆగి కుసుమకేసి చూసి "కుసుమా... నీ పరీక్షలు ఎన్ని రోజు లున్నాయి" కోపంగా అడిగాడు.

కుసుమ ఆశ్చర్యపోయింది. "ఒన్ మంత్ డాడీ"

"యు ఆర్ నాట్ ప్రిపేరింగ్ వెల్... లుక్...రేపటినుంచి మాస్టారు - దగ్గర ట్యూషన్ తీసుకో. చూడండి మాస్టారు. నా కుసుముకు ట్యూషన్ చెప్పండి. దిస్ ఇజ్ ఎడ్వాన్సు" అంటూ మూడువందలిచ్చేడు లక్ష్మింపతి, రామారావుకి.

'సార్...' అన్నాడు రామారావు ఆశ్చర్యంగా.

"యస్ ఎండ్ ఔట్ హౌస్...రెంటు... హండ్రెడ్ రూపీస్ పర్ మంత్... మీరు మూడు నెలలు ఎడ్వాన్సు ఇవ్వాలి. సో ... ఆ మూడు వందలు ఇలా ఇవ్వండి" లక్ష్మింపతి లాక్కున్నాడు. "సో దేంజ్ దేర్. మీ కేసు క్లోజ్. రండి మీటింగ్‌కి ...



మీ రిడ్యూకేషన్ మినిష్టర్ వస్తున్నారు" అన్నాడు లక్షింపతి.

కుసుమ నవ్వింది.

లక్షింపతి చేయిపట్టుకొని రామారావుని కారు కేసి తీసికెళ్ళాడు.

"మాష్టారు, రోజూ మీటింగులు కెళ్లి నా ట్యూషన్ ఎగకొడితే ఊరుకోను" అంది కుసుమ నవ్వుతూ.

రామారావు కారెక్కుతూ కుసుమ కేసి తిరిగి నవ్వేడు మొదటిసారి.

కుసుమ మొహంలో నవ్వు స్థానే ఆశ్చర్యం చోటు చేసికొంది.

10

కాలేజి నుంచి ఇంటికొస్తున్న రాధ వెన కాల పడ్డాడు బాబ్జి. "రాధా... రాధా... నిన్నే ఒక్క నిమిషం" పిల్చేడు.

చుట్టూ అందరూ తనకేసి చూడటం ఇష్టంలేక రాధ నిలబడింది.

"ఎందుకు రాధా... నా మీద అంత కోపం. పెళ్ళిలో అలా ప్రవర్తించినందుకు ఎంతో బాధ పడ్డాను. నన్ను క్షమించు రాధా."

"చూడండి. నా స్నేహితురాలి అన్నగా నేను మిమ్మల్ని గౌరవిస్తూ వచ్చేను. మీ రింకోసారి నన్ను పలకరిస్తే... మీ మర్యాద నెలా తీసెయ్యాలో నాకు తెలుసు వెళ్ళండి" అంటూ రాధ విసురుగా నడిచి యింటికి చేరుకొంది.

రామయ్య— ఎవరో యువకుడితో మాట్లాడుతున్నాడు: 'రోజూ ఈ పాటికి యింటినిండా ట్యూషన్ పిల్లలుంటారు. ఈవాళ ట్యూషన్ చెప్పలేదా? ఆ సంబంధం తప్పిపోయిన దగ్గర నుంచి నాన్నలో చాలా మార్పు వచ్చింది. అసలు మాట్లాడటం లేదు. మాట్లాడినా రెండు ముక్కలు... అంతే...' అనుకొంది రాధ.

"రామ్మా. మనవాడే..." అన్నాడు రామయ్య.

రాధ లోపలికి నడిచింది.

"ఇతను మూర్తి. నేను రిటైరయిన స్కూల్లోనే టీచరు. చూసిపోదామని వచ్చేడు. ఈ అమ్మాయి నా కూతురు రాధ..." అతను నమస్కరించేడు. రాధ నమస్కరించింది.

"వెళ్ళి కొంచెం కాఫీ పట్టా రాధా..."

"వద్దు మేష్టారు. ఇప్పుడే తాగి వస్తున్నాను."

"ఫరవాలేదు... పట్టా..."


రాధ లోపలికి నడిచింది.

"నే నొచ్చిన కారణం ఏమిటంటే...మీ దగ్గర ప్రవేటు కొస్తున్న— నలుగురు కుర్రాళ్ళు నా దగ్గరకొచ్చి ట్యూషన్ చెప్ప మని అడిగేరు. మీ టీచింగ్ ఎబిలిటీ నాకు తెలుసు. అందుకే వాళ్ళని అడిగేను. మీరు ఈమధ్య బాగా చెప్పటం లేదని చెప్పేరు. క్షమించాలి... ఇలా మాట్లాడుతున్నందుకు. మీ దగ్గర మానేసి— నా దగ్గర చేరతా నంటే ఒప్పుకోలేదు— పొమ్మన్నాను—" అతను ఆగేడు.

రామయ్య తలూపేడు!

"మర్నాడు మరో ముగ్గురొచ్చేరు. వాళ్ళని పొమ్మంటానుకోండి ఇంకోళ్ళ దగ్గరకు పోవచ్చు. మీరంటే నాకు అభిమానం. కానీ డబ్బులు చేతిలో లేకుండా వచ్చి స్కూల్లో జాయిన్ అయితే ... నన్ను డబ్బిచ్చి...పని చూపించి ఆదుకొన్నారు.

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.



దిగిరాని స్వర్గాలు

అందుకోసమే వచ్చాను నేను కాదన్నా ఆ కుర్రాళ్ళు మరోచోటికి పోవచ్చు...నేనూ బాధ్యతలున్నవాణ్ని. మీరు తప్పుగా నా గురించి భావించవంటే ... వాళ్ళని ... లేక...'' అతను ఆగిపోయాడు.

'మూర్తి, వింత అమాయకుడివోయ్... నీ అనారోగ్యం ఇంకా పోలేదా? నన్ను అడిగి చేర్చుకోవలసిన అవసరం నీకు లేదు. అయినా ఇంతదూరం వచ్చి అడిగినందుకు ధన్యవాదాలు. నేనే పిల్లలను, నీ దగ్గరకు పంపుదామను కొన్నాను. నేనిక ప్రవేట్లు చెప్పలేను'' అన్నాడు రామయ్య.

* * *

లక్ష్మీపతి ఇంటికొస్తూనే జనరల్ బాడీ మీటింగ్ కాల్ ఫర్ చేశాడు కుటుంబ సభ్యులంతా కూర్చున్నారు.

''మంగమ్మా...టీ ప్లీజ్'' అరిచేడు లక్షింపతి.

''టీ తర్వాత ... ముందు ... విషయం ఏమిటో చెప్పండి'' అడిగింది మాణిక్యాంబ.

మంగమ్మ అందరికి టీ తెచ్చింది.

''కుసుమకు పెళ్ళిసంబంధం మాట్లాడి వచ్చేను'' షడన్‌గా అన్నాడు లక్షింపతి.

పైకెత్తిన కప్పు టక్కున సాసర్‌లో పెట్టింది కుసుమ. అంతా ఆ శబ్దానికి— ఆమెకేసి చూశారు.

''ఎవరూ అబ్బాయి''

''కోటేశ్వరయ్య కొడుకు'' అన్నాడు లక్షింపతి.

''ప్రతాప్...అతను గుంటూరులో ఉన్నాడనుకొంటాను'' అన్నాడు రాజేంద్ర.

''యస్... యు ఆర్ కరెక్టు. ఈ మధ్యనే ఇక్కడికొచ్చేడు. నేను కోటేశ్వరయ్యని అడిగివస్తున్నా అక్కడే వున్నాడు.''

''మంచి సంబంధమే.''

''దే ఆర్ కమింగ్ టు సీ కుసుమా అన్...'' లక్షింపతి చెప్పుకొంటూ పోతున్నాడు.

కుసుమ ఆలోచనలో పడింది. ఏమిటో మలుపు. నవలలో మలుపులా— జీవితంలో మలుపులా? తన స్నేహితురాల్ని ప్రేమించేవన్నవాడు— తన వరుడు కావటమా? ఏమిటిది... నిన్నకూడా గీత చెప్పిందే- పరీక్ష నుంచి వస్తుంటే వెంట పడ్డాడని... తండ్రిని కలుసుకోమని చెప్పేనని చెప్పిందే— ఏమిటిది?


''అదంతా సిగ్గే...'' హాస్యమాడింది భారతి.

కుసుమ తలెత్తి తీక్షణంగా చూసింది; వాళ్ళంతా మాటల్లో వున్నారు.

'ప్రతాప్ గీతను ప్రేమించకుంటే మాత్రం- నేవతప్పు చేసుకోనుగా... మరి వరిని.' కుసుమ ఆలోచనలు తెగిపోయాయి.

(40 వ పేజీ చూడండి)


ఎందు కంత నాకోసం శ్రమ తీసికొని యిప్పుడు ఫిల్టర్ కాఫీ తయారుచేశావు?
అదేంకాదు... ఇది రికోరీ ఇన్‌స్టెంట్
రికరి®
ఇన్‌స్టెంట్
Ricory
STORAGE JAR OFFER
A COFFEE CHICORY BLEND
RICORY
M-STRENGTH
A COFFEE CHICORY BLEND
ఇది ఫిల్టర్ కాఫీ వలెనే యెంతో రుచిగా ఉంటుంది కాబట్టి తేడాచెప్పడం చాలాకష్టం.
నెస్ కఫే ఉత్పత్తిదార్లనుండి-ప్రపంచమంతటా కాఫీ శ్రేష్టత తెలిసినవారు
SAA/FSL/R/1135



స్వయంవరం

సీరియల్

చివుకుల పురుషోత్తం

(గత సంచిక తరువాయి)

"ఇంకోసారి, ఇంకోడు తగిలాడు!"

"ఎవరు?"

"మనతోపాటే బండిలో గుంటూరు వస్తూ వుంటాడు!"

"ఎవరబ్బా?"

"మంగళగిరి స్టేషన్‌లో ఎక్కుతాడు! మెడలో బంగారు చైన్! రెండు వ్రేళ్లకు ఉంగరాలు! ఎర్రగా, నూనెసిద్దిలాగా వుంటాడు, పెద్ద పొట్ట!"

"వాడా?! వాడికి బ్రాడీపేటలో చిన్న బుక్ షాప్ వుంది! వాడు నాతోగూడా ఓసారి మాట్లాడబోతే, కట్‌చేశాను. ఇక నా జోలికి రాలేదు. ఆఁ! ఇంతకీ వాడేమన్నాడు!"

"ఒకసారి మంగళగిరి తిరుణాళ్లకు రమ్మన్నాడు!"

"నీవేమన్నావు?"

"నేను మాట్లాడలేదు! తరువాత వేరుశనగ కాయల కోటమ్మ ద్వారా వాడి సంగతి విచారించాను. వాడిది మంగళగిరికి రెండు మైళ్ల దూరంలో వున్న పల్లెటూరట. ఆ పల్లెటూళ్లో వాడికి పొలం, ఇల్లూ వున్నాయట. అక్కడే వాడి భార్యా, ఇద్దరు పిల్లలూ వున్నారట! వాడికి మంగళగిరిలో ఒక ఉంపుడుకత్తె వుందట! గుంటూర్లోగూడా ఒక సంసారం పెట్టాలని వాడు ఒకసారి కోటమ్మతో అన్నాడట!"

"ఓరి వీడు నాశనంగానూ! ఈ నల్లటి బోండాం వెధవకుతోడు, మూడు సంసారాలు కావాలటా?"

"ఇదీ సంధ్యా! నాయందు ఇంటరెస్టు చూపగా, నేను పరిశోధించిన కేసులు!"

'ఊ! గిరిజా! అధైర్యపడకు! మనముందు ఇంకా కావల్సినంత జీవితం వుంది. ఆశావాదంతోనే జీవితం గడుపుదాం! మనం ఇప్పుడు సంధి యుగంలో వున్నాం! పాత పద్ధతులూ, కొత్త పద్ధతులూ సమానంగా వున్నాయి. అటు పూర్తిగా సనాతనంగా ఉండలేం, ఇటు పూర్తిగా ఆధునికంగా మారలేం! కనుక జాగ్రత్తగా వుండాలి! అయినా గిరిజా! ఐయాం ష్యూర్! నిన్ను నచ్చి, నీ హృదయ సౌందర్యాన్ని మెచ్చి, నిన్ను ప్రేమించే వాడు నీకు తగులకపోడు. బి హోప్ ఫుల్!" అన్నది సంధ్య

సంధ్య మాటలకు, గిరిజ ముఖంలో ఉత్సాహం పుట్టింది. ఇద్దరూ తమ తమ ఆఫీసులకు వెళ్లిపోయారు.

8

శ్రీదేవి టుబాకో కంపెనీ ఆఫీసులోకి సంధ్య ప్రవేశించింది.

అకౌంటెంటు రామయ్యకు ఎదురుగా పెద్ద టేబిల్ వెనుక ఒక యాభైఐదు సంవత్సరాల వ్యక్తి వున్నాడు. అతని పేరు నాగభూషణం.

నాగభూషణం తెల్లని లాల్చీ, పంచె ధరించి వున్నాడు. భుజాన పైపంచ వుంది. చేతికి గడియారం, వ్రేళ్లకు ఉంగరాలూ వున్నాయి. మనిషి భారీగా పొడగరిగా వున్నాడు.

సంధ్య నేరుగా వెళ్లి నాగభూషణానికి ఎదురుగావున్న కుర్చీలో కూర్చున్నది.

"బాబాయిగారూ! ఎప్పుడు రావడం?" అని అడిగింది సంధ్య.

"ఇందాకే వచ్చానమ్మా!"

"పోయిన పని అయిందా?"

"కొంతవరకు అయినట్లే! మళ్ళీ వెళ్లాలి!"

"అన్నయ్య కలకత్తా నుండి రాలేదా?"

"రాలేదు. ఇంకా రెండురోజులలో వస్తానని ఉత్తరం రాశాడు."

"అలాగా?"

"మరి సంధ్యా! బ్యాంక్ పోస్టులకు అప్లై చేశావా?"

"చేశాను బాబాయిగారూ!"

"మరి ప్రిపేర్ అవుతున్నావా?"

జరిగిన కథ-6 : సంధ్య, స్వరూపరాణి స్నేహితురాండ్రు. సంధ్య గుంటూరులో టైపిస్టుగా పనిచేస్తోంది. ఆరోజు స్వరూపరాణి పెండ్లిచూపులు అవటంవలన రోజుకంటే ముందుగా విజయవాడకు వస్తున్న సంధ్య ట్రయిన్‌లో పెండ్లికొడుకు హరికృష్ణను చూసి, అతను స్వరూపరాణికి తగడను కొంటుంది. అతన్ని తన ప్రక్కన ఊహించుకొని ఆనందిస్తుంది. హరికృష్ణ విషయంలో ఎటూ తేల్చి చెప్పలేకపోతుంది స్వరూపరాణి. సంధ్య హరికృష్ణ ఇంటికి వెళ్ళి అతని తల్లి భ్రమరాంబను, చెల్లి మల్లికనీ తన వాక్చాతుర్యంతో ఆకట్టుకొంటుంది. గిరిజ తన జీవితంలో జరిగిన మరుపురాని సంఘటనను ఒక కథగా వ్రాసి చదవమని సంధ్యకిస్తుంది. ఆ కథను చదివిన సంధ్య బాధపడి, దాని ఆఖరు పేరాను కొంచెము మార్చి వారపత్రికకు పంపిస్తుంది. హరికృష్ణ, స్వరూపరాణిని పెండ్లి చేసుకోవటానికి ఇష్టపడడు.

"ఇంకా మొదలెట్టలేదు."

"బాగా చదువు. ఏవో గైడ్‌లూ అవ్వీ వుంటాయిగదా! అన్నీ కొని చదువు."

"అలాగే బాబాయిగారూ!"

"ఊ! ... ఇంటి దగ్గర మీ అమ్మా నాన్నా బాగున్నారా?"

"అంతా బాగున్నారండి!"

నాగభూషణం టేబుల్ సొరుగును లాగి ఒక కవర్‌ను సంధ్య చేతి కిచ్చి, "చూడు" అన్నాడు

సంధ్య కవర్‌ను అందుకొని అందులో వున్న ఒక ఫోటోను వెలుపలకి తీసింది. ఆ ఫోటోలో ఇరవై సంవత్సరాల వయసు కలిగిన అమ్మాయి బొమ్మ చెస్ట్ వరకూ వున్నది.

"ఊఁ! అమ్మాయి ఫోటో! బహుశః అన్నయ్యకు వచ్చిన పెండ్లి సంబంధం బాపతు అయివుండాలి! అవునా బాబాయిగారూ?"

"కరెక్ట్! ఐ నో యూ ఆర్ ఇంటెలిజెంట్!"

"ఎవరీ అమ్మాయి? బాబాయిగారూ!"

"ఈ అమ్మాయిది హైద్రాబాద్! వీళ్ల నాన్నగార్కి హైద్రాబాద్‌లో ద్రాక్షతోటలు, రెండు పెద్ద ఫ్యాక్టరీలు వున్నాయి. మొత్తం ఇరవై లక్షల కుంటుంది ఆస్తి."

"అబ్బో! చాలా పెద్ద సంబంధం అన్నమాట! పిల్ల కూడా అందంగానే కనబడుతున్నది ఫోటోలో. అన్నయ్య లక్కీఫెలో అన్నమాట!"

నాగభూషణం రెండు చేతులనూ టేబుల్ పైన పెట్టి వాటి సందున తల దూర్చి విషాదంగా సంధ్య వంక చూశాడు.

"ఏం బాబాయిగారూ! నిరుత్సాహంగా వున్నారు?"

"నా దిగులంతా అబ్బాయిని గురించే."

"అదేంటి?"

"వాడు ఇప్పట్లో పెండ్లి చేసుకోనంటున్నాడు."

"ఓ! అదా? పెద్దవాళ్ల దగ్గర పిల్లలు అలానే అంటారు. ఫోటో చూస్తే?"

"ఏమోనమ్మా! వాడూ నేనూ ఓ అగ్రిమెంటు కొచ్చాం. వాడు బి. ఏ. పాస్ అవగానే ఎం. ఏ. లో చేరుతానన్నాడు. ఎం. ఏ. లో చేరడం, ఆపైన రిసర్చి చేయడం, ఆపైన ఉద్యోగం చేయడం మనకెందుకురా? హాయిగా వ్యాపారం చూసుకో, ఇంటిపట్టున వుండి అన్నాను. ఆ సమయానికి ఒక పెండ్లి సంబంధం వచ్చింది. చేసేద్దామనే అనుకున్నాం. నీకు తెలుసుగదా సంధ్యా! వాళ్లమ్మ మనుమల్ని ఎత్తుకోవాలని అలమటించిపోతున్నది. అందువల్ల పెండ్లి చేసుకోరా అంటే పేచీ పెట్టాడు. మేం చెప్పినట్లు విని వ్యాపారం చేస్తున్నాడు గనుక మేము వాడు చెప్పినట్లు విని వాడు ఇష్టపడిన పిల్లను కోడలుగా చేసుకోవాలట! అప్పటికేదో సరేనన్నానుగాని, రెండేళ్లబట్టీ బ్లడ్‌ప్రెషర్‌తో చస్తున్నాను. అయితే అదృష్టవశాత్తూ ఏ అప్రాచ్యురాలినో వెంటబెట్టుకొనివచ్చి, 'నాన్నా! మమ్మలను ఆశీర్వదించండి' అని అనలేదింతవరకూ.

''ఊఁ!''

''నీవు చెప్పు సంధ్యా! వాడంతట వాడు తగిన పిల్లను ఎన్నుకోగలడంటావా?''

''చాలా కష్టం! అన్నయ్య భోళాశంకరుడు. అంతా తనంతటి మంచివారని అనుకుంటుంటాడు.''

''మరేం చెయ్యాల- చెప్పు? ఒక్కగానొక్కడు! ఆడిందాట, పాడిందిపాటగా పెంచుకుని వచ్చాను.''

''బాబాయిగారూ! మీరేం దిగులుపడకండి. ఒక చిట్కా చెబుతాను వినండి. అన్నయ్యా, మీరూ ఒక అగ్రిమెంటు కొచ్చాం అన్నారుగదా! ఆ అగ్రిమెంటుకు కొద్దిగా అమెండ్‌మెంటు ఇవ్వండి.''

''ఎమెండ్‌మెంటా?!''

''అవునండీ! అన్నయ్య ఇప్పుడు చేస్తున్న వ్యాపారం ఏముంది? ఏమీలేదు. ఈతడవైనా కలకత్తా చూడాలని వెళ్లాడుగాని, వ్యాపారంలో ఇంటరెస్టువుండి కాదుగదా?''

''అవును! నిజమే!''

''బాబాయిగారూ! ఎలాగూ వ్యాపారం అంతా మీరు నడిపిస్తున్నారు. అందుకని అన్నయ్య రాగానే చెప్పేయండి. 'అబ్బాయీ! నీవు వ్యాపారంలో నుండి వైదొలుగు! కావాలంటే: ఎం. ఎ. లో చేరు. కాకుంటే ఇంటిపట్టున వుండి నీ ఇష్టంవచ్చినట్లు తిరుగు. కానీ నీ వివాహపు బాధ్యతను మళ్లీ మేమే తీసుకుంటాం' అనండి. వాంతో అయ్యగారి ఆట కడుతుంది. ఇక ఎం. ఎ. పి. హెచ్. డి. చేయడం అన్నయ్య వల్లగాదు. చదువు మానుకుని రెండేళ్లైంది గనుక ఇక ఎం. ఎ లో చేరడు. ఎలాగూ అన్నయ్యవల్ల వ్యాపారంలో పెద్ద ఉపయోగంలేదు గనుక మీకు జరిగే నష్టమూ వుండదు. ఏదో ఆ మూడు ముళ్ళూ పడి మీరు తాతగారు అయ్యాక బాధ్యతలు తెలుస్తాయి. అన్నయ్యే అప్పుడు తన బుర్రను వ్యాపారంలో వినియోగిస్తాడు. ఏమంటారు?''

నాగభూషణం ఏమీ అనలేదు. కానీ అతడి కళ్ళు తళతళ మెరిశాయి. వెంటనే సంధ్య చేతిలోని కవర్ లాక్కుని, ''ఉండు! వెళ్లి దానితో ఈ అయిడియా చెప్పివస్తాను'' అని సంరంభంగా కుర్చీలో నుండి లేచి ఆఫీసు వదలి ఇంట్లో కెళ్లాడు.

సంధ్య తనలో తను నవ్వుకుంటూ వచ్చి తన సీట్‌లో కూర్చుని టైప్ చేస్తున్నది. నాగభూషణం మళ్లీ అరగంటలో తిరిగి వచ్చాడు, ఆఫీసులోకి. ''అమ్మాయ్! నీవు వెళ్లేలోపల ఒక్కసారి తనను కలిసి వెళ్లమని చెప్పింది'' అని వాకిట్లోకి వెళ్లి కార్లో వెళ్లిపోయాడు.

సంధ్య మధ్యాహ్నం ఒంటిగంటవరకు టైప్ చేసింది. ఇక చేసే వర్క్ లేకపోవడంతో డిస్పాచ్ వర్కు గూడా పూర్తిచేసి తను బాక్స్‌లో తెచ్చుకున్న అన్నం తిన్నది. కొద్దిసేపు రామయ్యతో బాతాఖానీవేసి ఇక ఆపూటకు తను చేయవలసిన పని లేదని తెలుసుకుని అన్నపూర్ణమ్మ ఎయిర్ కండిషన్డ్ రూంలోకి వెళ్లింది.

''రా! సంధ్యా! రా!''

సంధ్య వెళ్లి అన్నపూర్ణమ్మ పక్కన కూర్చున్నది.

''మీ బాబాయిగారికి ఏంటో అయిడియా ఇచ్చావటగా?!''

''ఆఁ! పెద్ద అయిడియా అంటూ ఏంలేదు పిన్నిగారూ! ఊర్కే తమాషాగా అన్నాను'' అన్నది సంధ్య బిడియంగా.

''సంధ్యా! ఈ విషయం నీకెప్పుడూ చెప్పలేదు. మమ్మల్ని విపరీతంగా బాధిస్తున్నదీ సమస్య.''

''ఏం సమస్య పిన్నిగారూ?!''

''బాబు పెండ్లి సమస్య.''

సంధ్యకు ఆశ్చర్యంతో తలమున్కలుకాగా నోట మాట రాలేదు. ఏమిటి? అన్నయ్య పెళ్ళి వీళ్లకు సమస్యా? అని అనుకుంది.

''అవునమ్మా! మాకు ఆడపిల్లలులేని కొరతను వీడీ విధంగా తీరుస్తున్నాడు. ఎంతెంత మంచి సంబంధాలు వస్తున్నాయి? ఒక్క పిల్లనన్నా చూసిరారా అంటే వీడు వినడు. తను ప్రేమించి పెళ్లాడుతాడట!''

''పిన్నిగారూ! మరి అన్నయ్య ఏ పిల్లనైనా ప్రేమించాడటనా?!''

''ఆ సంగతి మాకు తెలీదంలేదు సంధ్యా! పోనీ, ఎవర్నైనా ప్రేమించావా అంటే అదీ తెలియదు. 'ఉండు! ఉండు!' చెబుతాను అంటాడు. ఏం చెప్తాడో అని గుండెలు దడదడ లాడుతుంటాయి సంధ్యా! నీవు బాబుతో చనువుగా మాట్లాడుతుంటావుగదా? నీకేమైనా చెప్పాడా?''

''ఏమీ చెప్పలేదు పిన్నిగారూ!''

''సంధ్యా! నా బంగారుతల్లివి గదూ? మీరిద్దరూ ఒక ఈడువాళ్ళు! నీవైనా వాడి మనసేంటో తెలుసుకొని మాకు చెప్పమ్మా! అసలు వాడి కింతవరకు ఏ ప్రేమికురాలైనా చిక్కిందో లేదో? చిక్కితే ఏ మాయలమారి చిక్కుతుందోనని అహర్నిశలూ ఆందోళన పడుతుంటాను.''

''ఆశ్చర్యంగా వుంది పిన్నిగారూ! ఇంతకాలం ప్రయత్నిస్తున్నా తనకు ప్రేమించదగ్గ యువతి చిక్కలేదా?''

''ఏమో తల్లీ! వీడి కెందుకీ పిచ్చి ఆలోచనలు? ఎంతెంత మంచి సంబంధాలొస్తున్నాయో? ఒక్కసారి పిల్లను చూసిరారా అంటే వినడు. పెద్దలు తెచ్చిన సంబంధం తను చూడడట! కట్నం తీసుకోడట!''

''అన్నయ్య కట్నం తీసుకోడటనా?!''

''అవునటే అమ్మా! వాళ్ల కాలేజీలో వరకట్నం తీసుకోనని ప్రమాణం చేశాడట! బుద్ధిమంతులంతా ఆ ప్రమాణాన్ని గంగలో నెట్టి హాయిగా కట్నాలు పుచ్చుకొని పెండ్లిండ్లు చేసుకుంటుంటే మనవాడు ఆ ప్రమాణాన్ని పట్టుకుని కూర్చున్నాడు. పోనీరా! కట్నం పుచ్చుకోకు! మేం చెప్పిన సంబంధం చూసిరారా! అంటే అదీ వినడు. 'మీరు భాగ్యవంతుల సంబంధాలే తెస్తారు. భాగ్యవంతుల పిల్లను



కట్నంలేకుండా పెండ్లి చేసుకోవడం ఏమిటి? వాళ్లేదో రూపంలో ముట్టచెబుతారు! మీరు ఏదో రూపంలో కట్నం గుంజుతారు!' అంటాడమ్మా!''

సంధ్యకు అన్నయ్య అంటే చాలా గౌరవం కలిగింది. ఈ రోజుల్లో గూడా కట్నం తీసుకోము అనే వాళ్లున్నారా? మొత్తానికి అన్నయ్య మనసున్న మనిషి! అనుకుంది.

''వాడు బి. ఎ. పాస్ అయిన ఈ రెండేళ్ళ బట్టి ప్రేమించి పెండ్లి చేసుకుంటాను అంటున్నాడు. కానీ ఇంతవరకు ఫలానా పిల్లను చేసుకుంటాను అని చెప్పలేదు సంధ్యా! వీడి వాలకం చూస్తుంటే వీడికి ప్రేమించడానికి పిల్ల చిక్కేటట్లులేదు.''

'పూర్ అన్నయ్య!' అనుకుంది సంధ్య. ప్రేమించడానికి కూడా పిల్లలు చిక్కలేదా? అన్నయ్య ఫ్రెండ్ ఇలా వుంది అని వాసన తగిలితే ఎంతమంది యువతులు క్యూలో అన్నయ్య దగ్గరకు రారు? అన్నయ్యకేం తక్కువ? లక్షల ఆస్తికి వారసుడు. స్వంత ఇల్లూ వాకిలీ, చదువూ సంస్కారం, రూపం, గుణం! గుడ్‌గాడ్! మరి రెండేళ్లబట్టి అన్నయ్యకు ప్రేయసి చిక్కలేదంటే కారణం? ...

''అమ్మాయ్! మనవాడి సంగతి కాస్త కనుక్కో. ఏ కిరస్తానీదాన్నో, ఏ తురకదాన్నో కొంపమీదకు తెచ్చి పరువుతీస్తాడేమోనని భయంగా వుంది. అసలే వాడు తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్ళూ అనుకునే రకం.''

''అలాగే పిన్నీ! ఇంతకీ అన్నయ్య కలకత్తా నుండి ఎప్పుడు వస్తాడు?''

''రెండురోజుల్లో వస్తానని నిన్న రాశాడు. రాగానే మీ బాబాయిగారు తెచ్చిన హైద్రాబాద్ సంబంధం సంగతి చెప్పాలనుకుంటున్నాను. ప్చ్! ఇదైనా చూస్తానంటాడో చూడనంటాడో! వాడికి బుద్ధికలిగి ఈ సంబంధాన్ని చూసి పెండ్లి అయితే కొండకు సకుటుంబంగా వస్తానని మొక్కుకున్నాను: స్వామీ! వెంకటేశ్వరా! వాడి మనస్సు మార్చు!'' అని దణ్ణాలు పెట్టుకున్నది అన్నపూర్ణమ్మ.

సంధ్య లేచి ''వస్తాను పిన్నీ!'' అన్నది.

''వెళ్లిరా అమ్మా! నేను చెప్పిన సంగతి మర్చిపోకు.''

''మర్చిపోను.''

సంధ్య ఎయిర్‌కండిషన్ గదిలో నుండి వెలుపలకొచ్చింది. ప్రేమించి పెండ్లి చేసుకుంటానని ప్రతిజ్ఞ పట్టిన అన్నయ్యకు పెండ్లి ఎందుకు కాలేదు? సరియైన యువతి చిక్కకనా? లేక ఇప్పటికే ఎవర్నైనా ప్రేమించాడా? అన్నయ్య ప్రేమ వివాహానికి అడ్డంకులేమున్నాయి? మరీ విప్లవాత్మకం కాకుంటే అన్నయ్యకు అడ్డుపెట్టేదెవరు? అనురాగపూరితులైన తలిదండ్రులున్నారు. ఎందునా కొరవలేదు. ఏంటో సంగతి అన్నయ్య దగ్గరే తేల్చుకోవాలి! అని అనుకుంది సంధ్య.

ఆఫీసు హాల్లోకి వచ్చి రామయ్యను పలుకరించి

స్వయంవరం

హేండ్‌బేగ్ పట్టుకొని హరికృష్ణ ఇంటికి బయలుదేరింది సంధ్య.

తను రెండురోజులగా వాళ్లింటికి వెళ్ళలేదు. పుండరీకాక్షయ్య ఏం చేస్తున్నాడో? పుండరీకాక్షయ్య హైదరాబాద్ సంబంధాన్ని కూతురి కోర్కెమీద చూసినప్పటికీ ఆయన ఆ సంబంధం స్వరూపకు నిర్ణయించకపోవచ్చు. బహుశః హైదరాబాద్ సంబంధంవారు అడిగే కట్నకానుకలకు ఆయన తూగిలేడా? ఏమైనా హరికృష్ణ సంబంధం ఖాయం చెయ్యాలనే ఆయన ఆరాటంఅయి వుండాలి. కాకుంటే ఒక వంక హరికృష్ణ సంబంధం మాట్లాడుతూనే మళ్లీ హైదరాబాద్ సంబంధం చూడ్డం ఏమిటి?

అసలు పుండరీకాక్షయ్యలో వంచన వుంది. ఏవో మాయమాటలు చెప్పి హరికృష్ణకు తన కూతుర్నిచ్చి చేసి ఇక మల్లిక సంగతి పట్టించుకోడు. ఆ తరువాత వియ్యాలవారికి కయ్యాలు రాక మానవు. అందులో హరికృష్ణ బాధలుపడక మానడు. ఏ కోణం నుండి చూసినా స్వరూపకూ, హరికృష్ణకూ కుదరదు. స్వరూపయే హరికృష్ణను నచ్చివుంటే తనకు హరికృష్ణపైన కలిగిన ఆకర్షణను చంపుకొనివుండేది. కానీ స్వరూపకు పెండ్లికుమారుని బ్యాక్‌గ్రౌండ్ ముఖ్యంకాని, అతని వ్యక్తిత్వం గాదు.

కానీ, ఈ పుండరీకాక్షయ్య అసాధ్యుడు! అప్పుడే భ్రమరాంబను తనవైపు తిప్పుకుని ఆమె ద్వారా హరికృష్ణపైన వత్తిడి తెస్తున్నాడు. ఈయన ఆట కట్టించాలి! హరికృష్ణను తనే దక్కించుకోవాలి!

ప్రభూ! ఈ ప్రయత్నంలో నేను నెగ్గగలనా? అంతా నీదే భారం ప్రభూ!

9

''రా అమ్మా రా!'' అంటూ ఆప్యాయంగా ఆహ్వానించింది భ్రమరాంబ, సంధ్యను.

రచయితలకు మనవి

కథలు పంపేవారుకూడా విడిగా తపాలా బిళ్లలు పంపటం, లేదా కథ పంపిన కొంత కాలానికి తపాలా బిళ్లలు పంపటం చేయ వద్దని మనవి కథల పరిశీలనకు ఆరు నుంచి పది వారాలు పట్టవచ్చును కథ ప్రచురణా మోదం పొందిన వెంటనే రచయితకు కార్డు ద్వారా తెలియజేస్తాము. నవలల విషయంలో ఏ విషయం తెలియటానికి నాలుగు మాసాలు పట్టవచ్చును. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదని మరోసారి మనవిచేస్తూ – మాతో రచయితలంతా పై నిబంధనల విషయంలో సహకరించాలని కోరుతున్నాము. కలర్ ట్రాన్స్‌పెరెన్సీలు పంపేవారు గూడా తిరుగు టపా కవరు పెట్టడం అవసరం. సం॥

సమయం సాయంకాలం నాలుగు గంటల అయింది.

సంధ్య హేండ్‌బాగ్‌ను భుజంమీదినుండి తీసుకొని, చేత్తో బట్టుకొని ఇంటిలోకి వచ్చింది. మల్లిక, సంధ్యకు కుర్చీ చూపి కూర్చోబెట్టి, ఫాన్ వేసింది. భ్రమరాంబ ఇంట్లోకి వెళ్లగా, మల్లిక సంధ్యతో సంభాషణ ప్రారంభించింది.

''సంధ్యారాణిగారూ! మీకోసం రెండు రోజులనుండీ ఎదురుచూశాం! మామీద మీకు బొత్తిగా దయ ఉన్నట్లు లేదు!'' అన్నది మల్లిక, అతి వినయంగా.

మల్లిక మాటలతో సంధ్యకు, ఆహ్లాదం కలిగింది.

''వద్దామనుకుంటూనే రాలేకపోయాను. మన్నించండి మల్లికగారూ!''

''పోనీండి! ఇప్పటికైనా వచ్చారు! సంతోషం! మీరు ఇచ్చిన అప్లికేషన్, అన్నయ్యచేత పంపేశాను. ఇదిగో చూడండి! బ్యాంక్ టెస్ట్‌కు కావల్సిన పుస్తకాలు, అన్నయ్య తెచ్చి ఇచ్చాడు!'' అంటూ ఒక బొత్తి పుస్తకాలు సంధ్య చేతికిచ్చింది మల్లిక.

''ఆహా! చాలా పుస్తకాలు తీసుకున్నారే? చదవడం మొదలెట్టారా?''

''ఇంకా లేదండీ!''

'నేనూ కొనాలి! ఈ పుస్తకాలు ఎక్కడ దొరుకుతాయి?''

''అన్నయ్య చెప్పలేదండీ! కావాలంటే, కనుక్కుని చెబుతాను.''

''ప్లీజ్! అలా చేయండి!''

''ఓ! అట్లాగే! ఓ పని చేయగూడదూ? మనం ఇద్దరం జాయింట్‌గా స్టడీ చేస్తే, ఎలా ఉంటుంది? తెలియనివి అన్నయ్యచేత చెప్పించుకుందాము! నాకూ ఒక్కతెనే చదవాలంటే ఏంటో ఇదిగా ఉంది!''

''నిజమే! మంచిదే!... కానీ కుదుర్తుందంటారా?''

''ఎందుకు కుదరదండీ?''

ఇంతలో భ్రమరాంబ మంచినీళ్లగ్లాసుతో ముందరి ఇంట్లోకి వస్తూ ''ఏమ్మా! సంధ్యా! నిన్న, మొన్నా, నీకోసం ఎదురుచూశాం!'' అన్నది. మంచినీళ్ల గ్లాసును, సంధ్య చేతికి ఇస్తూ.

''ఆఫీసులో బిజీగా ఉన్నానండీ!'' అంటూ మంచినీళ్ళు త్రాగింది సంధ్య.

''బ్యాంక్ పరీక్షలకు చదువుతున్నావా?''

''ఇంకా మొదలెట్టలేదండీ! మల్లికగారు అప్పుడే ప్రారంభించినట్లుంది.''

''అవునండీ! ఇన్నాళ్లూ పుస్తకాలు ముట్టుకోవడం మానివేశాముగదా! ఒక్కసారి అన్ని పుస్తకాలు చూస్తుంటే, విందుభోజనం చూసినట్లు అయింది. చదువుతున్నాను.'' అన్నది మల్లిక హుషారుగా.

''తీరా ఉద్యోగం వచ్చిందనుకోండి, చేరుతారా – ఉద్యోగంలో?''

''ఏమోనండీ! ఆఁ! నాకు ఉద్యోగం వస్తుందంటారా? అనేక వేలమంది అప్లై చేస్తున్నారని, అన్నయ్య చెప్పాడు.''

"సపోజ్! ఒకవేళ వచ్చిందనుకోండి!"

"మల్లిక, ఉద్యోగం చేయడం, మానడం మన చేతుల్లో ఉండదేమో?" అన్నది భ్రమరాంబ

"అదేంటండీ?" ఆశ్చర్యంగా అడిగింది, సంధ్య లోలోపల సంతోషపడుతూ. ఆఖరుకు భ్రమరాంబ తను ఆశించిన సబ్జెక్టులోకి వస్తున్నది అనుకుంటూ.

"అదంతేనమ్మా! అమ్మాయికి పెండ్లి సంబంధాలు చూస్తున్నాం! వాటం చూస్తే కుదిరేలాగానే వుంది."

"అబ్బాయిది, ఏ ఊరండీ? ఏం చదివారు? ఏం ఉద్యోగం?" అని అడిగింది సంధ్య. ఒక్క క్షణంపాటు, సంధ్య గుండె లయతప్పింది. చూడబోతే పుండరీకాక్షయ్య, చాలా దూరం వచ్చినట్లున్నాడే అనుకుంటూ.

భ్రమరాంబ సంధ్య ప్రశ్నలకు సన్నగా నవ్వుతూ, "అబ్బాయి లెక్చరర్ ఉద్యోగం చేస్తున్నాడట! ఎం. ఎ. చదివాడట! బంగారు నాయనలాగా వుంటాడట. అబ్బాయిది గూడా విజయవాడేనట!" అన్నది. ఆ మాటలు అంటుంటే భ్రమరాంబ ఎంతో ఆనందంతో తేలిపోతున్నట్లు సంధ్య గ్రహించింది.

"చాలా సంతోషం అండీ! అబ్బాయిని మీరు చూశారా?"



స్వయంవరం

''ఇంకా లేదు.''

''పోనీండి! నిజంగా మీరు ఎంత గొప్పవారు? ఈరోజుల్లో ఆడపిల్లలకు సంబంధాలు చూడ్డం అంతటి కష్టమైన పని లేదంటూవుంటారు మా నాన్నగారు. మగదక్షతలేక, ఊరుగాని ఊళ్ళో వుంటూ అమ్మాయికి మంచి సంబంధం చూసిన మిమ్మల్ని అభినందించక తప్పదు.''

భ్రమరాంబ సంధ్య మాటలకు చాలా సంతసించింది. తన హృదయంలో మరో ఉన్నత స్థానం భ్రమరాంబ తనకు ఇచ్చిందని గ్రహించింది సంధ్య.

''అంతా ఆ కనకదుర్గ దయ! మీ ఊళ్ళోనే పుండరీకాక్షయ్యగారని ఒక మహాత్ముడున్నాడు ఆయన ఈ సంబంధం అయ్యేట్లు చేస్తానని హామీ ఇచ్చాడు. నిజంగా అంతటి మంచి మనసున్నవాళ్ళు ఈ రోజుల్లో ఎంతమంది వున్నారమ్మా?''

''పుండరీకాక్షయ్యగారు!... అంటే — సత్యనారాయణపురంలోనేనా వారుండేది?''

భ్రమరాంబ, మల్లిక ఆశ్చర్యంగా సంధ్యను చూశారు.

''ఆయనగారి తమ్ముడు శంకరయ్యగారు ఆయనకూతురుస్వరూపరాణి నాకు మంచి ఫ్రెండ్!''

భ్రమరాంబ సంధ్య చేతులు రెండు పట్టుకొని, ''ఏంటీ? పుండరీకాక్షయ్యగారుతెలుసునా?''అన్నది.

మల్లిక ఉద్వేగంగా అన్నది — ''స్వరూపరాణి మీ ఫ్రెండా?''

''అవును.''

''పిల్ల ఎలా వుంటుంది?'' ఆత్రంగా అడిగింది మల్లిక.

''అంటే?''

''అందచందాలు, గుణగణాలూ!''

సంధ్య కొద్దిసేపు తటపటాయించింది - ఏమని చెప్పాలా? అని. మల్లిక, భ్రమరాంబ రెట్టించారు చెప్పమని.

''స్వరూపరాణిచక్కనిపిల్ల!బుద్ధిమంతురాలు!''

సంధ్య చెప్పిన మాటలు విన్న తరువాత మల్లిక నిరుత్సాహంగా వుండిపోయింది. భ్రమరాంబ ముఖం సంతోషంగా వెలిగిపోయింది.

''చూశావుటే మల్లికా! ఆ స్వరూపరాణి చక్కనిచుక్కఅట! బుద్ధిమంతురాలట! మీ అన్నయ్య వేసే వేషాలు చూశావా? బంగారంలాటి పిల్లకు వంకలు పెట్టాడు. నచ్చలేదని ఒకటే గొడవ!''

''ఏమండీ! ఏంటి మీరనేది? ఈనగుమనే స్వరూపరాణికి పెండ్లిచూపులు జరిగాయని విన్నాను. అయితే ... మీ అబ్బాయి...''

''అవునమ్మా! మా వాడేనమ్మా! విజయవాడ వెళ్ళి పెండ్లిచూపులు చూసివచ్చాడు. అయితే నీకూ తెలుసన్నమాట! సంగతులు నీకూ తెలిసియేవుంటాయి. పుండరీకాక్షయ్య ఇంట్లో ఆడవాళ్ళు ఏం ఆలోచనలో వున్నారు? ఆ పిల్లకు పిల్లవాడు నచ్చాడటనా?'' ఆతృతగా అడిగింది భ్రమరాంబ.

''ఆ వివరాలు నాకు తెలివండి! కాని, నిన్ననే మళ్ళీ పెండ్లిచూపులు జరిగాయని విన్నాను ఎవరో ... హైదరాబాద్‌లో ... ఇంజనీరట ...''

భ్రమరాంబ పిడుగు నెత్తిన పడ్డట్లుగా విలవిలలాడిపోయింది.

''సంధ్యారాణీ! ... నిజమా?! ... ఆ అమ్మాయికి నిన్న పెండ్లిచూపులు జరిగాయా?''

''అవునటండీ!''

నిస్పృహ, ఆవేశం, టగ్ ఆఫ్ వార్ వేసు కున్నట్లుగా భ్రమరాంబ మనస్సు అల్లకల్లోలం అయింది. విహ్వలంగా చూస్తూ అన్నది ''అయ్యో! అయ్యో! అంతా అయి పోయింది. బంగారంలాంటి అవకాశం చేజేతులా జారవిడుచుకున్నాడు! వీడికీ ఊరు రాగానే ఏంటో పుట్టింది! ఇదివరకు నేను ఎట్లా చెబితే అట్లా నడుచుకునేవాడు! బంగారం లాంటి పిల్లను పట్టుకుని నచ్చలేదంటున్నాడు. ఆ పెద్దమనిషికి ఏం చెప్పాలి?...''

ఇలా భ్రమరాంబ ధోరణి సాగిపోతూవుంటే ''అమ్మా!'' అంటూ మల్లిక ఆపబోయింది తల్లిని. ఇంత తొందరలో కుటుంబ విషయాలు, నూతన వ్యక్తుల దగ్గర ముచ్చటించగూడదు అన్నట్లుగా. కానీ, భ్రమరాంబ తన ధోరణిలో తాను మాట్లాడుకొనిపోతున్నది.

''చూడమ్మా! సంధ్యారాణీ! పిల్ల బంగారంలా ఉంటుందన్నావుకదా? ఆ పిల్ల తండ్రి ఎంత మంచివాడు? ఆయనేనమ్మా, మల్లికకు విజయవాడ సంబంధం కుదిర్చింది! మేమూ! పరస్థలంలో ఉంటున్నాము. బంధువులను చూస్తే,

మేం పచ్చగా ఉన్నామని ఏడ్చేవాళ్ళే ఎక్కువ. ఏ పూర్వజన్మ సుకృతంవల్లనో ఆ మహానుభావుడు పిల్లనిస్తానని ఇంటికొచ్చి మల్లికను తన బిడ్డగా భావించుకొని సంబంధాలు చూసి పెండ్లి చేస్తానంటే... అయ్యో! అయ్యో!... నచ్చలేదంటావా? ఉండుండు! వీడ్ని ఇలా వదిలేస్తే లాభం లేదు. వీడ్ని ఎట్లాగైనా ఒప్పించాల్సిందే!'' అంటూ ఆవేశంగా, ఉచ్ఛ్వాసనిశ్వాసాలను వదుల్తున్నది భ్రమరాంబ.

''అమ్మా! అనవసరంగా ఆవేశపడకు! అన్నయ్య కంటికి ఆ పిల్ల నచ్చలేదు! అంతే! అన్నయ్యను వత్తిడి చేయవద్దు! అన్నయ్యకు మనస్ఫూర్తిగా ఇష్టంలేకుంటే బలవంతంచేయకు. అందువల్ల ఉత్తరోత్తరా అందరూ బాధ పడాల్సొస్తుంది.''

''ఏంకాదు! లేనిపోని పిచ్చి పిచ్చి ఆలోచనలతో బంగారంలాంటి పిల్లను కాదంటే, ఎట్లాగే చచ్చేది? పైగా ఆ పెద్దమనిషి మనల్ని ఆదుకుంటానని అంటూంటే వద్దూ పో, మనడం ఎంత తెలివితక్కువ? ఇంత గొప్ప అవకాశం జీవితంలో మళ్ళీ వస్తుందా?''

''అమ్మా! సంధ్యారాణిగారికి కాఫీ ఇవ్వు!'' అన్నది మల్లిక.

రెండు క్షణాలపాటు భ్రమరాంబ, మల్లిక మాటలు పట్టించుకోకుండా ఆవేశపడింది! ఎట్టకేలకూ తేరుకొని మెల్లగా లేచి వంటింట్లోకి వెళ్ళింది.

''సంధ్యారాణిగారూ! చంపేశారు పోండి!''

''ఏంటి మల్లికగారూ? నేనేమైనా తప్పుగా మాట్లాడానా?'' భయంగా అడిగింది సంధ్య.

''అట్లాంటిదేంలేదుగాని, మీరు స్వరూపరాణి మీద, ఇచ్చిన రిపోర్టు మా అన్నయ్యకు ప్రాణాంతకంగా పరిణమించింది!''

''సారీ! మల్లికగారూ!''

''మీరేం సారీ చెప్పనవసరంలేదు. అసలు సంగతేమంటే, మా అన్నయ్యకు మీ స్వరూప నచ్చలేదు... నిజం చెప్పండి! స్వరూపరాణి అందంగా వుంటుందా?''

''బాగుంది మీ ప్రశ్న! అందం అన్నది, చూసేవాళ్ల దృష్టినిబట్టి వుంటుంది. ఒకరికి అందం అనిపించింది మరొకరికి కాదు అనిపించవచ్చు...''

''ఇన్ని మాటలు గాదుగాని – ఒక్క మాట చెప్పండి! స్వరూపరాణి, మీ అంత అందంగా వుంటుందా?''

''బాగుంది... మీ ధోరణి... నా అందం నాకేం తెలుస్తుంది. చూసేవాళ్ళు చెప్పాలిగాని...''

''మీరు చాలా అందంగా వుంటారు! పొగడ్తలుగాదు! మిమ్మల్ని మొట్టమొదటి రోజున చూసినప్పుడు నా కన్ను చెదిరింది. నాకంటే మీరు చాలా అందకత్తె అని, రూఢిగా చెప్పగలను.'' సంధ్య బిడియంగా తలవంచుకుంది.

''ఇప్పుడు చెప్పండి! స్వరూపరాణి అందంగా వుంటుందా?''

''మల్లికగారూ! అందచందాలను గురించి చర్చించడం వ్యర్థం. ఆడదాని అందాన్ని గురించి చెప్పవలసింది మగవాడు. పదిమంది ఆడవాళ్ళ కూర్చుని, ఫలానా అమ్మాయి అందగత్తె అని తీర్మానిస్తే, మగవాళ్ల అందరి దృష్టిలోను, ఆ ఫలానా ఆమె అందగత్తె అని అనిపించక పోవచ్చు. కానీ, ఈ చర్చలన్నీ ఎందుకండీ? స్వరూపరాణి అందగత్తె అయినా కాకపోయినా మనకు బాధ ఏముంది? ఆమెను పెండ్లి చేసుకొని జీవితాంతం ఆమెతో కాపురం చేసేవాడు స్వరూపరాణి అందచందాలను గురించి ఖచ్చితంగా చెప్పినట్లు భావించాలి.''

''మీరు చెప్పేదాంట్లోనూ పాయింట్ వుంది. కానీ మా అమ్మతో పెద్ద పేచీ వచ్చిపడింది. అన్నయ్య స్వరూపరాణి బాగాలేదంటే యెటూ తోచక అవస్థపడింది. ఇప్పుడు మీరు ఆమె బాగుందనడంతో మా అమ్మకు ధైర్యం వచ్చింది. ఇక అన్నయ్యను పోరుపెడుతుంది, స్వరూపరాణి నచ్చిందని చెప్పమని!''

''.........''

''స్వరూపరాణికి మళ్ళీ పెండ్లిచూపులు జరిగాయంటే అర్థం ఏమిటి?''

''మీరే చెప్పండి''

ఇంతలో భ్రమరాంబ రెండు ప్లేట్లలో ఉప్మా పట్టుకొనివచ్చి టేబిల్ మీద పెట్టి తనూ ఒక కుర్చీని టేబిల్ దగ్గరకు లాక్కొని కూర్చుంది.

''అమ్మా! నీవు అనవసరంగా కంగారు పడుతున్నావు. వాళ్ళ మళ్ళీ ఇంకో సంబంధం చూస్తుకుని పెండ్లిచూపులు చూసుకుంటున్నారంటే కారణం ఏమిటి? మన సంబంధం నచ్చలేదనేగా?''

''అని ఎందుకనుకోవాలి? పుండరీకాక్షయ్యగారు మనింటికి వచ్చినప్పుడు నేను ఏ సంగతీ ఖచ్చితంగా చెప్పలేదుగదా? ఏదో... నలుగురు కలవాడు ఆయన. తలా ఓ సంబంధం చూసివుంటారు. వరుసగా రెండు సంబంధాలూ చూస్తే తప్పేమిటి?''

''తప్పా? ఒప్పా? అన్నదిగాదమ్మా ప్రశ్న! వాళ్ళ ఇంజనీర్ సంబంధం చూశారంటే మన సంబంధం వదులుకున్నట్లేగదా?!''

భ్రమరాంబ దిగాలుపడిపోయింది.

''అవునమ్మా! వాళ్ళ మన సంబంధం వదులుకున్నారమ్మా! పైగా ఇంకో పెద్ద సంబంధం చూసుకున్నారు. ఇంక మన విషయం వాళ్ళ పట్టించుకోరు. నీవు అనవసరంగా అన్నయ్యతో ఈ విషయంలో పేచీ పెట్టుకోకమ్మా!'' అన్నది మల్లిక ఉప్మాను నోట్లో వేసుకుంటూ.

భ్రమరాంబ అయినవాళ్ళ మృత్యు వార్త విన్నంతగా కృంగిపోయింది. మౌనంగా వున్నది.

''తినండి! సంధ్యారాణిగారూ!''

సంధ్య ఉప్మా తినడం మొదలెట్టింది.

''అమ్మా సంధ్యా! నిన్ను మా కుటుంబంలోని మనిషిగా భావించి ఒక్కమాట అడుగుతాను చెప్పు తల్లీ!'' అన్నది భ్రమరాంబ దీనంగా.

తథాస్తు దేవతలు ఆ చుట్టుప్రక్కల వుండి తథాస్తు అన్నారో లేదోగాని సంధ్య తనలోనే తను అనుకుంది – 'తథాస్తు' అని.

''చెప్పండి.''

''చూడమ్మా! ఆ పిల్ల బొత్తిగా అనాకారి అని నీవూ అనలేదుగదా? మరి వీడిదేంటి పిల్ల నచ్చలేదంటాడు? రేపు వీడి చెల్లెలినీ ఎవరూ నచ్చుకుంటే ఏం చేస్తాడు? అసలు సంగతి ఇదమ్మా – ఆ పుండరీకాక్షయ్య మా మల్లికకు ఒక సంబంధం చెప్పాడు. పెండ్లి చేయించే బాధ్యత గూడా తనదే అని అన్నాడమ్మా! ఏదో - కులమింటి క్షోతి అని ఒప్పుకోవాలిగాని, నచ్చలేదు పో! అంటే ఎట్లాగా తల్లి!''

''నిజమేనండీ!''

''పోనీ వీడైనా కట్నం ఇచ్చి మల్లిక పెండ్లి చేయగలడా? బొత్తిగా అర్భకుడే! కేజీ వంకాయలు వీడు మార్కెట్ నుండి తెస్తే అందులో అరకేజీ పుచ్చులుంటాయిగదా? తను ఊళ్ళూళ్ళూ తిరిగి మల్లికకు సంబంధం తేగలడా? మల్లిక పెండ్లి బాధ్యతను గూడా స్వీకరించి పిల్లనిస్తానని ఇంటికొచ్చిన ఆ పుండరీకాక్షయ్యను కాదంటే ఈ కుటుంబం ముందుపడేదెలాగా?''

''అమ్మా! ఏం పర్లేదు. నా పెండ్లికోసం నీవేమీ దిగులుపడకు. అయిననాటికి అవుతుంది. అన్నయ్యను మట్టుకు నీవేం అనకు.''

''ఇంక ఎవర్నని ఏం ప్రయోజనం? అంతా ఆ కనకదుర్గ దయ!'' అంటూ నిట్టూర్చింది భ్రమరాంబ.

మల్లిక, సంధ్య ఉప్మా అంతా తినడాన్ని గమనించిన భ్రమరాంబ లేచి వంటింట్లోకి వెళ్ళి రెండు కప్పులతో కాఫీ పట్టుకొచ్చి చెరొకటి ఇచ్చింది. మల్లిక, సంధ్య కప్పులు అందుకొని కాఫీ త్రాగారు.

సంధ్య ఐదుగంటలదాకా భ్రమరాంబ మల్లికలతో పిచ్చాపాటి విషయాలు మాట్లాడింది. భ్రమరాంబ అన్నట్లుగానే మల్లిక, భ్రమరాంబ సంధ్యను కుటుంబ సభ్యురాలుగానే భావించి ఆప్యాయంగా మాట్లాడారు.

ఖచ్చితంగా అయిదు కాగానే సంధ్య బయలు దేరింది భ్రమరాంబగారి ఇంటి నుండి.

బజార్లో నడుస్తుంటే సంధ్య గుండెలు సంతోషంగా మోగాయి. కోటలో పాగావేసినట్లుగా భావించుకుని పొంగిపోయింది. తనను భ్రమరాంబ కుటుంబ సభ్యురాలిగా భావించింది గనుక తనూ వాళ్ల కుటుంబ శ్రేయస్సును, కుటుంబ సభ్యురాలిగనే చూడదల్చుకుంది.

లెవల్‌క్రాసింగ్ దగ్గరపడడంతో సంధ్య రోడ్డుమీద దూర దూరాలకు చూస్తూవుంది – సాయంకాలపు నీరెండలో సూర్యబింబంలాగా మెరిసే హరికృష్ణ అందమైన ముఖాన్ని మ్రింగడానికి వందలు వేలుగా కలిసిన రాహుగ్రహాల గుంపువలె వుండే నల్లని కురుల, ఆరాటాన్ని చూడాలన్న తపనతో.

దూరంగా సైకిల్ మీద హరికృష్ణ వస్తున్నాడు. సంధ్య ఆనందంగా హరికృష్ణను చూసింది. ఇంతలో హరికృష్ణ చటుక్కున సైకిల్ మీద నుండి దిగి, నడచి వస్తున్నాడు.

హరికృష్ణ సైకిల్ ఎందుకు దిగాడో, సైకిల్‌ను ఎందుకు నడిపించుకొస్తున్నాడో సంధ్యకు అర్థంకాలేదు. అయినా సూటిగా హరికృష్ణను చూస్తూ సంధ్య నడచి వెళ్తున్నది. లెవల్ క్రాసింగ్‌కు పది గజాలు అవతలగా హరికృష్ణ, సంధ్య ఎదురెదురు అయ్యారు. హరికృష్ణ సూటిగా సంధ్య కాళ్ళ వైపు చూస్తున్నాడు. సంధ్య హరికృష్ణ వంక

స్వయంవరం

ఒక్కమారు చూసి, సైకిల్ టైర్ల వంక చూసింది.

సైకిల్ టైర్లు బిగుతుగా నిండా గాలి వున్నట్లున్నాయి. సంధ్య మనస్సు సంతోషంతో గంతులువేసింది. యస్! డెఫనెట్! తనను క్లోజ్‌గా పరిశీలించాలనే హరికృష్ణ సైకిల్ దిగాడు. కానీ, పోయినసారిలాగా తన కళ్ళల్లోకి ఎందుకు చూడలేదు? తన పాదాలవంకే ఎందుకు చూసినట్లు!

'నీ సౌందర్యానికి పాదాక్రాంతుడన'న్న భావం చెప్పటమా? నో! నో! అయివుండదు. మరి హరికృష్ణ తన పాదాలవంకనే యెందుకు చూశాడు?!

[ఇంకా వుంది]



ఆంధ్రా పెసరట్లు

ఎస్. కృష్ణవేణి

పదహారు అణాల ఆంధ్రా పడుచు అయిన జయలక్ష్మి తమిళనాడులో ఉద్యోగస్తుడైన వ్యక్తికి సహధర్మచారిణి అయింది.

హోదా గల భర్తని చూసి మురిసిపోవడంకన్నా అరవ దేశంలో ఏలాగుండాలా అని భయపడ సాగింది.

ఆషాడం వెళ్లి శ్రావణం వచ్చి నోముల హడావుడిలో అదీ పరిగెత్తుకొని వెళ్ళిపోయింది.

శ్రావణమాసంలో భార్యని చూడడానికి వచ్చేటప్పుడు రఘు ముప్పైరోజులలో తమిళం నేర్చుకునే పుస్తకాన్ని కొని తెచ్చి యిచ్చి దాన్ని బాగా చదివి నేర్చుకుంటే బాధ వుండదని ఓదార్చాడు.

ఆ పుస్తకం ఓ రెండురోజులు ఆ వీధిలో ఎగ్జిబిషన్ వస్తువు అయిపోయింది. స్నేహితురాళ్ళంతా చేరి తమిళ మాటల్ని పలకడానికి ప్రయత్నించి పకపక నవ్వుల్లో పడ్డారుగానీ పలకలేకపోయారు.

వ్రాత సంగతి సరేసరి. బ్రహ్మాండంగా అరవం నేర్చుకోవాలని కాగితం, పెన్ను తీసుకొంది. 'అ, ఆ' మాత్రం వ్రాయగలిగింది. 'இ' దగ్గర కొచ్చేసరికి పళ్ళు యికిలించవలసివచ్చింది. ముగ్గు వేయడమైనా తేలికేగానీ తమిళాక్షరాలు వేయడం చాలా కష్టం అన్నది ఫ్రెండ్సుతో చెమట తుడుచుకుంటూ.

''నేర్చుకోవడంగానీ వేయడమేమిటే'' అన్నది ఫ్రెండు ఆశ్చర్యపోతూ.

''తమిళం వ్రాయడం అంటే ముగ్గు వేయడమే. సరే నీవు 'இ' వ్రాసి చూపించు అన్నది'' జయలక్ష్మి.

ఫ్రెండ్సు ఓ మధ్యాహ్నం అంతా కాలక్షేపం చేశారుగానీ 'இ' అరవంలో గీయలేకపోయారు.

''ఛా! అరవం నేర్చుకోవాలంటే ముందు ఆర్టిస్టు అయివుండాలి'' అని విసుక్కొంది.

ఆర్టిస్టు అంటే గుర్తుకొచ్చి వాళ్ళ వీధిలోనే ఓ ఆర్టిస్టు అన్నయ్య వున్నాడు. ఆయన దగ్గరకి పంపించారు. ఆయన తమిళ 'இ' గీసి పంపించారు. 'இ' ని దాటినా ఐ, ఓ ల దగ్గర వచ్చాలు వుడకలేదు.

పైగా నోముల హడావిడి.

అది తగ్గి జయలక్ష్మి మద్రాసు వెళ్ళేరోజు దగ్గిర పడింది. వ్రాత సంగతి ఏలావున్నా తెలుగులోవున్న అరవ పదాలని కంఠతా పడదామన్నా నోరుతిరిగిచావలేదు. ఎనకు, వునకు (నాకు, నీకు) అనే మాటలు జ్ఞాపకం వుండటంలేదు.

ఈ అయోమయావస్థలోనే మద్రాసు కాపురానికి వచ్చేసింది.

* * *

ఇంటిగలావిడ అరవ వనిత. ఆవిడకి తెలుగు తెలియదు, ఈవిడకి అరవం తెలియదు.

''పేరు ఎన్నా''.అని ఆవిడ అడిగింది.

జయలక్ష్మి తెల్లమొఖం వేసుకొని ఆవిడ నోరుని చూస్తూ నిలబడింది.

లక్ష్మి ఇంగ్లీషు మాట్లాడగలదు. కానీ ఆవిడ చదువుకోలేదు. వాళ్ళ కూతురు సిక్స్త్ స్టాండర్డు కార్పొరేషన్ స్కూల్లో చదువుకుంటున్న పిల్ల ''వాట్ యిజ్ యువర్ నేమ్ మామీ'' అన్నది.

మామి అంటే కొంత తెలుసు. అది 'మీనా' నవలలో చదివి తెలుసుకొంది. కనుక ''జయలక్ష్మి'' అని సమాధానం యిచ్చిందిగానీ పెద్దవాళ్ళని 'మామీ' అంటారుకదా! ఈ పిల్ల తనని 'మామి' అన్నదే అని బాధపడింది. అక్కా అనకూడదా పోనీ ఆంటీ అనకూడదా అని కూడా అనుకుంది.

ఆ తరువాత ఆ పిల్లకి యింగ్లీషు రాదు.

ఆపైన ఇద్దరిమధ్య సైగల వ్యవహారంలోకి దిగింది. ఇద్దరికీ నవ్వుగానే వుండేది.

లక్ష్మి భర్త యింటిలో అరవ తెలుగు పనికత్తెని చూశాడు. దాని అరవ తెలుగు అంత బాగా అర్థంకాకపోయినా గుడ్డి బావ కన్నా మెల్ల బావ మేలు అన్నట్లు అది ఇంటిగలావిడకి, లక్ష్మికి మధ్యన ట్రాన్స్‌లేటర్ జాబ్ చేసి లక్ష్మికి కొంచెం కొంచెం అరవం నేర్పింది.

* * *

ఆరునెలలు అయ్యేసరికి ఇద్దరి మధ్య మంచి స్నేహం కుదిరింది తమిళ వనిత అయిన అంబుజం ''ఏమి వంట ఆచ్చా'' అని అడుగుతుంది. దానికి

ఆంధ్రా పెసరట్టు

జయలక్ష్మి—''ఆ సమ్మిల్ ఆయింది''అంటుంది.

పిల్లలు, పనిమనిషి మిగిలిన మాటల్ని సవరిస్తారు.

కూరానారా యిచ్చి పుచ్చుకోవడాలు ప్రారంభమైంది.

జయలక్ష్మి ఆవకాయపచ్చడి యిచ్చింది. అది తిని వాళ్ళకి కళ్ళమ్మట, నోటమ్మట నీళ్ళు వచ్చి బిందెడు నీళ్ళు తాగి నమస్కారం చేశారు.

తమిళావిడ పకోడా కుర్మా యిచ్చింది. అది జయలక్ష్మికి బాగా నచ్చి అది ఏలా చేయాలో ఆవిడ దగ్గర నేర్చుకొంది.

ఆవిడ మెచ్చుకొనేది తనూ యివ్వాలని ఆంధ్రా స్పెషల్ అయిన పెసరట్టు, ఉప్మా చేసి ఆవిడ కిచ్చింది.

ఈ పెసరట్టు ఉప్మా అంబుజానికి బాగా నచ్చింది. మీ గోంగూరపచ్చడికన్నా ఆవకాయకన్నా యిది చాల బావుంది అని వూరుకోకుండా — ''మీ ఆంధ్రా వాళ్ళని గోంగూర గొల్టీలు అని అంటారు'' అని నవ్వింది.

జయలక్ష్మి ముందు చిన్నబోయినా తరువాత జ్ఞాపకంవచ్చి ''మా ఆంధ్రాలోనూ అంటారు హిమాలయాలపైన కూడా అరవ అయ్యరు ఇడ్లీ సాంబారు వుంటుంది. అరవ వాళ్ళంతా సాంబారాళ్ళే'' అని అంది.

మాటకి మాట తిరిగి రాగానే అంబుజం ముఖం ఓ క్షణం చిన్నబోయినా తరువాత తమాయించుకొని — ''పెసరట్టు'' ఏలా చేయాలో చెప్పమంది.

జయలక్ష్మి తెలుగు, అరవం కలిపి ''ఉప్మా చేసుకొని, తరువాత పచ్చపరుపు తన్నీలో వేసి అమేలే అందులో, మొళగు, యింజి కొత్తిమీలి, వూండూ, ఉప్పు వేసి రుబ్బి దోసే పోడనం అందు వుళ్ళే వుప్మా పెట్టి సాపడనం'' అని చెప్పింది.

మరునటిరోజు ప్రొద్దుట టిఫిన్‌గా అంబుజం అది చేసి ఏడుపు ముఖంతో నల్లగా కారంగా రుచి లేని పెసరట్టు తీసుకొనివచ్చి — ''నీగల్ కుడితిమాదిరి యిల్లే (మీరు యిచ్చినమాదిరి లేదు)'' అంటూ వచ్చింది

అది చూసి జయలక్ష్మి బిత్తరపోయింది.

జరిగిన ప్రమాదం ఏమిటంటే పచ్చమిళగు అంటే పచ్చిమిరపకాయలు అరవంలో. మిళగు అంటే మిరపకాయలు. మొళగు అంటే మిరియాలు. జయలక్ష్మి మిళగు అనడానికి బదులు మొళగు అన్నది. అంబుజం మిరపకాయలకి బదులు మిరియాలు వేసి ఆంధ్రా స్పెషల్ పెసరట్టు చేసి ఏడుపుముఖం పెట్టింది.

జరిగిన పొరపాటుకి ఇద్దరికీ నవ్వు వచ్చింది. జయలక్ష్మి తన యింటిలోని దోసెలని వారికి టిఫిన్‌గా ఆనాడు యిచ్చి పరువు నిలుపుకొంది.

అంబుజం మళ్ళీ ఆంధ్రా పెసరట్టు జోలికి పోలేదు.

జయలక్ష్మి మాత్రం దీక్షగా అరవం నేర్చుకొంటున్నది.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి తిప్పి పంపబడవు. -సం.



అందాలరాశిలో 'రతి'

మహాలక్ష్మి

శ్రీ కుమారస్వామి ఫిలిమ్స్ "మహాలక్ష్మి" వన్నెల చిత్రం సెట్‌లో శోభన్‌బాబు, రాజసులోచన ఉన్నారు. డైరెక్టర్ రాజాచంద్ర హుకుంతో చిత్రీకరణ ప్రారంభమైంది.

"అయితే, కాళిదాసు కూతురుని నువ్వు పెళ్ళి చేసుకోక తప్పదంటావ్ ?"

"అవునొదినా ! నేను భవానీని మనస్ఫూర్తిగా ప్రేమించాను. పెళ్లి చేసుకుంటానని మాటకూడా ఇచ్చాను."

"తప్పు నీదికాదయ్యా ! వగలూ వయ్యారం ఒలికించి నిన్ను వలలో వేసుకొని, కీలుబొమ్మలా ఆడిస్తుందే — ఆ వన్నెలాడి భవానీ — దానిదయ్యా తప్పు. ఈడొచ్చిన పిల్లను సిగ్గులేకుండా విచ్చల విడిగా వీధిలో తిరగమని వదిలిపెట్టాడే కాళిదాసు— వాడిదయ్యా తప్పు ! ఇంత నాటకం జరుగుతున్నా ఏమీ తెలుసుకోకుండా కళ్ళు మూసుకొని కూర్చున్నానే — నాదయ్యా తప్పు. శంకరం ! ఈనాడు ఈ కుటుంబ గౌరవాన్ని బజారుపాలు చేస్తే మాత్రం నేనూరుకోను ఈ పెళ్ళిగాని జరిగిందో .." గుడ్లురిమి గర్జించింది కాంతం.

తన వదినె కళ్ళల్లో ఎన్నడూ అంత కోపం చూడని శంకరం ఆశ్చర్యపోయాడు. "వదినా ! నువ్వేనా ఈ మాటలంటున్నది ?"

గిర్రున కాంతం కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. "అవునయ్యా ! నా మాటలు నీకిప్పుడు వెగటుగానే ఉంటాయి. నువ్వు నాటకాలూ బూటకాలూ అంటూ ఎక్కడెక్కడో తిరిగొచ్చినా — నీకోసం మీ అన్నయ్యను కాదని నిన్ను వెనకేసుకొచ్చానే ! చిన్నప్పట్నించీ పాలూ, పెరుగుతో తల్లి మనను కలిపి నిన్ను గారాబంగా చూసుకున్నానే — నా మాటకు నువ్విచ్చే విలువ ఇంతేనా ? బాబూ ! నా మాట విను. నువ్వు ఎవర్నయినా ప్రేమించు. కాని, దమయంతిని మాత్రం పెళ్లి చేసుకో !"

"వదినా ! ప్రేమ ఒకరితో, పెళ్లి ఒకరితోనా? ఇది మోసం కాదా ?"

కాంతం రెచ్చిపోయింది. "ఇంత కాలం దమయంతిని పెళ్ళి చేసుకుంటానని చెప్పి, ఇప్పుడు పరాయిపిల్లను చేసుకోవడం మాత్రం మోసం కాదా ?"

శంకరం మహా అవస్థలో పడిపోయాడు.

చిత్రీకరణ పూర్తయ్యాక "భవానీ, దమయంతి పాత్రలను ఎవరు ధరిస్తున్నారు ?" అని అడిగాను

"వాణిశ్రీ, మమత" అన్నారు నిర్మాత జ్యోతి కుమారస్వామి.




పూర్వ దేశాల్లో "రాముడు — పరశురాముడు"

యం. ఎస్. గోపీనాథ్ దర్శకత్వంలో శోభన్‌బాబు ద్విపాత్రాభినయం నిర్వహించే పై వన్నెల చిత్రం షూటింగ్ డిసెంబర్ 10 నుంచి 26 వరకు సింగపూర్, జపాన్, టోక్యోకు 600 మైళ్ళ దూరంలో వున్న ఫిజీ, ఆ తర్వాత హాంకాంగ్‌లో జరిగింది. ఆ ప్రాంతాలలోని ఎన్నో అందమైన లొకేషన్లలో నేత్రపర్వంగా చిత్రీకరించిన మూడు గీతాలను, స్కేటింగ్, డాల్ఫిన్ షో, కారు — హెలికాప్టర్ — స్టీమ్‌బోట్ ఛేసింగ్‌లు, అమెరికన్ స్టంట్ మాస్టర్ బెల్‌కుక్ నేతృత్వంలో స్టంట్లు వగైరాలను జనవరి 13 సాయంత్రం పత్రికాకర్తలకు ప్రదర్శించారు. అందరి సహకారంతో తానెలా విదేశాల్లో సునాయాసంగా షూటింగ్ జరిపిందీ వివరించారు డైరెక్టర్ గోపీనాథ్. శోభన్‌బాబు సరసన లత, రతి నాయికలు. ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, ఇతర ముఖ్య భూమికలు నిర్వహించారు. సి. నారాయణ రెడ్డి గీతాలకు సత్యం బాణీలు కూర్చారు. ఈ చిత్రాన్ని తమిళంలో కూడా బి. భువనేశ్వరి నిర్మిస్తున్నారు. నిర్వహణ: బి. కృష్ణమూర్తి.

సినిమా

'మామా అల్లుళ్ల సవాల్'లో అల్లు రామలింగయ్య, ఆత్మిలి లక్ష్మి.





అంకురార్పణ జరిగిన దాసరి చిత్రాలు

జనవరి 14 న తారకప్రభు ఫిల్మ్స్ "సుజాత" వన్నెల చిత్రం సెట్స్‌కు వెళ్లింది. దుర్గానాగేశ్వరరావు దర్శకత్వంలో దాసరి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు సమకూర్చి సమర్పించడమే కాకుండా 'ఒక చల్లని రాత్రిలో ఒక పున్నమి జాబిలి పూచింది' అనే చక్కని పాట రాశారు కూడా అది రమేష్‌నాయుడు స్వరకల్పనలో జనవరి 4 న రికార్డు చేయబడింది. మురళీ మోహన్, సుజాత, మోహన్‌బాబు, నిర్మల, సావిత్రి, కాంతారావు, రమాప్రభ ముఖ్య తారాగణం. నిర్వహణ: కె బసవయ్య

"ఫిబ్రవరిలో 14 న పాటల రికార్డింగ్, 18 న షూటింగ్ ప్రారంభమవుతాయి," అన్నారు లలితా ఎంటర్‌ప్రైసెస్ అధినేత జి. జగదీశ్‌చంద్ర ప్రసాద్. వీరి వన్నెల చిత్రంలో రాంబాబు, రతి, ప్రభాకరరెడ్డి, రావుగోపాలరావు, కె. వి. చలం, సావిత్రి, రమాప్రభ పాత్రధారులు. సత్యం సంగీత దర్శకుడు "గ్రామీణ ఇతివృత్తం. చక్కని ప్రణయగాథ. వెరైటీగా వుంటుంది," అన్నారు దర్శక రచయిత దాసరి.

"మార్చి – జూన్ నెలల మధ్య షూటింగ్ జరుగుతుంది," అన్నారు దాసరి. ఈయన రచన, దర్శకత్వంలో విజయలక్ష్మి మూవీస్ అధినేత జి. వి. ఎస్. రాజు నిర్మించే "బండోడు – గుండమ్మ" వన్నెల చిత్రంలో కృష్ణంరాజు, జయప్రద, మోహన్‌బాబు, రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య ప్రభృతులుంటారు. చక్రవర్తి సంగీత దర్శకుడు.

పై మూడు చిత్రాలకూ సాంకేతిక నిపుణులు దాసరి యూనిట్‌లోనివారే.

దుర్గానాగేశ్వరరావు దర్శకత్వంలో మరో చిత్రం

"సుజాత", జి. బి. ఆర్. పిక్చర్స్ "పసుపు పారాణి" చిత్రం కాక తెలుగు చిత్ర పతాకంలో రామినేని సాంబశివరావు మే మొదటి వారంలో ప్రారంభించే కొత్త చిత్రానికి దుర్గానాగేశ్వరరావు దర్శకుడు. మురళీమోహన్, మోహన్ బాబు, నిర్మల ఆదిగా గలవారుంటారు. దాసరి సమర్పించే ఈ చిత్రానికి వాసిరెడ్డి సీతాదేవి నవల "ఉరిత్రాడు" ఆధారం.

కట్టా సుబ్బారావు దర్శకత్వంలో చిత్రాలు

శోభన్‌బాబు ద్విపాత్రాభినయం నిర్వహించే విష్ణుప్రియా ఆర్ట్ పిక్చర్స్ "కోడళ్లొస్తున్నారు జాగ్రత్త" వన్నెల చిత్రం షూటింగ్ జనవరి 14 న ప్రారంభమైంది. శ్రీధర్, ఈశ్వరరావు, శారద, సంగీత ఇతర ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు గొల్లపూడి, సత్యం, వెంకట్, వాలి తెర వెనుక కృషిచేసే ఈ చిత్రానికి జాగర్లమూడి రాధాకృష్ణ మూర్తి నిర్మాత.

"జనవరి 21 న షూటింగ్ ప్రారంభిస్తున్నాం," అన్నారు రాజలక్ష్మి కంబైన్స్ పతాకంలో "కొంటెమొగుడు – పెంకిపెళ్ళాం" వన్నెల చిత్రాన్ని నిర్మించే కె ఆర్. వి. ప్రసాదరావు, యు. ఎస్. ఆర్. మోహనరావు చంద్రమోహన్, ప్రభ, నూతన్‌ప్రసాద్, చిరంజీవి, సూర్యకాంతం, పి. ఎల్. నారాయణ, సుమలత, పి. ఆర్. వరలక్ష్మి నటిస్తారు. గొల్లపూడి, మోహన్‌కృష్ణ, వాలి వగైరా సాంకేతికవర్గం.




'శంకరాభరణం'లో రాజ్యలక్ష్మి, చంద్రమోహన్.

ఏప్రిల్ విడుదల, తదుపరి చిత్రం "టాక్సీ డ్రయివర్" జూన్‌లో ప్రారంభమవుతుంది.

"గోరింటాకు" అనంతరం తెరకెక్కే మరో కె. రామలక్ష్మి నవల "దారి తప్పిన తండ్రి". "ఫిబ్రవరిలో షూటింగ్ ప్రారంభిస్తాం," అన్నారు అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ అధినేత దగ్గుబాటి భాస్కరరావు. సత్యానంద్, సత్యం, వెంకట్, మార్తాండ్, శ్రీనివాస్ సహకారంతో కట్టా సుబ్బారావు దర్శకత్వం వహిస్తారు.

శంకరాభరణం

"ఇప్పుడే 'శంకరాభరణం' చిత్రం చూసొస్తున్నాను. సుపర్బ్! రియలీ మిస్టర్ విశ్వనాథ్ ఈజ్ ఎ గ్రేట్ డైరెక్టర్," అన్నారు భానుమతీ రామకృష్ణ "నిరుడు 'సిరి సిరి మువ్వ' చిత్రం నాకు చూపించినప్పుడు కూడా హిట్ పిక్చర్ అవుతుందని చెప్పాను. అలాగే అయింది కదా? ఈ పిక్చర్ దాన్ని మించిపోతుంది," అని జోస్యం చెప్పారామె. భానుమతికి జ్యోతిష శాస్త్రం క్షుణ్ణంగా తెలుసు. శారదాదేవి ఉపాసకురాలు కూడా. నా విషయంలో కూడా ఆమె చెప్పిన కొన్ని జోస్యాలు ఫలించాయి.



'ఆడవాళ్లూ మీకు జోహార్లు'



'గయ్యాళి గంగమ్మ'లో రజని

రెండో మూడు సార్లు మద్రాసుకు వచ్చింది. ఎ. వి. ఎం. స్టూడియోలో షూటింగ్ ఆమె మేకప్ రూమ్‌లో ఉందని తెలిసి, వెళ్ళి తలుపు తట్టాను. హేర్ డ్రెస్సర్ వచ్చి తలుపు తెరిచి, ''రేఖాజీ రెస్ట్ తీసుకుంటున్నారు,'' అంది నా విజిటింగ్ కార్డు ఇచ్చి, నేను వచ్చి వెళ్ళినట్లు చెప్పమన్నాను. సరేనంటూ ఆమె లోపలికెళ్ళి తలుపు మూసుకుంది. మరో నిమిషంలో ఆ తలుపు తెరవబడింది. రేఖ స్వయంగా వచ్చి ''జి వి. జి గారూ '' అని పిలిచింది: ''నేను జ్ఞాపక మున్నానామ్మా ?'' అంది: ''అదేమిటి ! నేను చెప్పాల్సిన డైలాగ్‌ను నువ్వు చెప్తున్నావ్ ?'' అన్నా. ''నేను షూటింగ్ సమయాల్లో కూడా ఒక్కోసారి ఇతరుల డైలాగ్‌లను చెప్పేస్తూంటాను,'' అంది నవ్వుతూ. తర్వాత నన్ను తన హేర్‌డ్రెస్సర్‌కు పరిచయం చేస్తూ, ''మొట్టమొదట నా మేకప్ స్టిల్ తీసింది ఈయనే ఆ ఫోటో నువ్వు చూశావుగా — నా రూమ్‌లో ఫ్రేమ్ వేయించి ఉంచానే — అది ఈయన తీసిందే,'' అంది. రేఖను స్వర్గీయ బి. ఎన్. రెడ్డిగారికి పరిచయం చేస్తే, 'రంగులరాట్నం'లో చిన్న వాణిశ్రీ వేషం ఇచ్చారు. ''గొప్ప ఆర్టిస్ట్ అవుతుంది,'' అని ఆశీర్వదించారాయన. ఆ తర్వాత మరికొందరు దర్శక నిర్మాతలకూ పరిచయం చేస్తే, ఆమె అసలు సినిమా ఫీల్డ్‌కు పనికిరాదనేశారు. ఆ విషయం గుర్తుకు తెచ్చుకుంటూ రేఖ, ''వాళ్ళందరికీ కృతజ్ఞతలు చెప్పుకోవాలి. వాళ్ళల్లో ఎవరైనా హీరోయిన్ ఛాన్స్ ఇచ్చి ఉంటే, ఇక్కడే స్థిరపడిపోయి ఉండేదాన్నేమో ! వాళ్ళ ధర్మమా అని, దేవుడి దయవల్ల హిందీ చిత్రాల్లో అవకాశాలు లభించి ఆల్ ఇండియా స్టార్ అయ్యాను. (నవ్వు) మన చేతుల్లో ఏమీలేదు, అంతా భగవంతుని దయ,'' అంది వేదాంత ధోరణిలో.


''తమిళ చిత్రంలో ఏక్ట్ చేయడానికి ఎలా వీలుదొరికింది ? అక్కడ బొంబాయిలో నువ్వు చాలా బిజీ కదా ?'' అన్నాను.

''అవును. అక్కడ నాకెప్పుడూ పది చిత్రాల కన్నా తక్కువ ఉండవు. కమలహాసన్‌గారు నాకు చిన్నప్పట్నించీ తెలుసుకదా ? ఒక టమిల్ పిక్చర్‌లో ఆయనతో నటించాలని కోరారు. ఓ--కే అన్నాను. అసలు నేను పుట్టింది ఇక్కడేగా ? నా స్వస్థలాన్ని మరచిపోగలనామ్మా ? మన ఇండియాలోని అన్ని భాషా చిత్రాల్లోనూ నటించాలని ఉంది నాకు. ఎప్పుడూ హిందీ చిత్రాలేనా ? అప్పుడప్పుడు కాస్త ఛేంజ్ ఉండాలికదమ్మా. ఈ 'మీండుం కోకిల' చిత్రంలో శ్రీదేవి నా రైవల్. అంటే, ఆమె కూడా హీరోయిన్ అన్న మాట. అసలామె ఇదివరకే నాకు రైవల్ (నవ్వు). 'తిరువిళయాడల్' తమిళ చిత్రంలో ఒక పాత్ర కోసం మా ఇద్దర్నీ పిలిపించారు నాకప్పుడు తమిళం అంతగా రాదు. చర్చ్ పార్క్ కాన్వెంట్‌లో ఇంగ్లీష్, హిందీ... ఇంట్లో తెలుగు... శ్రీదేవి తమిళం చక్కగా మాట్లాడింది. ముఖమంతా ప్రకాశించేలా నవ్వింది. ఆ వేషం దక్కించుకుంది. 'కార్తీకదీపం' హిందీ చిత్రంలో కూడా ఆమె నా రైవల్ తెలుగు చిత్రంలో ఎంత బాగా చేసిందో ! చాలా మంచి అమ్మాయి నేను ఇటీవల చూసిన తమిళ చిత్రాల్లో అంత అందగత్తె ఎవరూ కనిపించలేదు. కల్లాకపటం తెలియకుండా మాట్లాడుతుంది. స్వచ్ఛమైన మందహాసం ఆమెకు, నాకు ఒక్క విషయంలో మాత్రం పోలిక ఉంది. ఇద్దరం ఒక్కోసారి నిష్కారణంగా నవ్వేస్తూంటాం... అబ్బ ! మద్రాసు అప్పటికీ, ఇప్పటికీ ఎంతగా మారిపోయింది ! ఎందరో కొత్తవాళ్ళు వచ్చారు యిక్కడ ఫిలిమ్ ఫీల్డ్‌లోకి చాలా నేచురల్‌గా ఆక్ట్ చేస్తున్నారు. ఇక్కడ స్టూడియోలు అన్ని వసతులతో చక్కగా ఉంటాయి. బొంబాయిలో ఇలాంటి మేకప్ రూమ్‌లు ఉండవు,'' అంది రేఖ.

రేఖ చూసిన చిత్రాలు

''హైదరాబాద్‌లో 'గోరింటాకు' సినిమా చూశానమ్మా. ఎంత బాగుందో పదేళ్ళ తర్వాత కొన్ని ఎక్కువ తెలుగు తమిళ చిత్రాలు చూశాను 'వినాయక విజయం, అలుమగళు, సీతాపతి సంసారం, నిమజ్జనం,' కార్తీకదీపం, ఏడంతస్తుల మేడ', తమిళ చిత్రాలు 'తిరిశూల్, కల్యాణ రామన్' చూశాను 'కల్యాణ రామన్' నాలుగుసార్లు చూశానమ్మా,'' అంది రేఖ. (తనను బాల్యం నుంచి ఎరిగిన ఆత్మీయులను రేఖ ఒక్కోసారి 'అమ్మా' అంటూంటుంది మగవారైనా).

''మీండుం కోకిల'' అనే తమిళ చిత్రంలోనూ, ''జ్యోతి బనేవాలా'' హిందీ చిత్రంలో గెస్ట్‌గా నృత్య సన్నివేశంలో పాల్గొనడానికి రేఖ ఇటీవల


మిగిలిన తెల్లదనాలని మించిపోయే స్వచ్ఛమయిన
తెల్లదనం యిచ్చే స్కోర్—నీలం డిటర్జెంట్ బిళ్ల
ప్రకాశవంతమయిన తెలుపు. తెల్లని తెలుపు.
సాటిలేని తెలుపు! స్కోర్ నీలం డిటర్జెంట్ బిళ్ల
మీ దుస్తుల మురికిని పోగొట్టి వాటికి
పరిశుభ్రమయిన తెలుపుని యిస్తుంది.
స్కోర్ నీలం డిటర్జెంట్ బిళ్లతో ఎన్నో బట్టలు
ఉతకవచ్చు, ఎంతో తెల్లగా. రంగు దుస్తులకి
కూడా మెరుపుతనం తెస్తుంది.
విజయ సాధనలో
తళ తళ మెరిసే తెలుపు!
స్కోర్
నీలం డిటర్జెంట్ బిళ్ల
కేరళ స్టేట్ డిటర్జెంట్స్ & కెమికల్స్ లిమిటెడ్.
(ఒక ప్రభుత్వ సంస్థ)
LATEST
Score
BLUE DETERGENT CAKE
సాధనతో శిఖరాగ్రం చేరిన
మేలిమి తెలుపు!



'గురు'లో శ్రీదేవి

సినిమా

రక్తబంధం

రికో ఫిక్స్ ఈ వన్నెల చిత్రం సగానికి పైగా పూర్తయింది "విఠలాచార్యగారి వద్ద శిష్యరికం చేసిన నేను ఓ చిత్ర కథను రాసి, శీరం లక్ష్మణరావుగారికి వినిపించాను. ఆయనకు నచ్చింది నన్నే దర్శకత్వం వహించమని ప్రోత్సహించారు. అలా నేను దర్శకుడ్ని అయ్యాను. నటీమణులు, సాంకేతిక నిపుణులు నాకెంతగానో సహకారమిచ్చారు," అన్నారు ఆలూరి రవి.

తానెలా ఈ సినిమారంగంలోకి ప్రవేశించిందీ చెప్తూ, "ఈ చిత్రాన్ని సమర్పించే శీరం లక్ష్మణరావు, మా నాన్నగారు పేరు మోసిన రంగస్థల నటులు కాని, సినిమారంగంలో ఉపపాత్రధారిగానే మిగిలిపోయారు. ఒక సినిమా తీయాలనే కోర్కె తీరకుండానే అస్తమించారు ఆయన కోర్కెను మేమైనా తీర్చాలనే తలంపుతో నా మిత్రుడు పి. ఎస్. కృష్ణతో కలిసి ఈ చిత్ర నిర్మాణానికి పూనుకున్నాను. పారిశ్రామికరంగంలో మేము ఉన్నతస్థితిలో వున్నా — ఈ సినిమా వ్యాపారమే అయోమయంగా వుంది. పూర్తిగా అవగాహనమవడానికి మరి కొంతకాలం పట్టవచ్చు ఏటా మూడు చిత్రాలను నిర్మించాలని మా సంకల్పం," అన్నారు.

ఎస్. విజయలక్ష్మి, పి ఎస్. కృష్ణ నిర్మించే ఈ చిత్రంలో చిరంజీవి, నూతన్ ప్రసాద్, ప్రసాద్‌బాబు, త్యాగరాజు, రమణమూర్తి, వల్లూరి వెంకట్రామయ్య, రంజన్‌బాబు, చంద్రబాబు, కవిత, రోజారమణి, సుమిత్ర, సువర్ణ, పుష్పలత, జయమాలిని పాత్రధారులు మోదుకూరి జాన్సన్ సంభాషణలకర్త జి. కె వెంకటేశ్ స్వరకల్పనలో సి. నారాయణరెడ్డి, జాలాది గీతాలు రాశారు. ఛాయ, శిల్పం, కూర్పులను పి. భాస్కరరావు, ఎం. రంగారావు, నాయని మహేశ్వరరావు నిర్వహిస్తున్నారు నెల్లూరులో రెండు పాటల చిత్రీకరణతో షూటింగ్ ఘట్టం ముగిసినట్లే.

టి. ఎల్. వి. ప్రసాద్ దర్శకత్వంలో మరో చిత్రం

అనిల్ ప్రొడక్షన్స్ "రాణీకాసుల రంగమ్మ' కాక శ్రీ చేతనా చిత్ర "మన వూరి మారుతి' అనంతరం నిర్మించే వన్నెల చిత్రానికి టి. ఎల్. వి ప్రసాద్ దర్శకుడు. జనవరి 9 న పుత్తూరులో షూటింగ్ ప్రారంభమైంది. "మార్చి విడుదల,' అన్నారు నిర్మాత గోవిందరాజు శ్రీనివాసరావు మురళీమోహన్, సుభాషిణి, నాగభూషణం. గిరిబాబు, రాళ్ళపల్లి, కె. కె. శర్మ, కె. వి చలం, మిఠాయి చిట్టి, రావికొండలరావు, పద్మ, లక్ష్మీకాంతమ్మ వగైరా నటవర్గం. దాసం గోపాలకృష్ణ రచయిత, ఆయనతోపాటు వేటూరి రాసిన గీతాలకు సత్యం బాణీలు కూర్చారు. శిల్పం, కూర్పు, సహకార దర్శకత్వం, ప్రొడక్షన్ బాధ్యతలను కృష్ణ, కణ్ణన్, రామకృష్ణ, ప్రకాశరావు నిర్వహిస్తున్నారు. "జూన్ నుంచి అయిదుగురు హీరోలతో, ముగ్గురు హీరోయిన్లతో ఒక భారీ చిత్రాన్ని ప్రారంభిస్తాం," అని తెలియజేశారు ఈ చిత్రాన్ని సమర్పించే ఛాయాగ్రాహకుడు పి. దేవరాజ్.

కొన్ని చిత్రాల పేర్లు

జనవరి 1 న సెట్స్‌కు వెళ్ళిన దేవర్ ఫిలిమ్స్ తృతీయ వర్ణ చిత్రానికి "మాయదారి కృష్ణుడు" అని పేరు పెట్టారు. రజనీకాంత్, సుజాత, శ్రీధర్, రతి, సత్యనారాయణ, మోహన్‌బాబు, గిరిబాబు, అల్లు రామలింగయ్య, కె. వి చలం, కె. కె. శర్మ, రమాప్రభతో పాటు పొట్టేలు, కుక్క పాల్గొంటున్న విషయం పాఠకులకు విదితమే. ఆత్రేయ మాటలు, పాటలు రాశారు. ఇళయరాజా సంగీత దర్శకుడు. రామ్మూర్తి ఛాయాగ్రాహకుడు. బాలు సంకలనకర్త. ఘంటసాల చిరంజీవి సహకార దర్శకుడు. రావుల అంకయ్యగౌడ్ యావత్ప్రపంచ నెగెటివ్ హక్కుదారులు.

"ముఖద్దర్‌కా సికిందర్" ఆధారంగా పరిపల్లె చిట్టిబాబు దర్శకత్వంలో యం. రాయపరాజు నిర్మించే ప్రభు చిత్ర వారి వన్నెల చిత్రానికి "ప్రేమతరంగాలు" అని పేరు పెట్టారు. కృష్ణంరాజు, చిరంజీవి, జయసుధ, సుజాత, సత్యనారాయణ, కె. వి. చలం ప్రభృత తారాగణం.

ఆంధ్రుల అభిమాన నాయకీ నాయకుల అపురూప కథా చిత్రం!


ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

నాయకుడు వినాయకుడు

ఈస్ట్‌మన్ కలర్.

నిర్మాత: ఎ.వి. సుబ్బారావు

దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ



నవయుగ

సినిమా

"నా మొగుడు బ్రహ్మచారి" లో భార్య సమర్థన

గీత (జయచిత్ర) ఇంట్లో చిన్న పార్టీ. ఆమె స్నేహితురాలు లక్ష్మి (విజయవాణి), మరికొందరు వచ్చారు.

"కంగ్రాట్యులేషన్స్, గీతా! మంచి భర్తను ఎన్నుకున్నావట?" అంది లక్ష్మి.

"అవును. మీలాగ యజమానిని ఎన్నుకోలేదు; భర్తని ఎన్నుకున్నాను. ఆయన్ని మీ అందరికీ పరిచయం చెయ్యడానికే ఈ చిన్న గెట్ టు గెదర్ ఏర్పాటు చేశాను ... కాశీ! కాశీ!" అని పిలిచింది గీత.

"దణ్ణాలండీ!" అంటూ హడావిడిగా వచ్చిన కాశీ (చంద్రమోహన్), నౌకరు చేతిలోని ట్రే లోంచి కాఫీ కప్పు లాక్కున్నాడు. 'ఈ ఇంటి అల్లుణ్ణి — ముందు నాకియ్యకుండా అళ్ళ కిస్తే, లాగేసుకోనేంటీ?" అన్నాడు.

అది చూసి లక్ష్మి "అణిగి మణిగి వున్న భర్తను ఎన్నుకుంటావనుకున్నాంగాని, ఇలా సంస్కారంలేని మనిషిని కట్టుకుంటావనుకోలేదే!" అంది నవ్వుతూ

"ఏమిటే సంస్కారం? మీ భర్తలు మిమ్మల్ని కొట్టడం సంస్కారమా? తిట్టడం సంస్కారమా? చదువు లేకపోయినా — కాశీ ఎంతో సంస్కారమున్న మనిషి," అంది గీత.

చిత్రీకరణ పూర్తయ్యాక "గీత పైకి అలా అన్నదేగానీ, ఆమె భర్త పసిపిల్లాడిలా ప్రవర్తిస్తున్నందుకు లోలోపల బాధపడుతూనే వుంటుంది," అని సన్నివేశాన్ని విశదీకరించారు డైరెక్టర్ ఎం. ఎస్. కోటారెడ్డి. శీలావతి చిత్ర వారి "నా మొగుడు బ్రహ్మచారి" చిత్రానికి కె. గురవారెడ్డి నిర్మాత.

ఇ. వి. రెడ్డి దర్శకత్వంలో రెండు చిత్రాలు

సంగీత దర్శకుడు శ్రీరామ్‌జీ నిర్మించిన అపర్ణా కంబైన్స్ "ఆశాదీపాలు" వన్నెల చిత్రానికి కైలాసకోనలో పతాక సన్నివేశాలు చిత్రీకరించారు. ఇది బాలలకు సంబంధించిన ఇతివృత్తం. మోహన్‌ప్రసాద్, జయంతి, సత్యేంద్రకుమార్, శుభ, ప్రభాకరరెడ్డి, రావికొండలరావు, విశ్వేశ్వరరావు, మాస్టర్ హరి, బేబీ రోహిణి, మాస్టర్ అనిల్ పాల్గొన్నారు. మాటలను మద్దిపట్ల సూరి, దాసం గోపాలకృష్ణ, ఇ. వి. రెడ్డి రాశారు. సాయిప్రసాద్ ఛాయాగ్రాహకుడు బాలు సంకలనకర్త.

శ్రీ విజయదుర్గా క్రియేషన్స్ పతాకంలో హైదరాబాద్ వాస్తవ్యులు సి. మదన్‌రెడ్డి, ఇ. పరమాత్మారావు, యం. సంజీవరావు, డి. లక్ష్మణరావులు నిర్మించే "ఊరు నిద్ర లేచింది" వన్నెల చిత్రానికి ఫిబ్రవరిలో పాటలు రికార్డ్ చేస్తారు. మార్చి నెలాఖరు నుంచి హైదరాబాద్, మెదక్ ప్రాంతాల్లో ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తి చేస్తారు. సర్వమానవత్వం ఈ చిత్రంలోని ఇతివృత్తం. కథ, సమర్పణ: ఇ. డి. ప్రభాకరరావు. సంగీతం: శ్రీ రామ్ జీ. మురళీమోహన్, ప్రభాకరరెడ్డి, జ్యోతి ప్రధాన పాత్రధారులు.



'బుచ్చిబాబు'లో ఒక దృశ్యం



మణి ఆర్ట్ ఎంటర్‌ప్రైజెస్ రెండు చిత్రాలు

"శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వర మహాత్మ్యం' చిత్రం ఫిబ్రవరి చివరి వారంలో విడుదలవగానే రెండు కొత్త చిత్రాలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు నిర్మాతలు గంజి మునుస్వామి, మారంశెట్టి కేశవరావు. "మహాదుర్గ విజయం" చిత్రానికి వేటూరి రచయిత. రెండవది సాంఘికం దీని వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు.

అన్నపూర్ణ స్టూడియోస్ 3 వ చిత్రం


ఎ. ఎన్. ఆర్. తాత – మనవడుగా ద్విపాత్రాభినయం నిర్వహించే వన్నెల చిత్రం ఫిబ్రవరి 15 న సెట్స్‌కు వెళ్తుంది. జయసుధ నాయిక. మోహన్‌బాబు ప్రభృతులు కూడా వుంటారు. జంధ్యాల, చక్రవర్తి, సెల్వరాజ్, జి. వి. సుబ్బారావు తెర వెనుక కృషి చేస్తారు. ఆంజనేయచౌదరి ప్రొడక్షన్ వ్యవహారాలు చూస్తారు. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో వెంకట్ అక్కినేని, నాగార్జున అక్కినేని నిర్మాతలు.

తుది ఘట్టంలో "లవ్ ఇన్ సింగపూర్"

"శృంగార రసమయ చిత్రం," అన్నారు ఎస్. వి. ఎస్. ఫిలిమ్స్ పతాకంతో పై వన్నెల చిత్రాన్ని నిర్మించే ఎం. చంద్రకుమార్. ఈ చిత్రం తమిళంలోనూ తయారవుతోంది. "అక్టోబర్ 27 న సింగపూర్‌లో షూటింగ్ ప్రారంభమైంది. నవంబర్ 15 వరకు నిర్విరామంగా షూటింగ్ సాగింది. సింగపూర్ నటీమణి మేడ్లిన్, చిరంజీవి జంటగా నటించింది," అన్నారు డైరెక్టర్ ఓ. యస్. ఆర్. ఆంజనేయులు. రంగనాథ్, లత, విలన్‌గా జోస్ ప్రకాష్ అనే మలయాళ నటుడు పాల్గొన్నారు. గోపాలకృష్ణ కథకు మోదుకూరి జాన్సన్ సంభాషణలు రాశారు. శంకర్ గణేశ్ సంగీత దర్శకులు. వై యాదురెడ్డి, దయాళ్ ఛాయాగ్రాహకులు. రవీంద్రబాబు సంకలనకర్త. శ్రీమతి మిద్దె జగన్నాథరావు సమర్పణలో ఎం. విజయకుమార్, ఎం. జీవన్ కుమార్, ఎం. వెంకటరమణకుమార్ సహనిర్మాతలు.

విపంచీ ఇంటర్నేషనల్

వైణిక సార్వభౌమ చిట్టిబాబు సంగీత ప్రియులకు చిరపరిచితులు. "డాక్టర్ మధు" అనే వన్నెల చిత్రానికి ఈయన సంగీతం సమకూర్చి, సమర్పిస్తారు. అనంతనాగ్, రమణమూర్తి, పి. ఎల్. నారాయణ, మాడా, రూపాచక్రవర్తి, శశికళ పాత్రధారులు. ఎం. కె. ఇందిర అనే కన్నడ రచయిత్రి రాసిన కథ ఆధారంగా వేటూరి సంభాషణలు రాశారు. మోహన్‌కృష్ణ ఛాయ, ఆర్. హనుమంతరావు కూర్పుతో పి. సుదక్షిణాదేవి నిర్మిస్తున్నారు.




'కొత్తపేట రౌడీ'లో జయప్రద.

"వాదే గెలుపు"

పోలవరపు బ్రహ్మానందరావు దర్శకత్వంలో జి. రామాంజనేయచౌదరి నిర్మించే పై వన్నెల చిత్రంలో కుమారరాజా, వినోద్ కుమార్, సి హెచ్. కృష్ణమూర్తి, చిట్టిబాబు, సువర్ణ, అనిత, జయవాణి, జయశీల, రూప్లీ నటిస్తున్నారు కె. వి. రమణమూర్తి రచన, సత్యం సంగీతం, వి. ఎస్. ఆర్. కృష్ణ ఛాయాగ్రహణంతో గుండారపు బాలప్ప, మాలకొండారెడ్డి నిర్మిస్తున్నారు.

[3 వ పేజీ చూడండి]



అడిగి చూడు...

'వసుధ'

అమెరికన్ జార్జెట్‌లూ, పాలియెస్టర్‌లూ, ఫారిన్ నైలెక్స్‌లూ, షిఫాన్‌లూ ఫాషన్‌పేరేడ్ జరుపుతున్నట్లు వుందా హాల్లో!

చిరునవ్వులు "యింత చౌకా?" అన్నట్లు చిందివడుతున్నాయి ఆ హాల్లో!

మాటలు గలగలా దొర్లిపోతున్నాయి వారి మధ్య!

చూపులు జలజలా పాకిపోతున్నాయి వారి మధ్య!

నవ్వులు పకపకా, గుసగుసా... అంతా 'కళకళ'గా వుందా హాల్లో!

యవ్వనం, గర్వం, అందం, దర్పం, డబ్బు వేటికీ కొరత లేనట్లుంది వాళ్ళకి. అందుకే జోరుగా, ఆ మాటలు, ఆ చూపులూ, ఆ నవ్వులూ, ఆ వయ్యారాలు!

"హల్లో, డాక్టర్!" ఆ మూలనుంచి లాయరు విశ్వనాథ్ కేకేశాడు.

"హల్లో, హల్లో!" అంటూ డాక్టర్ రఘునాధరావు ఎవరి చేతిలోనో యిరుక్కుపోయిన తన చేతిని లాక్కుంటూ అటు నడిచాడు హుందాగా.

ఇద్దరూ ఒకేసారి బయల్దేరారేమో హాలు మధ్యలో కలుసుకున్నాయి యిద్దరి చేతులూ!

అయిదు నిముషాలు పరామర్శలూ,. చూపుల ఆత్మీయతలూ నవ్వులూ కురిసి, వెలిసిపోయాయి వారిమధ్య!

"యిన్ని రోజులనుంచీ కనబడనేలేదు?" ఆరోపణలు 'మేమూ!' అంటూ తయారు!

"ఎక్కడా? హాస్పిటల్‌లో తలమునకలయే పని ఇక యింటిదగ్గర కారు దిగగానే ఈగల్లా ముసురుతారు పేషంట్లు, ఏం చేయమంటారు చెప్పండి?" సంజాయిషీతోటే ప్రశ్న కూడా వేశాడు డాక్టర్.

"అవునవును! జబ్బులకూ, డబ్బులకూ కొదవా డాక్టర్ల దగ్గర" జోక్ వేశాననుకొని నవ్వాడు లాయర్ పెద్దగా.

నవ్వకపోతే వాడు ఏడుస్తాడన్నట్లుగా నవ్వాడు డాక్టర్.

వాడు నవ్వాడని వీడూ!

వీడేడుస్తాడని వాడూ! లోకరీతిగా నవ్వుకున్నారు యిద్దరూ!

'బఫే'కు పిలుపొచ్చింది యింతలో.

ఎవరి ప్లేటు... ఎవరి కోరిక... ఎవరి అభిరుచి వారివిగా పంచుకున్నారు విందు భోజనాన్ని!

పక్కవాళ్ళు ఏం తింటున్నారో చూస్తూ కొందరు...

పక్కవాళ్ళు చూస్తున్నారేమో అన్నట్లు వయ్యారాలుపోతూ కొందరూ... ఆడవాళ్ళు నాజూకులు చిందిస్తున్నారు అక్కడకూడా!

'మగవాళ్ళు తినడానికే పుట్టారు' అన్నట్లు తింటున్నారు కొందరు మగవాళ్ళు.

అంతా కోలాహలం... హాలాహలం జీర్ణించుకున్న శివుడి గరళంలో కదలికలా చిందులు తొక్కుతోంది ఉత్సాహం.

"హల్లో డాక్టర్" కోకిల కంఠం విని తింటున్నవాడల్లా వెనక్కి తిరిగాడు.

"హల్లో మిసెస్ శర్మా! నమస్తే... చాలా కాలమయింది కలిసి" పలకరింపుగా అన్నాడు.

"ఏదీ... డాక్టర్‌గారికీమధ్య మా యిళ్ళే కనబడటంలేదు" నిష్ఠూరంగా అంది లావాటి శరీరాన్ని వంకరలు తిప్పుతూ మిసెస్ శర్మ.

"అదేంలేదు మేడమ్. పేషంట్లతో తీరికే వుండటంలేదు. శర్మగారు కులాసాయేకదా! ఏరీ, కనబడరేం?"

"ఆయన పార్టీకి రాలేదు. కొంచెం ఆయాసంగా వుంది ఈవెనింగ్ నుంచి. పెద్దపాప సుష్మకు 'ఫీవర్'. ఎవరూ రాకపోతే బాగుండదని నేను వచ్చాను" అంది మిసెస్ శర్మ ముంగురులు ముందుకు తోసుకుంటూ.

"అరే, అలాగా!" డాక్టర్ సానుభూతి చూపించాడు.


"పాపను మీదగ్గరకు తీసుకురావాలనుకున్నాను ఈ రోజు మార్నింగ్. అది యింజెక్షన్‌కు భయపడి నేను రాను అని ఒకటే గొడవచేసింది. సరే రేపటివరకూ చూసి, తీసుకువద్దామని వూరుకున్నాను. పాపకు వారం వారం ఏదో ఒకటి... తలనెప్పి, జలుబు, జ్వరం... ఏం యిస్తే పోతుందంటారు డాక్టర్? పాలూ, పళ్ళు అన్నీ యిస్తూనేవున్నా చిక్కిపోతుంది. ఏదయినా మంచి టానిక్స్, యింజెక్షన్స్ యిప్పించమంటారా? దానికి యింజెక్షన్ చూస్తేనే భయమే!"

సామెతల కథలు

రాక్షసుడొకడు శివుణ్ని గురించి ఘోరతపస్సు చేసాడు. శివుడు అతని భక్తికి మెచ్చి ప్రత్యక్షమై, ఏ వరం కావాలో కోరుకోమన్నాడు. అప్పుడా రాక్షసుడు "నా చేతిని ఎవరి నెత్తిన పెట్టితే వాడు భస్మమైపొయ్యే" వరాన్ని ప్రసాదించమని శివుడ్ని కోరాడు. శివుడా భక్తునికి ఆ వరాన్ని ప్రసాదించాడు.

అసలే కోతి, కల్లు తాగింది, నిప్పు తొక్కింది అన్నట్టు, ఆ వరాన్ని పొందిన రాక్షసుడు, ఆ వర ప్రభావం, నిజమో, అబద్ధమో, శివునిమీదే ప్రయోగించి తెల్సుకోవాలనుకున్నాడు. తన యీ కోరికనుకూడ శివునకు విన్నవించాడు. అది విన్న శివుడు తన తప్పును తెల్సుకొన్నాడు. అతడి మూర్ఖత్వాన్ని గ్రహించాడు. చేయగల్గిందేమీ లేదు. భయపడ్డాడు. భయపడి పారిపోతున్న శివుని వెంట రాక్షసుడు పడ్డాడు. శివుడు వైకుంఠానికి పరుగెత్తాడు.

జరిగినదంతా తెల్సుకున్న విష్ణుమూర్తి, మోహిని రూపంలో, రాక్షసునిముందు ప్రత్యక్షమయ్యాడు. ఆ అందాలసుందరిని చూడగానే, ఆ రాక్షసుడి మనస్సు చలించింది. శివుని మర్చిపోయాడు ఆ సుందరి వెంటపడ్డాడు. ఆమె పొందును కోరాడు. ఆ సుందరి, తనను కోరుకునే పురుషునికి సర్వ విద్యలూ తెలియాలనీ, తనలా నాట్యంచేసి తనను మెప్పించితే, తాను ఒప్పుకుంటాననీ, అతడి దాననవుతాననీ చెప్పింది. ఆ రాక్షసుడు దానికి ఒప్పుకున్నాడు.



భస్మాసుర హస్తం

అభినయిస్తూ, ఆమె తన చేతులను నెత్తి మీద పెట్టుకున్నది. ఆ మూర్ఖుడు, ఆ సుందరి తన్మయత్వంలోపడి ఆమె ననుసరించి, ఆమెను తృప్తిపర్చాలనీ, తన చేతులను, తన నెత్తినే పెట్టుకున్నాడు

తన హస్తాలతోనే, తనను భస్మం చేసుకున్న ఈ అసురుని కథపై వచ్చిందే "భస్మాసుర హస్తం" పలుకుబడి.

ఈనాడు, మరొకరి నెత్తిన చేతులుపెట్టి "సురులు" (దేవతలు)గా చెలామణీ అవుతున్న కలియుగ అసురుల కథలు కోకొల్లలు.

పద్మావతీ గంగాధర్

యిలాగే పాపకు ఉన్న భయాలూ, వీక్‌నెస్‌లూ వివరించి, అరగంట తర్వాత "దీనికేం మందులు లేవా డాక్టర్?" అని ఫుల్‌స్టాప్‌తోపాటే, క్వొశ్చన్‌కూడా వేసి, గట్టిగా వూపిరి పీల్చుకుని నిట్టూర్చింది మి. శర్మ! డాక్టర్‌కు తింటున్న జిలేబీ గొంతులో అడ్డం పడ్డట్లయింది.

"అరే, లేకేం! యింతకీ మీరు పాపను తీసుకొస్తే చెకప్‌చేసి ప్రిస్క్రైబ్ చేస్తాను" అన్నాడు మొహమాటంగా.

"అది భయపడుతుంది మీ పేరు చెప్తేనే! ముందేదన్నా మంచి టానిక్ చెప్పండి. తగ్గాక ఒకరోజు మీ దగ్గరికి పిలుచుకువస్తాను లేదంటే మీరే వచ్చి చూద్దురు!" ఆర్డర్ జారీచేసినట్లే అంది.

తప్పదన్నట్లుగా చూసి, భోజనం ముగించి, తన జేబులోంచి విజిటింగ్ కార్డ్ వెనక ఖాళీలో... లాయర్‌ను అడిగి తీసుకున్న పెన్నుతో రెండు ఖరీదయిన టానిక్‌ల పేర్లు రాసి. "యివి యివ్వండి ప్రస్తుతం జనరల్ పిక అప్‌కు" అన్నాడు అందిస్తూ.

"థాంక్యూ డాక్టర్! మరి వస్తాను" అంటూ మరోవైపుకు కదిలిపోయింది మిసెస్ శర్మ.

"బ్రతికించారు తల్లీ!" స్వగతంగా అనుకుంటూ, "చూశారుకదండీ! ఎక్కడికి వెళ్ళినా పేషంట్లూ, జబ్బులూ వదలవు మమ్మల్ని! అరగంట వూదరకొట్టింది. దీనికంతా నేను ఛార్జీ చేస్తే ఏమి చేస్తుందో! యిదిమటుకు కన్సల్టేషన్ కాదూ!" డాక్టర్ విసుగ్గా అన్నాడు.

"ష్యూర్! యిటీజ్ ఆల్సో ఎ టైప్ ఆఫ్ కన్సల్టేషన్! యు కెన్ ఛార్జ్ ఫర్ యిట్" లాయరు అన్నాడు.

"మీరే చూశారుగా! యిలా నాకున్న కొద్దిపాటి విశ్రాంతి కాలాన్ని యిలా విసిగించి, వేస్ట్ చేసినందుకు న్యూసెన్స్ కేసు కూడా పెట్టవచ్చు అంటాను. ఏం లాయర్?" అడిగాడు డాక్టర్.

"ష్యూర్! యూ హావ్ దట్ రైట్" లాయర్ చెప్పాడు.

"పేషంటును తీసుకురాకుండా మందులు రాసిమ్మంటారు. ఇదెలా కుదుర్తుందని అడిగితే కోపం తెచ్చుకుంటారు." అంటూ తనను విసిగించేవాళ్ళను ఏమేం చేయగలడో, ఏమేం చేయవచ్చో డిస్కస్ చేశాడు ఒక అరగంటసేపు. ఇంతలో పార్టీ ముగిసిపోయింది.

"వీడ్కోలు సంబరాలు .. ఫేర్‌వెలులూ... థాంక్యూలూ... నోమెన్షన్‌లూ... థాంక్యూ వెరీమచ్‌లూ... ప్లీజ్ డోంట్‌మెన్షన్‌లు"లతో హాలు మరోసారి కళకళలాడి, కొంచెంసేపట్లోనే మొగుడి చచ్చిన పాతికేళ్ళ యువతి జీవితంలా నిశ్శబ్దంగా, గందరగోళంగా మిగిలిపోయింది.

హాలునిండా తినిపడేసిన పళ్ళాలూ, తాగిపారేసిన గ్లాసులూ, మిగిలిపోయిన పదార్థాలూ, జరిగిపోయిన కుర్చీలూ... మిగిలిపోయాయి

* * *

డిస్పెన్సరీకి వచ్చి, బోయ్ అందించిన నమస్కారం అందుకుని, స్ప్రింగ్ డోరు తెరచుకుని తన టేబిల్‌ముందు కూర్చున్నాడు డాక్టర్. టేబుల్‌మీది చీటి తిప్పి చూశాడు.

"రాత్రి 9 గంటల నుంచి 9—35 నిముషముల వరకూ కన్సల్టేషన్ ఫీజు 25 రూ॥లు... లాయర్ విశ్వనాథ్!" అని వుంది దాంట్లో.

IS:3959

ISI

CM/L.NO.8223

భారతదేశములో ప్రప్రథమముగా



గోకుల్

శాంటోల్ మరియు శాండల్‌వుడ్ పౌడర్లు ISI మార్కును గెలుచుకున్నాయి!

...సొబగు పెంపుల తయారీలన్నిటిలో మరో తొలి పదవిని పొందాయి!

ఈ పౌడర్లు అన్నీ మేలైన సరకులను అంటే అతి సున్నితమైన చందనపుపొడి ఇంకా అనేక మందు మొక్కల మూలికలు చేర్చి తయారుచేయబడ్డాయని అనడానికి తార్కాణము. మీ శరీరమంతా గమగమలతో గుబాళింపజేయడానికి.

మీ చర్మము పగిలిపోకుండా నున్నగా రక్షను ఇవ్వడానికి!

టి.యస్.ఆర్ & కో. మద్రాసు.

క్రొత్త ఏడాదికి గమగమల గుబాళింపు

ADWAVE/TSR/1224 TEL


* * సినిమా విశేషాలు * *

వి. ఎస్. ఆర్. స్వామి చిత్రం

చాలా కాలానికి మాధవపెద్ది సత్యం, పిఠాపురం నాగేశ్వరరావుల గానం వినిపించింది. జనవరి 4 న ప్రసాద్ స్టూడియోలోని రికార్డింగ్ థియేటర్‌లోకి అడుగెట్టగానే అపర్ణా మూవీస్ ''ఆపద్బాంధవులు'' వన్నెల చిత్రాన్ని వై. ఈశ్వర రెడ్డి దర్శకత్వంలో విఖ్యాత ఛాయాగ్రాహకుడు వి. ఎస్. ఆర్. స్వామి నిర్మిస్తున్నారు. ''పాటలన్నీ ముందుగా రికార్డ్ చేస్తున్నాం. జనవరి 16 నుంచి ఫిబ్రవరి 19. వరకు ఒకే షెడ్యూల్ లో నే చిత్తూరు పరిసర ప్రాంతాలలో చిత్రాన్ని పూర్తి చేస్తున్నాం,'' అన్నారు స్వామి. శ్రీధర్, గీత, కాంతారావు, పద్మనాభం, చక్రపాణి, రాళ్ళపల్లి, సాక్షిరంగారావు, మాలి పాల్గొంటారు. పరుచూరి సంభాషణలకర్త. సత్యం స్వరకల్పనలో వేటూరి, సి. నారాయణరెడ్డి గీతాలు రాశారు. శిల్పం, కూర్పులను తోట, వెంకటరత్నం నిర్వహిస్తున్నారు



'సన్నాయి అప్పన్న'లో ఒక దృశ్యం



'వేంకటేశ్వర మహాత్మ్యం'లో అంజలీదేవి, జయమాలిని

రిజిస్టర్ చేయబడిన కొత్త చిత్రాలు

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరం సినీస్ "భారతములో రామాయణం", లక్ష్మీజ్యోతి సినీస్ "బంగారు రాముడు", గోపీ మురళి ప్రొడక్షన్స్ "దేవాంతకుడు", కె. ఎస్ ఆర్ ఆర్ట్స్ "ఎవరికి వారే లోకంలో", దీపక్ మూవీస్ "గగనకుసుమం", జాస్మిన్ ఆర్ట్ కంబైన్స్ "సింగిరెడ్డి గంగన్న", ధర్మవిజయ పిక్చర్స్ "గోవులొస్తున్నాయి జాగ్రత్త!", ప్రగతి చిత్ర ఇంటర్నేషనల్ "లండన్ కూలీ రంగన్న", కార్తికేయ ఫిలిమ్స్ "మిస్టర్ హడల్", శ్రీ విశ్వవాహినీ ప్రొడక్షన్స్ "మానవుడే మాధవుడు", మైథిలి పిక్చర్స్ "నీలమోహిని", శ్రీనివాసా ఫిలిమ్ ఆర్ట్స్ "పెద్ద కరణం", జగపతి పిక్చర్స్ "పెద్ద కుటుంబం", జగపతి ఆర్ట్ పిక్చర్స్ "పరీక్ష", శరణం అయ్యప్ప ఫిలిమ్స్ "శ్రీమాన్ శ్రీపతి".

సినిమా

[33వ పేజీ తరువాయి]

"మిసెస్టర్ మీనాక్షి"

"మార్చి 12న షూటింగ్ మొదలవుతుంది," అన్నారు పై పేరున కవితా చిత్ర కంబైన్స్ నిర్మించే చిత్రానికి దర్శకత్వం వహించే ఎం. ఎస్. కోటారెడ్డి. "చాలా కాలం తర్వాత కె. ఆర్ విజయ ఈ తెలుగు చిత్రంలో నటించవచ్చు," అనికూడా అన్నారాయన

శ్రీ రాజ్యలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్

శోభన్‌బాబు హీరోగా తాతినేని రామారావు దర్శకత్వంలో చిత్రాన్ని ప్రారంభించబోతున్నట్లు చెప్పారు మిద్దె రామారావు చక్రవర్తి సంగీత దర్శకుడు. జూన్ నుంచి ఆగస్టు వరకు చిత్రీకరణ జరుగుతుంది.

సుజాతకు పోస్టులో గోరింటాకు

"ఆంధ్రరాష్ట్రంనుంచి కొందరు సోదరీమణులు నాకిప్పటికీ పోస్టులో గోరింటాకు పంపిస్తున్నారు," అంది సుజాత. సుజాత, జయకర్‌ది అన్యోన్య దాంపత్యం. తన భర్త ఎంత ఆలస్యంగా ఇంటికి చేరుకున్నా, ముందు ఆయన భోంచేసిన తర్వాతే సుజాత భోంచేస్తుందట

తమిళ పాత్రికేయుడు ఎం. జి. వల్లభన్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారయ్యే "తై పొంగల్" తమిళ చిత్రం ఔట్‌డోర్ షూటింగ్ ఇటీవల కర్నాటక రాష్ట్రంలోని మండ్యలో జరిగింది. అందులో సుజాత నాయిక. ఆమెతోపాటు భర్త జయకర్ కూడా మండ్యకు వెళ్లారు. "మీరొక సన్నివేశంలో, నటించాలి," అని వల్లభన్ కోరితే జయకర్ అంగీకరించారు. "ఈ పిక్చర్ రిలీజ్ అయ్యాక మావారు ఎక్కడ బిజీ స్టార్ అయిపోతారో అని భయంగా ఉంది. ఈయన సినిమాలో ఏక్టు చేసినందుకు వాళ్ళ బంధువులంతా నన్ను ఆడిపోసుకుంటారేమో!" అందట సుజాత నవ్వుతూ.


టైగర్ ఇంటర్నేషనల్

"కృష్ణగారు హీరోగా త్వరలోనే పిక్చర్ స్టార్టు చేయబోతున్నాం," అన్నారు ఎస్. ఎం హుసేని ఈయన గతంలో స్వర్గీయ పహిల్వాన్ నెల్లూరు కాంతారావుతో కలిసి "సర్వర్ సుందరం, నువ్వే, అసాధ్యుడు, అఖండుడు" చిత్రాలు నిర్మించారు ఇప్పుడు ఎన్ గాంధీప్రసాద్‌తో కలిసి కొత్త చిత్ర నిర్మాణానికి పూనుకున్నారు. పర్వతనేని సాంబశివరావు దర్శకుడు వి. ఎస్ ఆర్. స్వామి ఛాయాగ్రాహకుడు.

"పీమటపాకాయ్ 1, 2, 3"

కన్నడ రచయిత, దర్శకుడు గీతప్రియ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారైన పై వన్నెల చిత్రాన్ని కళామందిర్ ఫిలిమ్స్ సమర్పిస్తుంది ఈ బాల వినోద చిత్రంలో "పిట్ట కొంచెము - కూత ఘనము" అనే నానుడిని జ్ఞప్తికి తెచ్చేలా సిసింద్రీల్లాంటి మాస్టర్ రామకృష్ణ, బేబీ ఇందిర, మాస్టర్ శ్యామ్ నటించారు. వేటూరి, రాజన్ - నాగేంద్ర, కె. సత్యం తెర వెనుక కృషి చేశారు. ★





9 డిశెంబరు 1978:

విజయి, కొచ్చిన్ (కేరళ) పట్టణంలో మెకానిక్ తన రు॥లు 5000 జీవిత భీమా పాలసీపై మొదటి మూడు నెలల ప్రీమియము కట్టాడు.

13 జనవరి 1979:

విజయి మోటారుసైకిల్ ప్రమాదంలో భార్య లక్ష్మి మరియు ఒక వంటిపిల్లను వదలి మరణించాడు.

20 జనవరి 1979:

విజయి మరణముగూర్చి జీవిత భీమా కార్పొరేషనుకు తెలియజేసారు. లక్ష్మి ఎల్.ఐ.సి ఇచ్చిన క్లైము ఫారములను పూర్తిగపింపి అన్ని పత్రములు జతపరచి దాఖలు చేసినది.

16 ఫిబ్రవరి 1979:

ఎల్.ఐ.సి డివిజనల్ కార్యాలయము, త్రివేంద్రమువారు క్లైమును చెల్లించగా లక్ష్మికి చెక్కు అందినది. ఎల్.ఐ.సి 1978-79లో రు॥ 55.05 కోట్లు క్లైములు చెల్లించినవాటిలో ఇదికూడా ఒక క్లైము.

(ఇది వాస్తవంగా జరిగిన సంఘటన. కాని పేర్లు మాత్రం గోప్యతకై మార్చబడినవి).

ఎల్.ఐ.సి నిరంతరము తమ కార్య పద్ధతులను తేలిక చేయుటలో నిమగ్నమయి ఉన్నది. ఉదాహరణకు రు॥ 5000లు మరియు అంతకులోపు భీమా మొత్తపు పాలసీలకు వయోనిర్ణయము, పాలసీలు కోల్పోయినచో జామీనుదారు ఏర్పాటు, నిజాయితీ అయిన క్లైముల విషయంలో క్లైము విచారణ మున్నగు షరతులను ఎల్.ఐ.సి సడలించుచున్నది. అట్టి అనేక ముఖ్య షరతులను నిరంతరము పరిశీలించుచు చిన్నకారు పాలసీదార్లకు ఇంకా సడలింపులు చేయుటలో ఎల్.ఐ.సి నిమగ్నమయి ఉన్నది.

చాలా కేసులలో క్లైము చెల్లింపుకు అత్యవసర విషయములేమనగా:

- నిర్ణీత అధికారినుండి మరణించినట్లు సూచనా పత్రం.
- భీమా పట్టా.
- నామినీ లేక క్లైముదారుచే పూర్తి చేయబడిన క్లైము ఫారములు. భీమా పట్టాపై నామినేషను ఉన్నచో చాల సహాయకారి అగును.

మోసము లేక ముఖ్య విషయముల దాపరికము తప్పించి మరి యే ఇతర క్లైము త్రోసిపుచ్చబడుట లేదు.

మా పూర్తి ప్రయత్నముల తదుపరి కూడా కొన్ని క్లైములలో జాప్యము ఉన్నమాట నిజమే. తమ క్లైము మొత్తమును పొందుటలో జాప్యము కలిగిన ప్రతి క్లైముదారు (ఇవ్వవలసిన పత్రములన్ని దాఖలు చేసిన పిదప) దగ్గరలోని మా ఎల్.ఐ.సి డివిజనల్ కార్యాలయమునందలి ముఖ్య అధికారిని కలిసిన ఆయన మీకు సహాయము చేయగలరు.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

RADEUS/LIC/SP-34

దిగిరాని స్వర్గాలు

(14 వ పేజీ తరువాయి)

"కుసుమా... వై యు ఆర్ డంబ్... ఆర్ యు ప్లానింగ్ ఫర్ హనీమూన్...నేను మీ మమ్మీ హనీమూన్‌కి... డాల్ లేక్‌కి వెళ్ళాము. అక్కడేమయిందో తెలుసా ?..."

మాణిక్యాంబ మొహం ఎర్రబడింది, "చాల్లెండి ఊరుకోండి" అందామె.

రాజేంద్ర– భారతి ముసి ముసి నవ్వులు నవ్వుకొన్నారు. కుసుమ మాట్లాడకుండా లేచింది.

'సో... యు ఆర్ నాట్ ఇంటరెస్టెడ్ ఇన్ డాల్ లేక్" నవ్వేడు లక్షింపతి.

కుసుమ మౌనంగా మేడ ఎక్కింది.

"ఎల్లుండి వస్తారా...అయితే ఏర్పాట్లు చేయాలి అతన్ని నేనొకసారి చూశాను. బావుంటాడు" అన్నాడు రాజేంద్ర లేచి నిలబడి.

లక్షింపతి లేచేశు.

అప్పుడే లోపలి కొచ్చింది గీత.

లక్షింపతి తన గదిలోకి... రాజేంద్ర బయటకు నడిచేరు.

"రా గీతా...రా" అంది మాణిక్యాంబ.

గీత వచ్చి కూర్చుంది.

"మంగమ్మా, టీ పట్రా" అంది భారతి.

"పరీక్షలన్నీ బాగా రాశావా ?"

"బాగానే రాశాను. ఈవాళతో ఆ



గొడవ వదిలిపోయింది. అందుకే ఈరోజు సినిమాకెళదాం అంది కుసుమ. ఎక్కడుంది" అడిగింది గీత.

మంగమ్మ టీ తెచ్చింది.

"మీ కుసుమ సిగ్గుతో మొగ్గయి మేడ ఎక్కింది" అంది భారతి.

"ఎందుకో" టీ తాగుతూ అడిగింది.

"ఆడపిల్లకు సిగ్గు ఎప్పుడొస్తుంది – పెళ్ళిమాట ఎత్తితే"

"అంటే కుసుమ పెళ్ళా."

"వాళ నాన్నగారు సంబంధం మాట్లాడి వచ్చేరు. కోటీశ్వరయ్యగారి అబ్బాయితో."

గీత చేతులు వణికెయి. కప్పు క్రింద పెట్టింది. "నిజంగా"

"అవును. ఎల్లుండి వస్తారు చూసుకొందికి."

"కుసుమ ఏమంది"

"ఏమంటుంది... సిగ్గుపడి పారిపోయింది."

గీత మౌనంగా లేచి నిలబడింది.

"వెళ్ళు మేడమీద వుంది."

"వద్దులెండి. ఆమెను డిస్టర్బ్ చేయటం ఎందుకూ, వస్తాను. మరోసారి వెళ్దామ్మ సినిమాకు" అంది బయటకు నడుస్తూ గీత.

గీత ప్రవర్తనలో మార్పు తోచినా అదేమిటో గ్రహించలేని మాణిక్యాంబ 'అదేమిటో...ఇంతదూరం వచ్చి కుసుమను కల్సుకోకుండానే వెళ్ళిపోతుందేమిటి' అనుకొంది.

రోడ్డుమీద నడుస్తున్న గీతలో లక్ష ఆలోచనలు...కోటి ఊహలు ...

(ఇంకా వుంది)


నా సౌందర్యం అంటే ఆయనకు ఎంతో ప్రీతి!
ఆ విషయం ఆయన చెప్పనవసరం లేదు — ఆయన కళ్ళ
లోకి చూస్తేనే చాలు! అలా కలిగే ఆనందానికి హద్దులేదు
ఆ ఆనందం వలన ఇంటి పనులలో నాకు — కష్టమే కలగదు.
నిజం చెప్పాలంటే నాకు వివాహమయి పది
సంవత్సరాలు పూర్తయిందంటే నమ్మలేరు గదా...కాదా?
ఆ రహస్యం — ఆయనకు, నా సౌందర్యానికి సహాయం
చేస్తోన్న పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్‌కి మాత్రమే తెలుసు
Pond's
POND'S
VANISHING CREAM
పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్
మీరు కూడా సౌందర్యంతో శోభించండి.

PIL.1840 R

నారాయణరావు గారింటో డిన్నర్‌కి వెళ్లాం సంధ్య, నేనూ. అందుకే అనిపిస్తుంది - ఆ రోజు అలా వెళ్ళి వుండకపోతే ఈ కథంతా జరిగి వుండేది కాదని. సంధ్యతో ఓ వారం రోజులపాటు పోట్లాట వచ్చి వుండేది కాదని

ఆ రోజు ప్రొద్దుట నారాయణరావు టెలిఫోన్ చేసాడు ఆఫీసుకి. "చూడ-వోయ్ సుబ్బారావు! ఇవ్వాళ రాత్రికి మీరు మాయింటికి రావాలి."

నారాయణరావు, నాకీ జీవిత ప్రయాణంలో కలిసిన ఒక మిత్రుడు. అయితే అంత సన్నిహితత్వము, చనువూ వున్న మనిషి కాదు. అందుకే అంత సడన్‌గా ఆహ్వానిస్తుంటే ఏదో పెద్ద విశేషం వుండే వుంటుందని అనిపించింది నాకు. అదే అడిగాను.

"మా ఫస్ట్ వెడ్డింగ్ ఆనివర్సరీ..." అన్నాడు కొంచెం సిగ్గు పడుతున్నట్టుగా.

"వెరిగుడ్ మెనీ హాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే" అన్నాను అభినందిస్తూ.

"మరి తప్పకుండా రావాలి" నాకు మాట్లాడే అవకాశాన్ని ఇవ్వకుండా ఫోన్ పెట్టేసాడు.

కొంచెం సేపటి వరకూ నా ఆలోచనల్లో నారాయణరావు, అతనిభార్య సుమిత్ర చోటు చేసుకున్నారు. ఆ తరువాత అయిదింటివరకూ పనిలోనే వుండిపోయాను. ఆ ధ్యాసలోపడి అసలా సంగతి మర్చిపోయి వుండేవాణ్ని. కాని యింటికి వచ్చి టీ తాగుతుండగా "ఏమండీ! ఇవ్వాళ బోర్‌గావుంది. ఎక్కడికైనా వెడదాము" అని అనడంతో నాకా విషయం గుర్తుకొచ్చి చెప్పాను, ఆమెకి.


"ఒప్పుకున్నారా?" అని ప్రశ్నించింది.

ఆశ్చర్యపోయాను ఆమె ప్రశ్నకి. నవ్వు కూడా వచ్చింది. "సంధ్యా! ఇదేమన్నా తలముడకలెట్టుతున్న 'కొంప అంటుకు' పోయే వ్యవహారమా ఒప్పుకోవడానికి, ఒప్పుకోకపోవడానికి" అన్నాను.

సంధ్య మొహాన చిన్నబుచ్చుకుందేమో చూడలేదు. "ఇంతకీ మరి ఏమిద్దాము?" అని అడగటం విన్నాను.

అంతర్యామి

జోస్యుల సుబ్బారావు



మౌనంగా ఉండిపోయింది సంధ్య నా టీ పూర్తయ్యేదాకా. ఖాళీకప్ టేబుల్ మీద పెట్టేసి, నాటకం పుస్తకం చేతుల్లోకి తీసుకున్నాను, మర్నాటి నించి ప్రారంభం కాబోయే రిహార్సల్స్ జ్ఞాపకం వచ్చి.

"ఎందుకంత తొందర?" అంది కోపంతో సంధ్య.

ఆపలేది తట్టుకోలేదు నాకు. ఏంతైనా మగవాళ్ళకంటే ఆడవాళ్ళకే ఆడంబరాలు, మెచ్చుకోలులు ఎక్కువేమో అనిపించింది క్షణం. "మీకు తెలుసుగా నాకటువంటి వాటితో పరిచయం లేదని" అని అన్నాను వూరుకోకుండా.

"ఏమిటీ మళ్ళీ నా నాటకాల మీద యుద్ధమా?"

"మళ్ళీ ఏమిటి? ఎప్పుడినించో చెబుతూనే వున్నాను ఈ నాటకాలు ఒక పెద్ద వ్యసనం అని. అయినా ఎప్పటి కప్పుడు కొత్తగా వింటున్నట్టు నటిస్తేనే నాకు ఒళ్ళుమంట" చిరాగ్గా వెళిపోయింది.

అంతటితో అవలా ఆగిపోవడం నాకు రిలీఫ్ నిచ్చింది. మర్నాడు లోపల నారాయణ రావు గారింట్లో వున్నాము మేము.

త్వరలోనే భోజనాలు అయిపోయ్యాయి. సంధ్య, సుమిత్ర బాగా కలిసిపోయారు.

మేమిద్దరం బయట తోటలో కూర్చున్నాము. మాటల సందర్భంలో నా నాటకం సంగతి చెప్పి "అన్నట్టు! మీరు కూడా నాటకాలు వేస్తారు కదూ! మా నాటకంలో ఒక పాత్రవుంది..."

"వద్దు! మానేశాను" అన్నాడు నారాయణరావు. నాకు తెలిసినంతలో అతను నాటకాలు విపరీతంగా ఆడేవాడు. కనీసం రెండుమూడు రోజుల కొకసారైనా ఒక నాటకం చొప్పున వేసేవాడు. అసలా సందర్భంగానే నాకతడు స్నేహితుడయింది కూడాను.

"ఏం?" అన్నాను వెంటనే కుతూహలంతో.

"ఒక రోజు మా యింట్లో చాలామంది ఆడవాళ్ళని పేరంటానికి పిలిచింది మా ఆవిడ. అంత క్రితం రోజే నా నాటకం ఒకటి జూబిలీహాల్‌లో ప్రదర్శించడం జరిగింది. అందులో నాది విలన్ పాత్ర. ఐదు నిముషాల సేపు సాగిన ఒక రేప్ సీన్ కూడ వుంది. ఆ రోజు నేనింటికి వచ్చేసరికి వాళ్ళంతా నా గురించే మాట్లాడుతున్నారని నాకు అర్థమయ్యింది. ఇంతలోనే వాళ్ళు ఒక్కొక్కళ్ళుగా జారుకోవడం శ్రీమతి కసవిసలాడుతూ లోపలికి రావడం జరిగింది. ఆ తరువాత జరిగిన సంగతి అంత వివరంగా చెప్పాల్సిన అవసరం లేదనుకుంటాను. ఆరోజే మళ్ళీ నాటకాల జోలికి పోనని ఒట్టు పెట్టుకున్నాను" అన్నాడు నారాయణరావు ఎంతో తృప్తిగా.

ఇంతలో సంధ్య లోపల్నించి వచ్చి మా మాటలు విన్నదేమో నా వైపు చురుగ్గా చూసింది. ఆ తరువాత మాటల సందడిలో పడిపోయి ఆ విషయం మరిచేపోయాము.

ఆ రాత్రి ఇంటికి వెళ్ళిన తరవాత సంధ్య నాటకాలవల్ల ఎంతమంది ఎన్ని విధాల నష్టపోయారో, ఒకవేళ పేరొచ్చిన వాళ్ళున్నా ఆ పేరు వెనకాల వాళ్ళ సంసారాలు — అవీ ఎలా వున్నాయో... ఇలా ఎన్నెన్నో చెప్పింది.

ఆ మర్నాటి నించి నేను రిహార్సల్స్ మానమూ లేదూ, ఆమె నాపైన చేస్తున్న దాడి కూడా ఆగనూ లేదు.

ఆ తరువాత మూడు రోజుల కనుకుంటాను ఆ రోజు సాయంత్రం సునీత వచ్చి వుండకపోతే ఈ కథ పెద్ద మలుపు తిరిగి వుండేది కాదనిపిస్తుంది సునీత అందవేస్తున

అమ్మాయే కాదు. మంచి కలుపుగోలుతనం కూడా వుంది. "సంధ్యగారు లేరా?" అని అడిగింది. కంఠం కూడా మధురంగా వుంది.

"ఎక్కడికో బయటికి వెళ్ళింది. వచ్చేస్తుందిప్పుడే. కూర్చోండి" అంటూ ఆహ్వానించి నా ఎదురుగా వున్న కుర్చీ చూపించాను.

"మీరు నవల్సు రాస్తారా?" నా చేతుల్లో వున్న కాయితాలవంక చూస్తూ అడిగింది ఆమె, కూర్చుని.

"నవల కాదిది నాటకం స్క్రిప్టు."

"మీరు నాటకాలు వేస్తారా?" ఒక నిముషం నిశ్శబ్దం తరువాత సందేహంగా అడిగింది.

నాకు తెలుసు. నటుడు, రచయిత— వీళ్ళ దగ్గిరలోను వద్దన్నా గ్లామర్ని చూస్తుంటారు జనం. ఇప్పుడు కాదు, నేను ఐదేళ్ళ క్రితం వింత నాటకాలు ఆడుతున్నప్పట్నుంచి నన్ను చాలామంది ఇలా అడిగేరు. అప్పుడు వింతో ఆనందంగా వుండేది చెప్పుకోవడానికి. దాను రాను అలవాటయిపోయింది.

"అవును" అన్నాను.

"అయ్యో!" అందామె. నా వూహా తలక్రిందులైంది. నా నట జీవితంలో నేను నటుడ్ని అని పరిచయం చేసుకోగానే చాలా మంది అభినందించేవాళ్ళు. ఆశీస్సులు తెలిపే వాళ్ళు. కొందరు నన్ను తమ వైపుకి ఆకర్షించడానికి ప్రయత్నించేవాళ్ళు. మరి కొందరు నిర్లిప్తంగా వుండేవాళ్ళు. కాని ఇలా బాధ పడుతున్నట్టుగా, తియ్యగా 'అయ్యో!' అని అనడం, నేను వినడం ఫస్ట్ టైమ్.

నాలో ఏదో చిత్రమైన కదలిక. నేను నటుడ్నైతేనేం? రచయితనైతే ఈమెకేం?

"ఏం అలా అంటున్నారు? ఏదీ నా హాబీ!" అన్నాను.

"ఈ నాటకాలవల్ల అప్పులు పోగొట్టుకున్న వాళ్ళున్నారు. ఇల్లు, ఒళ్ళు గుల్ల అయినవాళ్ళు నాకు తెలుసు. చివరికి సంసారాలు చితికిపోయి, ఒక్కరి వల్ల అందరి జీవితాలు నాశనమయి పోతాయి" ఆవేశంగా, ఆవేదనగా అంది సునీత.

"ఏమిటండోయ్! నాకేదో రేడియోలో ఒక అనౌన్స్‌మెంట్ బదులు ఇంకో అనౌన్స్‌మెంట్ విన్నట్టుగా వుంది. మీరు చెప్పిన వాక్యాలు తాగుడికి అయితే సరిపోతాయ్" అన్నాను ఆశ్చర్యంతో.

అంతర్యం

"ఊహూ! మీకు తెలీదు. ఈ నాటకాలాడ్డమనేది కూడ ఒక వ్యసనం లాంటిది. హాబీ, వ్యామోహంగా మారడానికి ఎన్నాళ్ళో పట్టదు" అంది మళ్ళీ.

మా సంభాషణ ఇంకా ఎలా వుండేదో కాని, ఈ లోపలే సంధ్య రావడంతో ఆగిపోయింది. నేను కాయితాలు తీసుకుని బయటికి వెళ్ళిపోయాను చెప్పకుండా నాటకాలంటే ఇష్టం లేని ఇద్దరాడవాళ్ళకి.

ఆ రాత్రి నా నాటకాల మీద పెద్ద అస్త్రమే ప్రయోగించింది సంధ్య. రిహార్సల్స్ ఆలస్యమయి పన్నెండు దాటిం తరువాత వచ్చాను. మొదట అందుకేమో అనుకున్నాను. కాని కాదు.

"మీరిక రేపట్నుంచి రిహార్సల్స్‌కి వెళ్ళటానికి వీల్లేదు. రిహార్సల్స్‌కే కాదు, అసలు నాటకాలే వెయ్యద్దు" రాగానే అంది.

ఆరుకోట్ల రూపాయల టెలిస్కోపు

పశ్చిమ జర్మని దేశంలో జపాన్ దేశం వారిచ్చిన ఆర్డర్ మేరకు 6 కోట్ల రూపాయలు ఖరీదుచేసే పెద్ద టెలిస్కోపు తయారైంది. దీన్ని సూర్య మండల పరిశోధనల కోసం నిర్మించారు. ప్రపంచంలోగల అన్ని టెలిస్కోపులకన్నా యిది పెద్దది అని జపాన్‌లోని క్యోటో విశ్వ విద్యాలయం వారంటున్నారు.

నేను మామూలుగా ఊరుకున్నాను. కాని హఠాత్తుగా అంది. "మీరు నాటకాలైనా వదులుకోవాలి, లేక..."

"...పోతే..." అన్నాను. నాకు తెలుసు ఈ 'ఫిలప్ ది బ్లాంక్స్' నా ప్రాణంమీదికి తెస్తుందని.

"మీకు తెలుసు" ముఖం సీరియస్‌గా చేసుకుని లోపలికి వెళ్ళింది.

నేను బట్టలు మార్చి పడుకున్నాక మళ్ళీ అంది. "రేపట్నుంచే గుర్తుంచుకోండి" అని.

నేనేం మాట్లాడలేదు. నాకు తెలుసు ఆ 'మూడ్'లో ఇంకేం మాట్లాడదని. అదీ గాక భవిష్యత్తులో నేనేమైనా పెడదోవలు పడతానన్న భయం, ఆమెది.

ఏది ఏమైనా ఇన్నేళ్ళనించి హాబీగా పెట్టుకున్న నాటకాలని, అందులోను నాకు మంచి కీర్తి అందుకుంటున్న ఈ సమయంలో మానేయడం ఆమె అనుకున్నంత తేలిక కాదనిపించింది.

ఆ మర్నాటి వుదయం నేను ఆఫీసుకి వెళ్ళేదాకా నాతో చాలా ముభావంగా వుంది. నేనూ మౌనంగానే వుండిపోయాను. ఆ రోజు ఆఫీసులో పని ఒత్తిడి ఎక్కువవడం, సాయంత్రం యింటికెళ్ళకుండా అట్నుంచటే రిహార్సల్స్‌కి వెళ్ళిపోయాను. గత రాత్రి సంధ్య అన్న మాటలు పూర్తిగా మరచిపోయాను.

రాత్రి నేను యింటికి వెళ్ళేసరికి, ఇల్లు తాళమేసుంది. పక్కింటి వాళ్ళు తాళంచెవి అందిచ్చి ఏదో చెప్పబోతుంటే వినిపించుకోకుండా వచ్చేసాను.

తాళం తీయగానే మొట్ట మొదట నా దృష్టి టేబిల్ మీద పడింది. అక్కడ సంధ్య నాకోసం రాసిన చీటి ఎదురు చూస్తోంది. అందులో—

"నిన్న మీకు నోటీసిచ్చాను, గుర్తుండి వుంటుందనుకుంటాను. సాయంత్రం ఏడు గంటలందాకా ఎదురుచూసి మీ ఆఫీసుకు ఫోను చేస్తే మీరు మామూలుగా రిహార్సల్స్‌కి వెళ్ళారని తెలిసింది. అందుకే నేను మా వాళ్ళింటికి వెళ్తున్నాను. నాటకాలు మానంగానే తెలియపర్చండి. వస్తాను."

సంబోధనా, సంతకం లేని ఆ చీటి చూస్తూనే తెలిసిపోయింది, సంధ్యకి వింత కోపం వచ్చిందో!

డ్రస్ మార్చుకుండానే విసుగ్గా అలాగే మంచంమీద వాలిపోయాను.

ఆ మర్నాడు ఆఫీస్‌కి వెళ్ళిం తరువాత నాకోసం టెలిఫోన్

"హల్లో! సుబ్బారావు గారేనా?" అదే కంఠం తియ్యగా, మధురంగా. సునీత అని అనుకున్నా "ఎవరు ?" అని అడిగాను.

"నేను సునీతని. రేపు వెళ్ళిపోతున్నాను. సాయంత్రం సంధ్యని కలసుకోవాలి. చెబుతారా ?"

సంధ్య లేదు అని చెప్పాలనిపించలేదు. "ఓ!..." అన్నాను ఏదీ కాకుండా.

సాయంత్రం ఇంటికి వెళ్ళాలనిపించక పోయినా ఆమెకోసం వెళ్ళాను. అప్పటికే

దీపాలారే వేళ ఏది?

సంక్రాంతి నాడు బొమ్మల కొలువుల పేరంటాలు జరుగుతున్నాయి! లైట్లారిపోయాయి. ముత్తయిదువలు, కన్నెపిల్లల, చిన్నపిల్లలూ అందరూ ఎక్కడి వాళ్ళక్కడ దుఃఖపడిపోయారు! క్రిస్మస్ నాడు దీపాలార్పలేదు కనుక విద్యుచ్ఛక్తి వాళ్ళు సంక్రాంతికికూడా మినహాయింపు యిస్తారనుకున్నారు అయ్యగారలు చాలామంది. కాని మంచి టైము చూసి కరెంటు తీసి పారేస్తున్నారు– సభలూ, సమావేశాలు, చదువులు, వినోదాలు – ఒక్క సినిమాలు తప్ప– యివన్నీ ఏ వేళ యే ప్రాంతంలో కరెంటు పోతుందో తెలియక "కరెంట్ పోటు వాన గకట" అని కొత్త సామెత చెప్పుకుని "లైఫ్"ని ఎట్లాగో యెంజాయ్ చేసేస్తున్నారు – అన్ని కాలాలాగే యీ కరెంట్ కోత సీజన్ కూడా మారింది.

శీతాకాలం యిది! యిప్పుడే కరెంటు తెలారేలోగా మూడుసార్లు తీసేస్తున్నారు– యిక "సమ్మర్"లో ఎట్లా వుంటుందోనని జనం వాపోతున్నారు!

"ఇందిరమ్మ గవర్నమెంటు వొచ్చిందిగా నాన్నా! యింక లైట్లు ఆరిపోతున్నాయేం?" ఆరేళ్ళ పాప ప్రశ్న–

"ఇందిరమ్మ ప్రభుత్వమే కదమ్మా మన రాష్ట్రంలో మొదట్నించీ" అన్నాడు పాతికేళ్ళ నాన్న!

"కరంటు పోడం కన్నా చికాకు ఏమిటంటే రోజుకోవేళ తీసిపారేయడం" అన్నదొక యిల్లాలు.

కాని వీళ్ళంతా ఎవరు? "కోనేటి కప్పగాళ్ళు–" యీ మహిళల పిల్లలు వీళ్ళా? రాజ్యాన్ని, చక్రాన్ని ఎలా తిప్పాలో చెప్పేది? పరిపాలనా యంత్రాంగం– ఓ యబ్బో! అది చాలా గొప్పది! దాన్ని త్రిప్పాల్సిన

సామాన్యుని

చేతులు వేరే వున్నాయి –అంటారు పెద్దలు; బైటకి అవకపోయినా, అనుకుంటారు.

చక్కెర దొరకదు - యెందుకు దొరకదో ఎవ్వరికి తెలియదు -

ఒక డౌటు– చిన్న సందేహం - సామాన్య మానవునికి కలుగుతుంది సమ్మెకు నోటీసు వుంటుంది– రైళ్ళాలస్యమైతే అనౌన్సుమెంటుంటుంది– కాని ఇట్లాంటి నిత్యావసర వస్తువుల పంపిణి విషయంలో అవకతవకలు, నియంత్రణలు, నిరోధాలు "కట్"లు లాంటి యిక్కట్లు ఉన్నప్పుడు– వాటి వైనం ముందుగా నోటీసు యివ్వవలసిన బాధ్యత పదరు అధికారుల మీద వుండదా?

ఆమె ఎదురు చూస్తోంది. తాళం తీస్తూ అసలు సంగతి చెప్పాను.

"అదేమిటి మరి నాకు ఫోనులోనే ఎందుకు చెప్పలేదు?"

"అందమైన అమ్మాయిని రావద్దని ఎలా చెప్పగలుగుతారు." నవ్వుతూనే లోపలికెళ్ళి రెండు కప్పుల కాఫీ పట్టుకొచ్చాను.

'మీ స్నేహితురాలు లేకపోయినంత మాత్రాన, అతిథ్యానికి ఏమీ లోటు జరగనివ్వను లెండీ' అన్నాను మళ్ళీ, ఆమె కూర్చున్నాక.

"అబ్బో! శ్రీమతిగారి మీద మాంచి కోపంగా వున్నారే" అంది ఆమె కూడా నవ్వుతూ.

ఆ తరువాత కబుర్లతో కాలం గడిపేసాము. టైము తెలీలేదు. నేను రిహార్సల్సు సంగతి కూడా మర్చిపోయాను. తొమ్మిదయ్యాక తరువాత ఆమె కంగారుగా లేచింది. నేనూ ఆమెతో పాటు బయల్దేరి, ఆమెతో పాటు హోటల్లో భోంచేసాను. ఆటుతరువాత ఆమెని ఇంటిదగ్గర దిగబెట్టితిరిగొచ్చేసాను.

అయితే అనుకున్నట్టు వెళ్ళిపోలేదు సునీత రైల్లో రిజర్వేషన్ దొరక్క ఆగిపోయింది.

"అయితే ఇంక ఈ నాలుగు రోజులూ మీరే నాకు కంపెనీ!" అందామె తమాషాగా, స్వాగతించి బయటికి వస్తూ.

"ష్యూర్" అన్నాను.

నిజంగానే ఆ తరువాతి నాలుగురోజులూ ఆఫీసుకి సెలవు పెట్టి ఆమెతో గడిపాను. అయితే రాత్రిపూట రిహార్సల్సు మానలేదు నాలుగో రోజు తప్ప. ఎందుకంటే, ఆ రోజు చీకటి పడుతూండగా చిక్కడపల్లి వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్ళాం నేనూ, సునీత. దర్శనం కోసం ఒక గంట క్యూలో నిలబడ్డం తరవాత నేను తొందరపడసాగాను రిహార్సల్సుకి టైమవడంతో. అయినా సునీత దర్శనం తరువాత నా పేర, సంధ్య పేర అర్చన చెయ్యమని చెప్పి పూజారి గారికి వస్తువులు అందిచ్చింది. "సునీత! మీకీ చాదస్తమెందుకో అర్థం కావటంలేదు. నా కవతల నాటకం..."

"చూడండీ! అర్చన ఎందుకు చేయిస్తున్నానో తెలుసా మీకు?"

"... ... ..."

"మీరు నాటకాలు మానెయ్యాలని."

నాకు ఒక్కసారి కోపం, సునీత ప్రవర్తనకి ఆశ్చర్యం కలిగాయి.

"మీరు..." అని ఆగిపోయ్యాను ఆమె మొహం చూసి. ఆమె కళ్ళు ఆర్ద్రంగా తడిగా వున్నాయి.

"అవునండీ! మీ మంచి కోసం, మీ సంసారం కలకాలం పచ్చగా వుండడంకోసం మీరు నాటకాలు మానెయ్యాలి." ఆ కంఠంలో ఓరి నమ్ము కదిలించింది.

"సునీతా! మీరు కూడా సంధ్యలాగా..."

"సంధ్యే కాదండీ! ప్రతి గృహిణీ ఇదే కోరుకుంటుంది. ఆఫీసు కాగానే సాయంత్రం తిన్నగా యింటికి రావాలని– తనతోను, పిల్లలతోను సరదాగా గడపాలనీ... ఇంకా ఎన్నో ఆశలు వుంటాయి. అంతేకాని ప్రతి రోజూ ఏ అర్ధరాత్రో దాటిన తరువాత రావడం, ఒక రోజు భోంచేయడం, మరో రోజు మానేయడం; నిద్రలోకూడా ఆ డైలాగులే కలవరించడం ఏ ఆడదీ సహించలేదు. మీకు తెలీదు. ఈ వ్యామోహం మిమ్మల్ని ఎంత దూరమైనా తీసుకెళ్ళగలదు. అప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే లాభంలేదు. కనీసం నాకోసమన్నా మానెయ్యండి" వణుకుతున్న కంఠస్వరంతో ఆపుకోలేని కన్నీళ్ళమధ్య చెప్పింది సునీత.

ఇక నేను మాట్లాడలేకపోయ్యాను. ఆమెనింటిదగ్గర దిగబెట్టేసాను అర్ధరా

సణుగుడు

దినపత్రికల్లో వో పెద్ద ప్రకటన పడుతుంది. సిగరెట్‌కాలుస్తూ అయిటార్పకండా పడుక్కోకండి ప్రమాదాలు— అంటూ— దాన్నికింద గవర్నమెంటు శాఖవారు ప్రమాద నివారణకోసం ంగా ప్రకటనలు- జారీచేస్తున్నట్టు ముద్ర కూడా ఉంటుంది! అట్లాగే రైలుబండి టిక్కెట్ కొనకుండా ఎక్కితే ఏమవుతుందో- మరో ప్రకటన— కాని దేశంలో 'కరెంటు' తీసేసి దీపాలు ఆర్పేసే ప్రయత్నానికి ముందు— దిన పత్రికల్లో సదరు డిపార్ట్మెంటువారు చిన్న ప్రకటన వెయ్యొచ్చును— ఫలానా కారణంగా "విద్యుచ్ఛక్తి ఫలానా ప్రాంతాలలో రాదూ" అని వీందుకివ్వకూడదు— రేడియోలో పన్నులు కట్టమని, లైసెన్సులు కట్టమని— మారణాయుధాలు అప్పగించెయ్యమని చచ్చేలా ప్రకటనలు చేస్తారుగదా! విద్యుచ్ఛక్తి కొరత విధింపు వివరాలు— చక్కెర కోటా విడుదల సంగతులు స్థానిక "ప్రకటనల" వార్తల్లో యెందుకు చెప్పకూడదూ ?

కరెంటు, చక్కెర, కిర్సనాయిలు లాంటివన్నీ "భోగలాలసత్వాన్ని" సూచించే పదార్థాలు, కనుక వాటి వినియోగాన్ని నిరుత్సాహపరిచే ప్రకటనలుచేయిస్తారేమో ననుకుందుకాని, ముందస్తుగా ప్రజలను ప్రకటనల ద్వారా పత్రికా ప్రకటనల ద్వారా హెచ్చరించడం మాత్రం చెయ్యరు — వీందుకు యివన్నీ యిట్లా "నిండుకుంటున్నాయో" "చేసిన పాపం చెబితే పోతుందన్నట్టు" చెపితే పోదూ? (వామోషినా?) కరెంట్ కోతతో వీళ్ళకి కూడా కటకట ఏర్పడిపోయింది కొన్నిచోట్ల.

పోస్టల్ రేట్‌లూ అంతే పెంచేస్తారు— పార్లమెంట్ ప్రొసీడింగ్స్ అన్నీ అందరూ చదువుకుంటారన్నట్టు! ఆ పెంచిన సంగతి— పోస్టలు డిపార్ట్మెంట్ వారికా డబ్బులేక... యిదోతున్నారా ? — పేపర్లలో, సినిమా స్లయిడ్స్‌లలో ముందుగా ప్రకటించకూడదూ?

శుభలేఖలకీ, బుక్‌పోస్టులకీ, గ్రీటింగు కార్డ్‌లకీ బేరింగులు కట్టి తీసుకొనేవాళ్ళకి తెలుస్తుంది ఆ అవస్థ. ఏమైనా అంటే "వోటు వేశారుగ అనుభవించండి" అంటారా? — అది తప్పు. పెళ్ళి, పాలూ, కరెంటూ, చక్కెర, కిర్సనాయిలూ, వీటి వైనం పత్రికల్లో ప్రకటించి ప్రజలకి చెప్పాల్సిన బాధ్యత అధికారులు తీసుకుంటేతప్ప— డిపార్ట్మెంట్స్ చేసే ప్రయత్నాలు, బోనస్ డిమాండ్‌ల విూద సామాన్యుడు చచ్చిపోతాడు— తస్మాత్ జాగ్రత్త! జాగ్రత్త!!

[వీరాజీ]

అంతర్యం

అయింతరువాత, ఆ రువాత రిహార్సెల్స్‌కి వెళ్ళలేక ఇంటికొచ్చేసాను.

ఆ మర్నాడు ఆమె వెళ్ళిపోయింది. వెళ్ళబోయే ముందర ఫోన్ చేసింది.

"సుబ్బారావుగారు! నేను వెళ్ళిపోతున్నాను."

"ఐసీ!" అన్నాను.

"మీరు నాకోసం ప్రస్తుతానికి రిహార్సెల్స్ మానేసారు ?"

"మీకెలా తెలుసు" అడక్కుండా వుండలేకపొయ్యాను.

"అంత చెప్పింతరువాత, మీరు వెళ్ళరని నాకు తెలీదా ? పాపం నాకోసం మానేసారు" అంది.

"అవును"

"మరిచిపోకండి" ఫోన్ పెట్టేసింది తియ్యగా నవ్వుతూ.

నాకేదో బాధ అనిపించింది. కాని అంతకంటే ఆశ్చర్యం ఆ సమయంలో నాకు హఠాత్తుగా సంధ్య గుర్తుకు రావడం.

ఆ మర్నాడు సంధ్య ఫోన్ చేసింది ఆఫీసుకి.

"బాగున్నారా ?"

"ఊ..."

"మీ దగ్గర నించి వుత్తరమైనా రాలేదు."

"ఊ..."

"కోపం! అవునా ?" చిన్నగా నవ్వుతూ అంది. తరువాత, "రిహార్సెల్స్ బాగా జరుగుతున్నాయా ?" నవ్వు — వికటాలిగా అంది.

"మానేసాను."

"నిజం!" ఆశ్చర్యం.

"వచ్చిచూస్తే తెలుస్తుంది."

"ఊం! డైరక్టుగా రా అని పిలవలేకనంక— అవునా?" కొంటెగా, హుషారుగా మాట్లాడుతోంది సంధ్య. నాకూ ఉత్సాహంగా వున్నా కోపం పోలేదు. నేనేం మాట్లాడలేక పోవడం చూసి "రాత్రికి ట్రైనులో వస్తున్నాను. బై" అని ఫోన్ పెట్టేసింది.

కొత్తగా వచ్చిన హుషారుతో పని చకచకా చేసుకుపోయాను.

ఆ రాత్రి స్టేషన్నుంచి ఇంటికొచ్చిం తరువాత భోంచేస్తూ అడిగింది సంధ్య. "దొరగారు నాటకాలు మానెయ్యడమే నిజమయితే... వీలా?"

నాకు, సునీతకి మధ్య జరిగిన సంగతులన్నీ వివరంగా చెప్పాను. ఆ తరువాత సంధ్య నాతో చాలా తక్కువగా మాట్లాడింది.

మర్నాడు సాయంత్రం నేను ఆఫీసునించి ఇంటికి వచ్చి, టీ తాగుతూ పేపరు చూస్తున్నాను. సరిగ్గా అప్పుడే ఈ కథకి ఒకముగింపు అంటూ జరిగింది.

సంధ్య హఠాత్తుగా టీపాయ్ మీద నా నాటకం స్క్రిప్టు కాయితాలు పడేసింది. నేనాశ్చర్యంగా సంధ్య ముఖంలోకిచూసాను.

"మీరు నాటకాలు మానడానికి వీల్లేదు!"

అయోమయంగా చూస్తూ లేచి వింటున్నాను. "సంధ్యా! ఇదేమిటి మళ్ళీ కొత్తగా..."

"అవును. మీరు మామూలుగానాటకాలు వెయ్యాలి" మళ్ళీ అదేమాట.

"మై గుడ్‌నెస్! సంధ్యా మనిద్దరిలో వీవరికో ఒకరికి మతి పోయి వుండాలనిపిస్తోంది."

"చూడండి. మనిద్దరం భార్యాభర్తలం. మన మధ్య, ముఖ్యంగా ఇటువంటి విషయాల్లో ఇంకోళ్ళు తల దూర్చడం నాకు నచ్చదు."

అప్పుడుకాని నాకు అర్థంకాలేదు, సంధ్య ఆంతర్యం.

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

మరల ఇందిరా ప్రభంజనం !

మరొకమారు దేశాన్ని ఇందిరా ప్రభంజనం ముంచెత్తింది. లోక్‌సభ మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్ [ఇ] పార్టీకి దేశం మొత్తం మీద 351 సీట్లు వచ్చాయి. 1977 లో దేశమంతా జనతా ప్రభంజనం వీచినా ఆంధ్రప్రదేశ్ అవిభక్త కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలచింది. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు రాష్ట్రంలోని 42 లోక్‌సభ స్థానాలూ కాంగ్రెస్‌కేనని డంకామీద దెబ్బ కొట్టి చెప్పారు. వట్టి గప్పాలన్నారు చాలమంది. అదృష్టం శ్రీ వెంగళరావును వరించింది. ఒక్క నంద్యాల సీటు తప్ప రాష్ట్రంలో 41 స్థానాలు కాంగ్రెస్ కైవసమయ్యాయి. ఈసారి కూడా అలాగే ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి రాష్ట్రంలో ఒక్క సీటూ బీరు పోకుండా ఇందిరాకాంగ్రెస్‌కు వస్తుందన్నారు. కాని ప్రత్యర్థులు అవన్నీ వట్టి బీరాలన్నారు. ఆ విమర్శలు డాక్టర్ చెన్నారెడ్డి 'మరీ మాట్లాడితే 43 వస్తుంది పో'మ్మన్నారు సరదాకు. ఆయన తన మాట నెగ్గించుకొన్నారు. ఒక్క పార్వతీపురం నియోజక వర్గం తప్ప తక్కిన 41 స్థానాలూ కాంగ్రెస్ [ఇ] కి లభించాయి. కేంద్రంలో కాంగ్రెస్ [ఇ] ప్రభుత్వం నెలకొనడంతో రాష్ట్రములో పెక్కు మార్పులు రావచ్చునని ఆశిస్తున్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి సైంధవుడుగా నిలబడిన శ్రీ బిజూపట్నాయిక్ ఇప్పుడిక ప్రభుత్వములో లేడు గనుక, ఇందిరా కాంగ్రెస్‌ను ఆంధ్రప్రదేశ్ పూర్తిగా గెలిపించింది గనుక కేంద్రంలో మంత్రులుగా వచ్చే వారు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నెలకొనేట్టు చూడడం విధి. తెలుగు దేశంతక్కిన పరిసర రాష్ట్రాలతో పోల్చితే పరిశ్రమలలో చాల వెనుకబడి వుంది. పరిశ్రమలు అభివృద్ధి కానిదే ఉద్యోగావకాశాలు కలుగవు. ఉద్యోగాలు వస్తేగాని కొనుగోలు శక్తి వుండదు. ఆర్థికాభివృద్ధి జరుగదు. కనుక కేంద్రంలోని తెలుగు మంత్రులు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమ రంగంలో ముందంజవేసేట్లు గట్టిగా కృషి చేయాలి. రాష్ట్రంలో ఖనిజసంపద అపారంగా వుంది. సర్వేలు అర్ధ శతాబ్దిగా జరుగుతున్నాయి. కొన్ని ఖనిజాలు— రాతినార వంటివైతే మన రాష్ట్రంలో తప్ప మరొక చోట లేదు. ఖనిజాలకోసం త్రవ్వకాలు ప్రారంభమైతే ఆయా జిల్లాలు ముఖ్యంగా రాయలసీమ జిల్లాలు అపూర్వంగా అభివృద్ధి అవుతాయి. అన్నిజిల్లాలూ ఆహార ధాన్యాలే పండించనక్కర లేదు. కొన్ని వాణిజ్య పంటలకు, కొన్ని ఖనిజాలకు, కొన్ని మరొకదానికి ప్రసిద్ధి కావాలి. అప్పుడే రాష్ట్రం ఆయా ప్రాంతాల సహజ సంపదల వినియోగంతో సర్వతోముఖంగా అభివృద్ధి పొందగలిగే అవకాశం వుంది. కేంద్రం లోని తెలుగు మంత్రులు ఖనిజ పరిశ్రమ విషయంలో శ్రద్ధ తీసుకోవాలి.

కర్ఫ్యూల బెడద :

ఇటీవల హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ చీటికిమాటికి మత కలహాలతో కర్ఫ్యూ విధింపులకు అవకాశమిస్తూ, ప్రజాసామాన్యానికి దుర్భర పరిస్థితులను కల్పిస్తున్నది.

గడచిన నవంబర్ నెలలో పాతబస్తీలో మత కలహాలు చెలరేగాయి. వాటివల్ల దాదాపు 15 రోజుల పాటు కర్ఫ్యూ విధించబడింది. సామాన్య ప్రజలు జీవిక నిర్వహించుకోలేక సతమతమయి పోయారు. తర్వాత కర్ఫ్యూ ఎత్తి వేశారు. ఇక ప్రశాంతే, ఎవరు గొడవలు వారివేలే — అనుకొన్నారు సామాన్యులు. కాని, ఇంతలో మరల జనవరి ప్రారంభంలో మత కలహాలు ప్రజ్వలించడం, మరల కర్ఫ్యూ కబంధ హస్తాలు సామాన్యాన్ని కవుగిలించుకోడం, అది ధృతరాష్ట్రుని కవుగిలిగా పరిణమించడం, అబ్బ! ఈ బాధ వివరించలేము. రిక్షా వారు, కూలీలు, చిన్న ఉద్యోగులు సకాలంలో గమ్యం చేరుకోలేక, సకాలంలో ఇళ్ళ

వారఫలం

8-2-1980 శుక్రవారం మొదలు
14-2-1980 గురువారం వరకు

మేషం : మీరు యోచించి, నిశ్చయించిన మంచి పనులకు తిరుగు లేదు. యాత్ర సంబంధంగా, గ్రంథ ప్రకటన సంబంధంగా, పత్రికా ప్రకటన సంబంధంగా అధిక లాభాలు గడించగలరు. ఒక వేళ వ్యాపారం కొంచం సంకుచితంగా జరిగితే, బాధ పడనక్కరలేదు. మీ ప్రణాళిక సఫలం. కృషి ఫలిస్తుంది. స్త్రీలకు, వస్త్ర సేకరణ, సంతానంవలన ఆనందం, ఆదాయం గలవారం.

వృషభం : కుటుంబానందానికి, సంఘ సేవకై వృత్తిలో ప్రగతి సాధించుటకొరకై, ఉద్యోగంలో అభివృద్ధి సాధనకై మీరు గావించే కృషి ఫలిస్తుంది. కొందరి విషయంలో ప్రమోషన్, అవకాశాలున్నాయి. శుభవార్తా శ్రవణం ఉంటుంది. ధర్మ కార్యాచరణ, మిత్రులకు సాయం చేయుటకై శ్రమిస్తారు. ఈ వారం రచనా వ్యాసంగానికి, విద్యాభివృద్ధికి అనుకూలం. స్త్రీలకు: ధనాదాయం, పెద్దలతో పరిచయం సంభవం.

మిధునం : నిబ్బరంగా మీరు చేసే వ్యాపారం గాని, వ్యవసాయం గాని, గృహ విస్తరణ కార్యక్రమం గాని, సాఫీగా సాగి పోతుంది. ఆశించిన దానికన్న, మిన్నగ, అన్ని విధాలా లాభం సంభవం. చేబదులుయిచ్చిన ధనం చేతికందే గ్రహానుకూలత గలదు. స్త్రీలకు: రాజకీయంగా బాగుంటుంది. సాంఘికంగా పేరు వృద్ధి చెందే అవకాశమున్నది. కృషి లోపం లేకుంటే, లోపమే లేదు.

కర్కాటకం : రాజయోగ కాలం. రచనా వ్యాసంగం ఫలిస్తుంది. కళా రంగంలో ఎంత శ్రమజేస్తే అంత లాభం. వృత్తిలో అనుకూలం. దరిద్రనారాయణునకు సంక్రమించిన అవకాశం లాగు, అన్ని విధాలా మీకు మేలు చేకూరే వారం. భూముల విషయంగానో, నూతన వస్తుసేకరణ మూలాననో మీకు సంతోషం సంభవం. స్త్రీలకు: వృత్తిలో ఉద్యోగంలో, విద్యా విధానంలో మేలు సంభవం.

సింహం : అయినవారితోనో, కానివారితోనో, చుట్టుప్రక్కల వారితోనో, చిలిపిజగడాలు సంభవం. ఆరోగ్యం కూడ అంతంత మాత్రమే. అనుకూల వారమని గాని, ఆదాయం సంభవమని గాని, ధనం సమయానికి చిక్కుతుందని గాని చెప్ప వీలు లేదు. స్త్రీలకు: విద్యార్జనలో మంచి అవకాశాలులభించ గలవు. కొందరకు వివాహ యోగ్యత సిద్ధింపగలదు. దూర ప్రయాణాలు గలవు.

కన్య : ఈ వారం ఆనందదాయకంగా, వృత్తిలో అభివృద్ధికరంగా, ఉద్యోగంలో, అధికారుల వలన జరుగవలసిన పనులు తృప్తికరంగా జరుగగలవు. అప్పు చేయనవసరం లేకపోవటంవిశేషం. క్రీడారంగంలో మీ ప్రతిభ రాణించగలదు. స్త్రీలకు : సుఖ సంతోషాలకు, సమయానికి డబ్బు చిక్కటానికి ఎట్టి అంతరాయం సంభవించదు.

తుల : చాల విధాల హాయి చిక్కిందని మీరే గ్రహిస్తారు. వ్యాపారం ఫలవంతమనికూడా గ్రహింప గలరు. గృహం కూడా నిత్యకల్యాణంతో కళకళలాడుతుంది. ఏ పనిలో చూచిన విజయోత్సాహం అనుభవానికి వస్తుంది. ఆప్తుల, బంధువర్గీయుల అండదండలుంటాయి. స్త్రీలకు : విలాస వస్తు సేకరణ, వాహనయోగం, ఆధాయం సంభవం.

వృశ్చికం: కుటుంబ శుభాలకై ఎదురుచూడవచ్చు. అందుకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలుండగలవు. పలుకుబడి హెచ్చుటకు, గౌరవం సంభవించుటకు అనువైన వారం. కోర్టు వ్యవహారాలలో మీదే గెలుపు. సంఘ వ్యవహారాలలో మీది పై చేయి. వ్యాపార విస్తరణలో మీ ఆలోచనలు ఫలిస్తాయి. క్రీడా రంగంలో మీకు నూతనంగా కొన్ని అవకాశాలుంటాయి. సద్వినియోగంచేసికోండి. స్త్రీలకు: విందు భోజనాలు, ధనాదాయం, గౌరవాధిక్యత కవకాశం గలవారం.

ధనుస్సు : వారం వారం, యింతేనా అనుకోకుండా, భారీ యెత్తున గావించే మీ వ్యాపారం, ముఖ్యంగా జాయింటు వ్యాపారం ఫలితానికిరాగలదు. మాట పట్టింపుతో మీనుండి దూరంగా పోయిన వారుంటే, మరలా కలిసికొనే అవకాశమున్నది. లాభకరమైన బాధ్యతా నిర్వహణమందు మీ తెలివితేటలు చూపుతారు. అనుకోకుండా అదృష్టం కలిసిరాగల వారం. స్త్రీలకు: నూతనావకాశాలుండ గలవు.

మకరం : గత వారంలో గావించిన తప్పులు గాని, పొరపాట్లు గాని వుంటే ఈ వారం సర్దుబాటు చేసికొంటారు. హితుల మాటలు వినటం చేత, కొన్ని విషయాలలో అంటే, సాహిత్యకళా రంగాలలో, మీకు లాభకరం. శ్రమకరమైన కార్యాలు కూడా సుఖంగా నెరవేరుతాయి. మీ కృషిని అభినందించి, మీకు తమ సాయం అందించే వారుంటారు. స్త్రీలకు: కుటుంబానందం, ఆరోగ్యభాగ్యం, ద్రవ్యాదాయం గల వారం.

కుంభం : మీ ఉద్యోగం బాగుంటుంది. ఎంత కృషి చేస్తే అంత మేలు. మీ వ్యాపారం ఫలవంతం. లాభదాయకం. అప్రయత్నంగా ధనలబ్ధి గలవారం. ముఖ్య బంధువులతో సమాలోచనలు జరిపి, శుభ కార్య నిర్వహణకు నడుము కడుతారు. కుటుంబంలోని వారికి అనారోగ్యత కలుగవచ్చు. స్త్రీలకు : కుటుంబ కార్యభారంతో, పెండ్లి పేరంటాలతో వారం శుభదాయకంగా గడుస్తుంది.

మీనం : పెట్టుబడి భారీ యెత్తున పెట్టి, బాహాటంగా చేసే వ్యాపారం ఫలితానికి వసుంది. దనాదాయం, ధాన్య సేకరణకు అనుకూలం. రాజకీయవాదులకు విజయసిద్ధి. అనేకావకాశాలుంటాయి. స్త్రీలకు: ధనాదాయం గలదు. ఉద్యోగం రాణింపుకు వచ్చి, పై మెట్టు ఎక్కే అవకాశం లభింపగలదు

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

ముట్టిక దుర్భర స్థితికి గురయ్యారు. రాజధాని ప్రజలకు, చిల్లర వ్యాపారులకు పట్టు గొమ్మ అయిన మీరాలం మండి, సబ్జీ మండి కర్ఫ్యూవల్ల స్తంభించి పోవడంతో కూరగాయల ధరలు పెరిగి పోయి, మధ్య తరగతి వారి జీవితం — నిత్యాహారం దెబ్బతిన్నది. నగరానికి అంతా వ్యాపార కేంద్రమయిన పత్థర్‌ఘట్టీ, ప్రపంచ ప్రజలందరినీ ఆకర్షించే చార్‌మినార్ కర్ఫ్యూ కారణంగా నిర్జనమై, శోభనే కోల్పోయాయి, ప్రతి మత సూత్రమూ పరోపకార: పుణ్యాయ పాపాయ పరపీడనం. ప్రతి మతోద్దేశమూ మానవ జాత్యభ్యుదయం. ఈ దృష్టితో ప్రతి వక్త ఆలోచించి మత సహకారాన్ని అన్ని రంగాలలోనూ అలవరచుకొని, సామరస్యంతో మనుగడ సాగించే కాలం వస్తుందా? దీనికోసం మహాకవి ఇక్‌బాల్ ఎంతో ఆవేదన పడ్డాడు. మత కలహాలతో అతని మనస్సు కుమిలిపోయింది. అయ్యో! నా మనస్సు తెలిసిన వాడెవడూ ప్రపంచంలోలేడే! నా మనస్సులోని ఆవేదన ఎవరికి తెలుస్తుంది? ఎవరికి చెప్పుకోను!

నిక్ చల్ కీ ఇ మహారం
అప్‌నా నహీఁ జహాఁ మేఁ
మాలుమ్ క్యా కిస్‌కో
దర్దే నిహాఁ హమారా?

అని విలపించాడు. ఈ ఆవేదనతో ప్రతి మతస్థుడూ ఆలోచించాలి. అప్పుడే సమస్య పరిష్కారమవుతుంది. రక్తం చిందించడం వల్ల ప్రయోజనం లేదు.

ఉపశ్రుతి :

"అయ్యా! మేము ఫలానా వూరి వాళ్లం. ఎన్నికల గ్రామ సంచారంలో మీరు వాగ్దానాలు చేశారు. మంత్రి అయితే ఏవేవో చేస్తామన్నారు. కనుక ఆశతో వచ్చాము".

"ఏం వాగ్దానాలు చేశానో గుర్తు లేదు. వాటిని కాయితం మీద వ్రాసి నా సెక్రటరీకి ఇచ్చివెళ్లండి. సన్మాన సభకు వెళ్లాలి, ఇప్పటికే ఆలస్యమయింది"

పాలిటిక్స్ డైరీ

ఐడాకుల వైభవం !

అమెరికాకు చెందిన లాస్‌ఏంజలిస్‌లో జోరజొమ్మని ఆర్నెల్ల క్రితం అతివైభవంగా పెళ్ళి చేసుకున్న ఓ దంపతులు ఆ వివాహసారం విసుగు పుట్టి వివాహంరద్దు చేసుకుంటే ఎంతబావుంటుందో అని ముచ్చటపడి, తీర్మానించుకుని వెంటనే వివాహరద్దు మహోత్సవ ఆహ్వానపత్రికలు అచ్చొత్తించి తమ శ్రేయోభిలాషులకు, అభిలాషులకు, మిత్రులకు, పత్రికలకు పంపించి, అంతాచేరాక, చక్కని బ్యాండు వాద్యాలమధ్య, విందుభోజనాల మధ్య చక్కగా పెళ్ళి పుంగనాలు ఎరిగి తీసేసుకుని వివాహరద్దును ఖాయ పరచుకున్నారట.

ఓటేయడానికి బక్షీస్ !

ఒరిస్సాకు చెందిన కోరాపుట్‌లో ఓటు వెయ్య వచ్చిన గిరిజనులు అక్కడి అధికారి తమకు బక్షీస్ యిస్తారని తెలి, డబ్బివ్వకపోతే మేం ఓటెయ్యమ్ అని చక్కాపోయారట.

డబ్బుకోసం బాంబు దాడి !

బెంగుళూరు ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ ఆఫీసుముందు కృష్ణరాజపురంలో పట్టపగలు ఎవరో ఆగంతకులు ఓ మోటారుసైకిలు మీద నాటు బాంబు విసిరారట మొన్ననాలుగోతేదీ. మాథియాస్ అనే అతను, రఫీజ అనే అతనూ స్టేట్‌బ్యాంకాఫ్ ఇండియా నుంచి యాభైవేలు తీసుకుని కంపెనీకి వెళ్తుండగా డబ్బు అపహరించడానికి యీ పని చేశారట. మాథియాస్ భయంకరంగా కాలి, చని పోయాడట. అతని కుడిచేయి పూర్తిగా ఎగిరిపడ్డదట ఫర్లాంగు దూరంలో. ఎడమ చంక క్రింద పెట్టుకున్న డబ్బు సంచిమాత్రం అలానే వున్నదట. రఫీజ ఒళ్ళు కాలిపోయిందట.

పోలింగ్ నాటి వింతలు !

నాగాలాండ్‌కు చెందిన ముయాన్యాంగ్ అనే వూరిలో135ఏళ్ళ ఏ.సాంగ్ అనే ఆయన ఝుమఝుమ అనివచ్చి ఓటువేసి చక్కావెళ్ళిపోయాడట. బొంబాయికి చెందిన దాదాబాయినౌరోజీ నగరులో 110 ఏళ్ళ యువకుడు ఓటువేసి చక్కాపోయారట. నాగపురికి చెందిన 35 ఏళ్ళ యువకుడు ఓటువేసి, తన కర్తవ్యం తీరిన సంబరంతో స్కూటరుస్టార్టు చేసి ఎక్కేసరికోలారీవచ్చి అతన్ని పొట్టనపెట్టుకున్నదట. బొంబాయి సమీపంలో వున్న ఒక వూరిలో ఎన్నికల బూతులో ఓటుపెట్టెలయిపోతే అక్కడి అధికారి ఓట్లను తనచేతికివ్వమని పుచ్చేసుకున్నాడట. ఈవిషయం చూసిన జనులు గలాటా చేస్తేలవనాయు నాపారట.కోయంబత్తూరు మెట్టుపాలయం రోడ్డు ప్రాంతంలోని ఓ ఎన్నికల ప్రచారశిబిరంలో ఎన్నికల ప్రచారం కొత్తపద్ధతిలో చేశారట.నిషేధంప్రచారాని క్కాసీ, యీ పద్ధతికి కాదుగదా అని ఆ శిబిరంలో సన్నాయిమేళం ఏర్పాటు చేశారట. మూడోతేదీ బూతుకువెళ్ళి జనులు యీ సన్నాయి విని ఆపక్కకు తరలి అక్కడ గుంపుగా చేరి వుండిపోయారట. బూతుకు ఎవరూ చాలాసేపు పోనందువల్ల అక్కడి అధికారులు "యిది ఎన్నడా?" అనాశ్చర్యపోయారట.

ప్రాణం కన్నా ఓటే మిన్న !

మంజకుప్పానికి చెందిన 42 ఏళ్ళ కృష్ణవేణి అనే ఒంటరాగ్యం బొత్తిగా సరిలేక హాస్పిటల్లో ఉన్నాడి, కెనీ గడపదాటడం మంచిదికాదని డాక్టరెంత చెప్పినా, అయినవారెంత వారించినా వినక ఏం జరిగినా నాకు చింతలేదు ఓటుమాత్రం వేసేతీరుతాను అని చెప్పి అంతపనిచేసి, తిరిగొచ్చి హృద్రోగంతో పోయిందట.

చనిపోయిన వారి లిస్టులో బతికున్నవారి పేర్లు !

గోండా పార్లమెంటరీ కానిస్టిట్యుయెన్సీలో ఓటు వేయవచ్చిన [illegible] మహాశయులలో చాలామంది తమపేర్లు లిస్టులో లేకపోడాన్ని, ఆ [illegible] తెలుసు [illegible] [illegible] సిద్ధాంతపోయి, [illegible] [illegible] చనిపోయినవాళ్ళలిస్టులో [illegible] [illegible] వున్నాయట.

ప్రత్యర్థిని కూడా ఓటడిగిన సంజయ్ !

అమేథీలో ఎన్నికల ప్రచారం చేసుకుంటూ తనకి ఓటు వెయ్యమని ప్రతిపౌరునీ, ప్రతియింటినీ అడుగుతూ వెళ్ళిన సంజయ్‌గాంధి చివరికి తన ప్రత్యర్థి జనతా అభ్యర్థి యింటికి కూడా వెళ్ళి ఓటు తనకు వెయ్యమని అర్థించారట.


చేనుమేసిన కంచె !

మద్రాసులో హోం మినిస్టర్ సెక్రటేరియట్ సెక్యూరిటీ గొడవును నుంచి 3500 రూపాయల కిమ్మత్తు చేసే బాల్‌బేరింగులు తస్కరిస్తూ [4—1—80] పట్టుబడిపోయాడట. అతన్ని పట్టుకున్న జనం పోలీసుస్టేషను కాయస్ప్రె గించారట.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.

పిల్లలున్న పెళ్ళికూతురు!

నలుగురు పిల్లల తల్లి ఆమె. అందులో పెద్దమ్మాయి పెళ్ళీడుకు ఎదిగిన మనిషి కూడా! అలాంటి మనిషిని ఊరూ వాడా ఏకమై మెడలు వంచి పెళ్ళి పీటల మీద కూర్చోబెట్టారు...వరుడు ఒకప్పుడు తన చనుబాలు త్రాగి, తన సంరక్షణలోనే పెరిగిన మరిది. ''నా కొడుకు వంటి వాడితోనా నా వివాహం? వీల్లేదు...!'' అని తిరస్కరించిందామె. ఆ మరిది కూడా ''నా తల్లి లాంటి మనిషితో, నాకన్నా పెద్ద దానితో నాకు వివాహం ఏమిటి?'' అని ఎదురు తిరిగాడు. అయినా అతన్ని కూడా చావదన్ని తీసుకువచ్చి పెళ్ళి పీటల మీద కూర్చోబెట్టారు. ఊరి పెద్దలంతా కలసి శాస్త్రోక్తంగా వివాహం జరిపించి వారిద్దర్నీ ఓ గదిలో పారేసి చేతులు దులుపుకుని తమ దారిన తాము వెళ్ళారు. ఆ తర్వాత...? ప్రఖ్యాత పంజాబీ రచయిత, సినీ నిర్మాత, దర్శకుడు రాజేంద్ర సింగ్ బేడీ నవల ''జగన్మాత'' ఫిబ్రవరి నెల 'చతుర'లో చదివి చూడండి. నవలతో పాటు అద్భుత 'చతుర' ప్రపంచం, చతుర మినీ కథలు, రెండు రంగులలో ఆకర్షణీయ చిత్రాలు...అన్నీ కేవలం 125 పైసలకే.



ప్రతి నెలా ఒకటవ తేదీకి వెలువడే
నవ నవలా వేదిక

చతుర

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA

వికశించిన బిన్నీ శోభలో సంతోషం వెల్లివిరుస్తుంది



మనస్సులో హత్తుకుపోయే ప్రింట్లు...
కళ్లు తిప్పుకోలేని డిజైన్లు...
నూలు, 100% పాలియెస్టర్,
పాలియెస్టర్ మేళవింపుల్లో

మృదువైన, మనోహరమైన బట్టలు.
వికశించిన బిన్నీ వినూత్న
ప్రపంచం నిండా రంగులు,
డిజైన్లు... బిన్నీ నుంచి

మీరు ఆశించే గట్టిదనం,
నాణ్యతలతో సహా. వికశించిన
బిన్నీ అందాల్లో మీరూ
వికశిస్తారు!

బిన్నీ

అందాల ప్రింట్లకు పెట్టింది పేరు

CAS : BC : 32 : 79 TL